22-10Pg1exHMNWJQEKV 1 VJA_22-10Pg1exHMNWJQEKV.qxd 10/22/2025 12:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 260 పేజీలు: 12 వెల: 6.50

ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి: పిఎం 9లో

జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయ్ తకైచి



మంగళవారం తిరుమలలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

## మళ్లీ కుండపోత

• అల్పపీడనంతో మరో నాలుగు రోజులు భారీవర్షాలకు అవకాశం • పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ• చెరువుల్లా మారిన విజయవాడ రహదారులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయువ్యంగా కదిలి 36 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఈ కారణంగా ఏపీ వ్యాప్తంగా వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల తర్వాత దక్షిణ మధ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవ >>2

### తిరుమలలో భారీ వర్షం

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం, ఈశాన్యరుతుపవనాలురాకతో తిరుపతి జిల్లాలో తిరుమల, తిరుపతి,చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు ప్రాంతాల్లో రెండురోజులుగా ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది. దీపావళి పర్వదినాన భారీగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తిరుమలలోనూ ఆదివారం నుండి భారీగా వర్షం కురుస్తోంది. >>2

# పోలీసుల గౌరవం పెంచుతాం

## వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాదే..

### సోషల్ మీడియా నేరాలు పోలీసు శాఖకు ఓ సవాలు

### పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు

### రాజకీయ ముసుగులో చేసే నేరాలు కట్టడి చేయండి: సిఎం



మంగళవారం 'అమరులు వారు' చిరుపొత్తాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఉన్నారు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షి ంచటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణదినం సందర్భంగా మంగళగిరిలోని ఎపిఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు.'అమరులు వారు' అనే శీర్షికతో పోలీసు అమరవీరుల చరిత్ర ఆధారంగా లిఖితమైన చిరుపుస్తకాన్ని సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్‌కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతోపాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎపి పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నెతెచ్చేలా పనిచేయాలని సిఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సిఆర్పీఎఫ్‌కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నానన్నారు. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని కోరుకుంటున్నానన్నారు. ఈ సంవత్సరం విధినిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను అన్నారు. పెట్టుబడులు పెట్టే వారు తమ పెట్టుబడులకు రక్షణ కోరుకుంటారన్నారు. పెట్టుబడులు పెడితే ఇబ్బంది ఉండదన్న నమ్మకం ఉంది కాబట్టే గూగుల్ సంస్థ వచ్చిందన్నారు. 15 బిలియన్ డాలర్ల అతి పెద్ద పెట్టుబడివచ్చింది. ఎఐ డేటా విశాఖకు వచ్చిందన్నారు.ఎపి పోలీసులు అంటే ఒకబ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచివేయడంలో మీరు ఎంతో పేరుతెచ్చుకున్నా రన్నారు. విధులకోసం కుటుంబాలు వదిలి >>2

## స్టార్‌బక్స్ తరహాలో అరకు కాఫీ మిల్లెట్ల అవుట్‌లెట్లు

### డాక్రా, మెప్మా విభాగాలు ఒకే గొడుగు కిందకు తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..'రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళ్ల బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీమిల్లెట్ల అవుట్ లెట్లు..**

అరకు కాఫీమిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటుచేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి.మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది. దీనిపై అధ్యయనం చేయండి.. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలుఉన్నాయి. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి." అని సిఎం చెప్పారు.



మెప్మా లబ్ధదారికి రూ.1.25కోట్లు చెక్కును అందిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

## ఒక్క దీపమైనా వెలిగించారా?

### మాట తప్పిన కూటమి ప్రభుత్వం: జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటింటా దీపాలు వెలిగిస్తాం అన్న కూటమి ప్రభుత్వం ఈ 18 నెలల కాలంలో ఒక్క దీపం అయినా వెలిగిందా? అని వైఎస్ జగన్ విమర్శించారు. ఈ మేరకు చంద్రబాబును ఉద్దేశిస్తూ సోషల్ మీడియా "ఎక్స్" వేదికగా పోస్టు చేశారు. 'మీరూ,మీ కూటమి ఇంటింటా వెలిగిస్తాం అన్న దీపాల్లో ఏ ఒక్క దీపం అయినా, మీ ఈ 18 నెలల కాలంలో వెలిగిందా? ఆ సంతృప్తి ఎవరికైనా ఉందా? నిరుద్యోగులందరికీ నెలకు రూ.3వేల చొప్పున భృతి, ప్రతి అక్కా చెల్లెమ్మకూ నెల నెలా రూ.1500, సంవత్సరానికి రూ.18,000, 50 యేళ్లకే పెన్షన్, నెల నెలా రూ.4వేలు. ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20,000, పిఎం కిసాన్ కాకుండా ఇస్తానంటూ మీరు ఇచ్చిన మాట ఎంతమంది పిల్లలు ఉన్నా, ఆ పిల్లలందరికీ, ప్రతి ఒక్కరికీ యేటా రూ.15,000, ప్రతి ఇంటికీ యేటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఈ రెండేళ్లలో 6 >>2

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్

### సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

### ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్త కొనుగోలుదారులతో ఎపిని అనుసంధానించే యత్నం

### న్యూ సౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులకు చర్చలు



మంగళవారం సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 21.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన బిజిబిజీగా సాగుతోంది. ప్రముఖ పెట్టుబడిదారి కంపెనీలు, ఇతర వ్యాపార,వాణిజ్యసంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశమవుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి.వారి నుంచి సానుకూల స్పందన సాధిస్తున్నారు. సిడ్నీలోని సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులు, ఆ సంస్థ సిఇఓ వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఎ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో భేటీ అయ్యారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్‌లో అగ్రగామిగా ఉందని లోకేష్ వారికి వివరించారు. దేశం మొత్తం మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఎపి 60 శాతానికి పైగా వాటా కలిగి ఉందని 2024-25లో 7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేల కోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఎపి నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయని అన్నారు. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఎపి సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి లోకేశ్ కోరారు. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయాలని అన్నారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక >>2

## నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

### పలువురు పారిశ్రామిక వేత్తలతో 3 రోజులు భేటీలు

**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం యుఎఇలో ముఖ్యమంత్రి బృందం ఈ నెల22 నుంచి పర్యటించనున్నది. విశాఖలో వచ్చే నెల 14, 15వ తేదీల్లో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి దుబాయ్ సిఎం చంద్రబాబు వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో ఒన్ టూ ఒన్ మీటింగులకు ముఖ్యమంత్రి హజరు కానున్నారు.

పారిశ్రామికవేత్తలతో పాటు యుఎఇకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోను భేటీలు జరుపుతారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు >>2

## లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం -హోంమంత్రి అనిత

**సచివాలయం, అక్టోబరు 21,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్యకు 2ఎకరాల భూమి, రూ.5లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారిద్దరు పిల్లలకు 2ఎకరాల చొప్పున భూమి,రూ.5లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే >>2



## భీమవరం డిఎస్పీపై నివేదిక ఇవ్వండి

### ఎస్పీని ఆదేశించిన డి.సిఎం పవన్

### డిఎస్పీ సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకొంటున్నారని ఆరోపణ

**విజయవాడ.అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో భీమవరం డిఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయినట్లు,సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకుంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి వచ్చాయి. ఇక ఈ విషయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఫోన్‌లో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డిఎస్పీ వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని ఆదేశాలు జారీచేశారు. ఇక, అసాంఘిక వ్యవహారాలకు డిఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని దిశా నిర్ధేశం చేశారు. అలాగే,భీమవరం డిఎస్పీపై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోంమంత్రి అనితకు,రాష్ట్ర డిజిపికీ తెలియచేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్‌లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని >>2

డి.సిఎం ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత 2లో

# విశాఖలో అభివృద్ధి పరుగులు

### గ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు

### సెమీ కండక్టర్ హబ్‌గా రాష్ట్రం: రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్



**విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** విశాఖ విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగాగ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు పడిందని సెమీ కండక్టర్‌కి హబ్ గా ఎపి అవుతుందనిపి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వివిఎన్ మాధవ్ తెలిపారు. మంగళవారం నగరంలో హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా గూగుల్ ఎఐ డేటా సెంటర్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ అనేది ప్రపంచంలోనే ఒక గుర్తింపు నగరంగా వెలబడుతుందని చెప్పారు. 8665 కిలో మీటర్లు నేషనల్ హైవే తోపాటు 8 పోర్టులు 21821 కోట్లతో గ్రీన్ కారిడార్ ఉందని అన్నారు. 50 మిలియన్ డోలో ఇన్వెస్ట్ మెంట్ గూగుల్ చరిత్రలో అమెరికా వెలుపల పెట్టుబడిమన విశాఖలో పెట్టడం అంటే ఒక నమ్మకం అని చెప్పారు. సి కేబుల్, సబ్ సి కేబుల్ సిఫీ సంస్థ విశాఖ రావడం కర్ణాటకను వదిలి విశాఖ, ఎపి వైపు చూస్తున్నారు అని తెలిపారు. కేవలం కూటమిపై ఉన్న నమ్మకంతోనే కంపెనీలు వస్తున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు వస్తుంటే ..జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక పోతున్నారు అని గూగుల్ కంపెనీకి స్వాగతిస్తున్నట్లు ఒక ట్వీట్ కూడా చేయలేదని ఆయన దుయ్యబట్టారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామం. అని అన్నారు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైఎస్సార్సీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగు వారు ఉన్నారు అని విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. సెమి కండక్టర్స్‌కు ఎపి కేపిటల్‌గా మారబోతుంది అనిగూగుల్ అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలో పెట్టుబడులు పెడుతుంది. ఎన్ డి ఎ ప్రభుత్వం అభివృద్ధి నినాదంతో చేయడం వల్లే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాధవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

### భారీగా బంగారం, వెండి స్వాధీనం

9లో

22-10pg2exHMNWJQE 2_22-10pg2exHMNWJQE.qxd 10/22/2025 12:07 AM Page 1





దీపావళి సందర్భంగా చిచ్చుబుడ్డులు కాలుస్తున్న సిఎం చంద్రబాబు, భువనేశ్వరి

# ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటేనే పాక్‌కు నిద్రకరవు

## గోవాలో నౌకాదళ సిబ్బందితో మోడీ దీపావళి వేడుకలు

**పనాజి, అక్టోబరు 21:** ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటే శత్రువులకు (పాకిస్థాన్) నిద్రపట్టదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గోవా తీరంలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నౌకాదళ సిబ్బందితో ప్రధాని మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సిబ్బంది అందరితోనూ కరచాలనంచేసిన ప్రధాని అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ నౌకాదళ సిబ్బందితో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ దృశ్యం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తనకు ఒకవైపు మహాసముద్రం మరోవైపు భారత సైన్యం నిల్చోవడం గర్వంగా అనిపిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. సముద్ర జలాలపై మెరుస్తున్న సూర్యకిరణాలు.. సైనికుల చేత వెలిగిన దీపాల కాంతి వలె దివ్యంగా కనిపిస్తున్నాయని కొనియాడారు. ఐఎన్ఎస్ విక్రాంత్ భారత సైనిక సామర్థ్యాలకు సాక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కొన్ని రోజుల్లోనే పాకిస్థాన్‌ను మన మోకాళ్లమీద పడేలా చేసిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ కేవలం యుద్ధ నౌక మాత్రమే కాదని ఇది 21వ శతాబ్దపు భారత కృషికి, ప్రతిభకు, నిబద్ధతకు ప్రతీక అని వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా మే 7వ తేదీన భారత దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో భారత త్రివిధ దళాలు సమన్వయంగా పనిచేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని అనేక ఉగ్ర స్థావరాలను విజయవంతంగా దెబ్బతీశాయని మోదీ గుర్తుచేశారు. త్రివిధ దళాల సమన్వయం పాక్‌ను ఓటమి ఒప్పుకునేలా చేసిందని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాని మోడీ ఏటా సరిహద్దుల్లోని సైనికులతో దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారు. సైనికదుస్తులుధరించి, దళాలతో సరదాగాగడిపి వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో తొలిసారిగా సియాచిన్ సైనికులతో కలిసి మోడీ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల త్యాగాలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.వారి సేవలను ఎన్నటికి మరువరాదన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు."విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# మిన్నుముట్టిన దీపావళి సంబరాలు

## ఉండవల్లిలో వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోనూ దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా బాణసంచా కాల్చారు. పలుచోట్ల నరకాసురుడిని దహనం చేశారు. ఎపిలో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉండవల్లిలో సిఎం చంద్రబాబు నివాసంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇంట్లో పూజ నిర్వహించిన చంద్రబాబు దంపతులు బాణసంచా కాల్చారు. కర్నూలులోని స్వగృహంలో మంత్రి టిజి భరత్ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి టీజీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు దీపావళి వేడుకలను పాలకొల్లులోని మానసిక దివ్యాంగ పాఠశాలలో నిర్వహించారు. కుటుంబ సమేతంగా దీపావళి పండుగను చేసుకున్నారు. తెనాలిలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మీపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చారు. రంగురంగుల బాణసంచా వెలుగుల మధ్య అమ్మవారి ఆలయం మెరిసిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గుంటూరు జిల్లా ఉండవల్లి గ్రామంలో చిగురు చిల్డ్రన్స్ హోంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా అక్కడ ఉన్న పిల్లలకు స్వీట్లు, టపాసులు పంచారు. అనంతరం వారితో కలిసి బాణసంచాకాల్చారు. ఆ తర్వాత పిల్లలకు భోజనాలు వడ్డించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సింహాచలంలోని శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవాలయంలో నరకాసురవధ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ప్రభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థులతోకలిసి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు పండుగ జరుపు కొన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం జంగాల కండ్రిగ, బ్రహ్మదేవం గ్రామాల్లోని గిరిజనులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకొన్నారు. విశాఖలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. అపార్ట్‌మెంట్లలో నివసించేవారు ఒకే కుటుంబంలా మారి వేడుకలు జరుపు కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తుమ్మలకుంట గ్రామంలో 20అడుగుల పొడవైన నరకాసురుడి ప్రతిమను దహనంచేశారు. తిరుపతిలోని బాలాజీ దివ్యాంగుల పునరావాస, పరిశోధన కేంద్రంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# తిరుమలలో భారీ వర్షం

>> సోమవారం ఉదయం నుండి మంగళవారం సాయంత్రం కూడా ఎడ తెరపిలేని వానకురుస్తోంది. తిరుమల కొండను వరుణదేవుడు ముంచెత్తుతున్నాడు. ఓ వైపు వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా మూడురోజులు సెలవులు రావడం, వారాంతం కావడంతో తిరుమలలో భక్తులసంఖ్య విపరీతంగా ఉంది. గోవిందనామస్మరణ చేస్తూ వర్షాలకు భక్తులు షెడ్లలోనే తలదాచుకున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణశాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు తలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు. భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే,తిరుగుప్రయాణమయ్యే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళుతొక్కుతూ ప్రవహిస్తున్నాయి. తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగా ఊటీని తలపింపజేస్తోంది. కాగా బంగళాఖాతంలో మంగళవారం మరో అల్పపీడనం ఏర్పడటంతో తిరుపతి జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాలతోబాటు తిరుపతి చిత్తూరుజిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆరంజ్ అలర్ట్ చేశారు.

# భీమవరం డిఎస్పీపై నివేదిక ఇవ్వండి

>> ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపికి స్పష్టం చేశారు.



తాడేపల్లి నివాసంలో దీపావళి వేడుకల్లో పాల్గొన్న మాజీ సిఎం వైఎస్ జగన్ దంపతులు

# మళ్లీ కుండపోత

>> కాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఇది మంగళవారం నాటికి అల్పపీడనంగా బలపడి, అ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందనిచెప్పింది. ఈప్రభావంతో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. ఈనెల 21న పశ్చిమ గోదావరి,ఏలూరు,కృష్ణా,ప్రకాశం,శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు,చిత్తూరు,తిరుపతి, 22న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి.పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు, శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, గుంటూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య,చిత్తూరు,జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వానలు కురుస్తాయని తెలిపింది.ఇక ఇప్పటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గత 48గంటల్లో వర్షానికి మచిలీపట్నం, పెడనలో రహదారులతో పాటు పల్లపు ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. రోడ్లపై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు ఆగిపోయి అవస్థలు పడ్డారు. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరడంతో నివాసితులు అవస్థలకు గురయ్యారు. విజయవాడలో నగరంలోని వర్షం తెరిపిస్తూ కురుస్తుంది.వర్షం తగ్గిందనుకునే లోపే మళ్ళీ వాన ముసురుకుంటుంది.గత రాత్రి బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్ రోడ్డు, పాలిక్లినిక్ రోడ్డు, రామవరప్పాడు కూడలి నుంచి ఎనికేపాడు వరకు రహదారులు చెరువులను తలపించాయి.

**నెల్లూరు జిల్లాలో అన్నదాతకు గుండెకోత**

గత నాలుగురోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తోడుగా బంగాళాఖాతంలో అల్పపీడనం పుణ్యమా అని కుండపోత వర్షంతో అన్నదాతకు గుండె కోత మిగిల్చింది. చేజర్ల మండలంలో భారీగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పొలాలు పూర్తిగా నీట మునిగి సముద్రం ను తలపిస్తున్నాయి. దీంతో చేతికి వచ్చిన పంట నీట మునిగడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు. అన్నదాతల వివరాలు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేజర్ల మండలంలోని కాకివాయి గ్రామంలో సుమారు 100 ఎకరాలు వరి పంట పూర్తిగా నీట మునిగింది. సన్న చిన్న కారు రైతులు ఎకరానికి 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. తీరా పంట చేతికి వస్తుందన్న సమయానికి ఆకాల వర్షాంతో అన్నదాతలకు కన్నీరు మిగిల్చింది. ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంట పొలాలను పరిగణలోకి తీసుకోని ఉదారంగా ఆర్ధికంగా సాయం అందిస్తే తప్ప ఇబ్బందులునుండి కోలుకోలేమని, అన్నదాతలు ప్రభుత్వం సాయం కోసం నిరీక్షిస్తున్నారు.

# ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. డిఎస్పీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి నివేదిక కోరారు. దీనిపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ 'డిప్యూటీ సిఎం ఆదేశిస్తే తప్పేంటి?' అంటూ స్పష్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడడం, చట్టం అమలు చేయడం పోలీసుల బాధ్యత. సివిల్ వివాదాల్లో తలదూర్చడం సరికాదని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

అదే విధంగా భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికీ, డిజిపికి తెలియచేయాలని తన కార్యాలయ అధికారుల్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు.ఈ అంశంపై హోంమంత్రి వంగలపూడి అనితను విలేకరులు ప్రశ్నించారు. ఆమె స్పందిస్తూ,"డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలు ఇస్తే అందులో తప్పేముంది?" అని ప్రశ్నించారు. 'మంత్రుల మధ్య సమన్వయం ఉంటే ఓ వర్గం మీడియాకు బాధ ఎందుకు అవుతోంది?' అని ప్రశ్నించారు. 'మాకు లేని ఇబ్బందులు కొంతమంది మీడియా వర్గాలకు ఎందుకు?' అని అనిత నిలదీశారు.

# నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

>> తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సిఎం భేటీ అవుతారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో బుధవారం సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులుషిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించనున్నారు.

పర్యటనలో పలు ప్రాంతాలను సందర్శించనున్న సిఎం చంద్రబాబు బృందం చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో పాల్గొననున్న మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఎపి ఇడిబి సిఇఒ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఒ ధాత్రి రెడ్డి ఉన్నారు.

# పోలీసుల గౌరవం పెంచుతాం

>> వస్తున్న మీకు, సంతోషాలను త్యాగంచేస్తున్న మీ కుటుంబాలకు నమస్కారాలు చెపుతున్నా అన్నారు. నేరాల తీరుమారుతోంది క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారన్నారు. వారిఆటకట్టించాలంటే మీరు మరింతఅప్‌డేటెడ్ వెర్షన్‌తో ఉండాలన్నారు. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామన్నారు.

**రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు..**

సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్ల అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్‌గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సిసి కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జిడి నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సిసి టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. "శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలులభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్‌పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షి తంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఎపి అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లుఅందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డిఎ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనాలాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సిఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్

>> పరిజ్ఞానాలను పరిచయం చేయాలని అన్నారు.

పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఎపి ఆక్వా పరిశ్రమ దారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోవాలని లోకేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని అలానే సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఎపి సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. అనంతరం సిడ్నీలోనే పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌తో మంత్రి లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని లోకేశ్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్ ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. గత 20 ఏళ్లుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. స్టార్టప్ స్టేట్‌గా ఉన్న ఎపిలో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా కోరారు. అనంతరం హారిస్ పార్కులో లిటిల్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన రివర్ సైడ్ ఫుడ్‌కోర్టును మంత్రి లోకేష్ సందర్శించారు.ఇక సిడ్నీలో హెచ్ఎస్‌బిసి బ్యాంక్ సిఇఒ ఆంటోనీ షా నేతృత్వంలోని బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల బృందంతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం నెలకొంది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలతో రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది,' అని ఆయన చెప్పారు. 'కేవలం 16నెలల్లోనే రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఒకసారి ఎంవోయూ కుదిరితే, ఆ పరిశ్రమను మాది అని భావించి అవసరమైన అన్ని అనుమతులు అందిస్తాం.' అని పేర్కొన్నారు.

**న్యూసౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులు పెట్టాలి**

ఎపిలో అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫాక్చరింగ్,స్టార్టప్‌లు,గ్రీన్ టెక్నాలజీలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఎపి న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్,ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా న్యూసౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్‌తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇన్నోవేషన్,వాణిజ్యం,నైపుణ్యాభివృద్ధి రంగాల్ల ఎపి, న్యూ సౌత్ వేల్స్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని సులభతరం చేయాలని కోరారు. న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఎపిలో రాబోయే ఇన్నోవేషన్,స్టార్టప్ హబ్‌లతో అనుసంధానించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూ సౌత్ వేల్స్ కంపెనీలు ఎపి పరిశ్రమ కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. క్లీన్‌టెక్,కృత్రిమ మేధస్సు,(ఎఐ),సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన,అభివృద్ధి కోసం న్యూసౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకారానికి ప్రోత్సాహం అందించాలని కోరారు.

## వారం - వర్జ్యం

22-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.8.18
స్వాతి రా.1.52
వర్జ్యం : ఉ.8.09-9.57
దు.ఉ.11.29-12.16
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. వస్తువులు కొనుగోలు.

**వృషభం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వాహనయోగం.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం :**ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోకి వస్తుంది.

**కన్య :** కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :**స్థిరాస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగం వారికి పదువులు, హోదాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**మీనం :** అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి. సభలలో పాల్గుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఒక్క దీపమైనా వెలిగించారా?

>> సిలిండర్లు.అక్క చెల్లెమ్మలందరికీ ఎక్కడికైనా, ఏ బస్సులో అయినా ఉచిత ప్రయాణం.. ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు, ఇవన్నీ వెలగని దీపాలో.. లేక చేశాం అంటే చేశాం అన్నట్టుగా వెలిగించిన అరకొర దీపాలా..? లేక మీరు రాకముందు వరకూ దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాలను ఆర్పడమా? వీటితోపాటు స్కూళ్లు, ఆస్పత్రులు, విద్యా, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, పారదర్శకత ఇవన్నీకూడా వెలగని దీపాలే కదా. మా ప్రభుత్వ పాలనలో 2019- 24 మధ్యఇంటింటికీ అందిన డిబిటి అనే ఇంధనం ద్వారా దేదీప్యమానంగా వెలిగిన దాదాపు 30 పథకాలు అనే దీపాలను మొత్తం ఆర్పేసిన మీరు, ఇంటింటా నెలకొన్న చీకటికి ప్రతినిధులు." అంటూ పేర్కొన్నారు.

# లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

>> బాధ్యతను కూడా ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని,విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పిపిని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు.ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని,కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఈ సంఘటనను ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటిని ఏరా ్పటు చేయడం జరిగిందని,అందులో తాను,రాష్ట్ర పట్టణాభివృద్ధి కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు.ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి,ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

పోలీసులు కథనం ప్రకారం నిందితుడు కాకర్ల హరిశ్చంద్ర ప్రసాద్ తన వాహనంతో తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు,పవన్,భార్గవ్‌లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు.ఈ ఘటనలో లక్ష్మీనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, పవన్, భార్గవ్‌లు తీవ్రమైన గాయాలు పాలవ్వడం జరిగిందన్నారు.బాధితుని సొంత తమ్ముడైన పవన్ వెను న్నపూస పూర్తిగా దెబ్బతిందని,నడవలేని స్థితిలో ఉన్నాడని ఆమె తెలిపారు.హరిశ్చంద్ర ప్రసాద్,లక్ష్మీనాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన తేడాల నేపద్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.సమావేశంలో రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 25న నాగులచవితి - రాత్రికి పెద్దశేషవాహనసేవ



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళిపర్వదినం తరువాత నాల్గవరోజు శనివారం నాగులచవితి పర్వదినం జరుగుతుంది. శనివారం రాత్రి 7గంటలకు నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత.

## రూపాయి హారతితో నూతన వస్త్రాల్లో మెరిసిన తిరుమలేశుడు

### - వేడుకగా దీపావళి ఆస్థానం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకునే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి దీపావళి ఆస్థానం ఆలయ అర్చకులు, అధికారులు వేడుకగా నిర్వహించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి విశ్వక్సేనుల ఉత్సవమూర్తులను ఆనంద నిలయంలో గరుడాళ్వార్ సన్నిధిలోఉంచి ఆస్థానం చేపట్టారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి కర్పూర మంగళహారతులతో ప్రసాద నివేదనలు చేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలు ధరింపజేసి రూపాయి హారతితో ప్రత్యేక హారతులు నివేదించడంతో ఆస్థానం ముగిసింది. అనంతరం తీర్థం.శఠారితో అర్చకులు అధికారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడిలో ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం

### - ఫోన్‌నంబర్ కేటాయింపునకు అదనపు ఇఒ వెంకయ్య ఆదేశం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఈశాన్యరుతుపవనాలు ప్రభావంతో ఎడతెరపిలేకుండా కురుస్తున్న జోరువానలకు ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం ఏర్పాటుతోబాటు ఫోన్‌నంబరన్‌ను కేటాయించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. దాన్ని తిరుమల టిటిడి సిబ్బందికి ,భక్తులకు చేరే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఇటువంటి విపత్తు సమయాల్లో వాట్సాప్ సేవలను విభాగాల వారీగా విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. దిగువఘాట్(మొదటిఘాట్)రోడ్డులో అక్కగార్లగుడి, మాల్వాడిగుండం పక్కన జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రత సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. వర్షాలతో తిరుమలలో తలెత్తే సమస్యలు, భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు,చర్యలపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మంగళవారం సాయంత్రం వర్చువల్‌గా టిటిడి జెఈఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ ఇతర అధికారులతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ పలు సూచనలు, ఆదేశాలిచ్చారు. తిరుమలలో భారీ వర్షాలకు భక్తుల క్యూలైన్లు వెలుపలకు రాకుండా చూడాలని, వేడివేడిగా అన్నప్రసాదాలు పంపిణీ చేయాలన్నారు. టైమ్‌స్లాట్ దర్శనం(ఎస్ఎస్‌డి)టోకెన్లు జారీని తగ్గింపు చేయాలని, తద్వారా సర్వదర్శనం భక్తులు నారాయణగిరి షెడ్లకు త్వరగా చేరుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు ,చెట్లు విరిగిపడితే అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జెసిబి వాహనాలతో తొలగించాలన్నారు. ఘాట్‌రోడ్లులో నిరంతరాయంగా పెట్రోలింగ్ వాహనాలు పహరాకాయాలన్నారు. అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనపుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌విభాగం, ఐటి విభాగం సమన్వయంతో భక్తులకు నిర్ధేశించిన ఆన్‌లైన్‌సేవల్లో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని ,జంక్షన్‌ల వద్ద సరైన కంచె, సూచికబోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో మనసు ఆనందంగా ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత, హాస్య నటుడు రఘు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో మానవాళి సుభిక్షం

### - కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటుందని, భగవన్నామస్మరణతోనే ముక్తికలుగుతుందని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహద్వారం వద్ద స్వాగతం పలికారు. జోరువానలోనూ స్వామివారు ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హోం మంత్రి పేరుతో మోసం

### - లక్షల రూపాయలు వసూలు చేసిన మోసగాడు అరెస్టు



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఈవెంట్ నిర్వాహకుడుగా నటిస్తూ శ్రీవారి దర్శనాలు, ఆర్జితసేవలు ,గదులు బుకింగ్ పేరుతో ,హోంమంత్రి పేరుతో భక్తులను మోసగించిన దళారీని తిరుమల పోలీసులు అరెస్టుచేశారు. తిరుపతి చంద్రగిరి పాతపేటకు చెందిన మోసగాడు బురిగాల అశోక్ అనే అశోక్‌కుమార్‌రెడ్డి(30)ని మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. చంద్రగిరికి చెందిన ఇతను తిరుమలలో దర్శనాలు, గదులు పేరుతో భక్తులను నమ్మించి లక్షలరూపాయలు వసూలుచేశాడు. హైదరాబాద్‌కు చెందిన అమన్‌గోయల్, రాధికా అగర్వాల్, గోపాల్‌నత్మల్‌అగర్వాల్, బాలకృష్ణ తదితరులను 4.10లక్షలు రూపాయలు డబ్బులు తీసుకుని ఆర్జితసేవలు ఇవ్వకపోగా పరారయ్యాడు. బాధితులు టిటిడి విజిలెన్స్‌వింగ్‌కు ఇచ్చిన ఫిర్యాదుతో తిరుమల వన్‌టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. ఏడాదిలోపు కోటిరూపాయలు కొంతవక్కువ డబ్బులు వసూలుచేసినట్లు తెలిపారు. ఇతనిని అరెస్టుచేసి అతని నుండి మొబైల్‌ఫోన్, ద్విచక్రవాహనం, నాలుగు బ్యాంకు పాసు పుస్తకాలు, స్వాధీనం చేసుకున్నారు.



# యూజర్ ఫ్రెండ్లీగా పౌర సేవలు

### - ఆర్టీజిఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సమర్ధంగా ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాలపై సీఎం చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలు అందాలని, దీనికోసం టెక్నాలజీ సాయాన్ని తీసుకోవాలని సూచించారు. సమర్ధంగా పౌర సేవలు అందినప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని సీఎం అన్నారు. ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలటిక్స్ తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్ కూడా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. వీటితో పాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సుకు ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్ని కూడా బేరీజు వేస్తామని సీఎం తెలిపారు. తద్వారా ఏ స్థాయిలో ఎక్కువ ఫైళ్లు ఉండిపోతున్నాయన్న వివరాలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక సహా వివిధ సేవలు అందిస్తున్న వెబ్ సైట్లు, యాప్ లు ప్రజలకు సులభంగా సేవలందించేలా తీర్చిదిద్దాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని డేటా లేక్ ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు రకాలుగా సేకరిస్తున్న సమాచారాన్ని సమర్ధంగా వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని తగ్గించాల్సి ఉందని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ వల్ల వచ్చే ప్రయోజనంతో పాటు డేటా విశ్లేషణ ద్వారా ఫలితాలను అంచనా వేయాలని సీఎం సూచించారు. ఏపీలో ఇప్పటి వరకూ 2.10 లక్షల గంటల మేర డ్రోన్ల వినియోగం జరిగిందని... 77 శాతం మేర వ్యవసాయ అవసరాలకు వినియోగించిన రీత్యా రైతులకు ఎంతమేర వ్యయం తగ్గింది.. అధిక పురుగుమందుల వినియోగం ఏమేరకు తగ్గించారన్న విషయాన్ని కూడా అంచనా వేయాలన్నారు. నేరాల నియంత్రణ, విచారణల్లో సీసీ కెమెరాల వినియోగం ఎంతమేర జరుగుతుందన్న అంశంపైనా సీఎం ఆరా తీశారు. అవేర్ వంటి సాంకేతికత వ్యవస్థ ద్వారా ప్రకృతి విపత్తులతో పాటు వివిధ అంశాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై కూడా సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వంలోని ఏ శాఖ సమాచారం అయినా ప్రజలు తెలుసుకునేందుకు ఏపీ సెర్చ్ బార్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు.

# 11నెలల్లో రికార్డుస్థాయి విరాళాలు నమోదు

### -టిటిడి ట్రస్ట్‌లకు రూ.918.60కోట్లు రాక

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం అనేక ధార్మిక,విద్య,వైద్యసేవల కోసం పలు ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్‌లను పూర్తిగా దాతల సహకారంతోనే టిటిడి నడుపుతూ ఇతోధికంగా పేదలకు సేవలందిస్తోంది. గడచిన 11నెలలకాలంలో రికార్డు సాయిలో తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు అందాయి. 2024 నవంబర్ 1వతేదీ నుండి 2025 అక్టోబర్ 16వతేదీ వరకు ఈ విరాళాలు పలు రకాలుగా ఆఫ్‌లైన్‌లోనూ, ఆన్‌లైన్‌లో దాతలు టిటిడికి అందజేశారు. ఆన్‌లైన్‌లోనే 11నెలల్లో 579.38కోట్లు రూపాయలు, ఆఫ్‌లైన్‌లో 339.20కోట్లు విరాళాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత టిటిడికి విరాళాలు వెల్లువెత్తాయి. టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు నేతృత్వంలో టిటిడి పూర్వ ఇఒ జె.శ్యామలరావు, ప్రస్తుత ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దాతలను మరింతగా ప్రోత్సహిస్తూ భారీగా విరాళాలు రాబడుతున్నారు. టిటిడి ట్రస్ట్‌లకు విరాళాలతోబాటు పలు నిర్మాణాలు, యంత్రాలు కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం దాతలు అందిస్తున్నారు. అన్ని ట్రస్ట్‌లకంటే టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలివ్వడం విశేషం. ఇప్పటికే 2,500కోట్ల రూపాయలు మేరకు అన్నప్రసాదాల ట్రస్ట్‌కు నిధులు చేరాయి. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియనీయకుండా ఉండేలా రుచిగా, శుచిగా నాణ్యతతో ఇప్పుడు అన్నప్రసాదాలు ఉచితంగా రోజుకు లక్షమందికిపైగా భక్తులు స్వీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు అవసరమైన మేరకు ఉచిత వైద్యం, శస్త్రచికిత్సలు అందించడానికి శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్ట్, పేదవిద్యార్థులకు టిటిడి విద్యాసంస్థలు, కళాశాలలల్లో ఉచిత విద్య అందించడానికి ఎస్వీ విద్యాదానట్రస్ట్, భారత దేశం మొత్తం ఆలయాల నిర్మాణం, నిర్వహణ, ధూపదీపనైవేద్యాలకు శ్రీవాణిట్రస్ట్‌ను. దివ్యాంగులకు ఉచిత వైద్యచికిత్సలందించడానికి బర్డ్ ట్రస్ట్‌ను, గోమాతల సంరక్షణకుగాను వాటి బాగోగులు చూసేందుకు, గోశాలల్లో గోవులను సంరక్షణకు ఎస్వీ గోసంరక్షణట్రస్ట్, ధార్మిక కార్యక్రమాల్లో వేదాల సంరక్షణ, ప్రచారం కోసం ఎస్వీ వేదపరిరక్షణట్రస్ట్, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకుగాను ఎస్వీ సర్వశ్రేయస్‌ట్రస్ట్, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ పేరుతో ఎస్వీ హెరిటేజ్ ప్రిజర్వేషన్ ట్రస్ట్‌ను(ఈ ట్రస్ట్‌కు నిధులుపెద్దగాలేదు), ఉచిత వైద్య సేవలందించడానికి స్విమ్స్ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పతకం, అనాథ పిల్లల పోషణ, విద్యకోసం ఎస్వీబాలమందిర్‌ట్రస్ట్, భక్తిప్రచార కార్యక్రమాలకు ఎస్వీబిసి ట్రస్ట్, స్విమ్స్ ట్రస్ట్‌ను వైద్యవిద్య పరిశోధనలకోసం ఇలా అనేక ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత ధర్మకర్తలమండలి దాతల నుండి పలు పథకాలకు విరాళాలు సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాది నవంబర్ నుండి ఈ ఏడాది అక్టోబర్ వరకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు పలు ట్రస్ట్‌లకు చేకూరడం రికార్డుస్థాయిగా టిటిడి పేర్కొంది. అత్యధికంగా అన్నప్రసాదం ట్రస్ట్‌కు 338.80కోట్లు విరాళాలు అందాయి. శ్రీవాణి ట్రస్ట్‌కు 252.83కోట్లు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్ట్‌కు 97.97కోట్లు విరాళాలు, ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు 66.53కోట్లు, ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు 56.77కోట్లు, ఎస్వీవిద్యాదానట్రస్ట్‌కు 33.47కోట్లు, బర్డ్ ట్రస్ట్‌కు 30.02కోట్లు, ఎస్వీసర్వశ్రేయాస్‌ట్రస్ట్‌కు 20.46 కోట్లు, ఎస్వీవేదపరిరక్షణట్రస్ట్‌కు 13.87కోట్లు విరాళాలు అందాయి. ఎస్వీబిసి ట్రస్ట్‌కు 6.29కోట్లు, స్విమ్స్‌కు 1.52కోట్లు, ఇలా విరాళాలను దాతలు విరివిగా అందించారు. దాతలకు తగిన గౌరవం, సదుపాయాలు కల్పించడంలో ఎక్కడా లోపం తలెత్తకుండా చూడాలని టిటిడి అధికారులకు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఇటీవల స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## దీపావళి వేడుకల్లో జగన్ దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరులోని యలహంకలో ఉన్న నివాసంలో ఈ ఏడాది దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సరిగ్గా పండుగ రోజు ఉదయమే లండన్ నుంచి బెంగళూరుకు తిరిగి జగన్ వచ్చారు. దీపావళి వేడుకల్లో భార్య వైఎస్ భారతితో కలిసి పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా భారీగా అలంకరించిన యలహంక నివాసంలో వైఎస్ జగన్, భారతి మాత్రమే విడిగా దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. బాణాసంచా కాలుస్తూ దట్టంగా అలుముకున్న పొగ మధ్యలో జగన్, భారతి కనిపిస్తున్న ఛాయా చిత్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ అభిమానులు సామాజిక మాధ్యమంలో ట్రెండ్ చేసారు.

## తిరుపతి ఎస్వీజూలో వృద్ధాప్యంతో తెల్లపులి మృతి

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శ్రీవేంకటేశ్వరజంతు ప్రదర్శనశాలలో వృద్ధాప్యంతో తెల్లపులి "సమీర్"మృతి చెందింది. సుమారు 19 సంవత్సరాలు వయస్సున్న తెల్లపులి వృద్ధాప్యం ,అనారోగ్యంతో ప్రాణాలు విడచినట్లు జూ అధికారులు తెలిపారు. 2011లో ఐదేళ్ళవయస్సులో హైదరాబాద్ నెహ్రూజూలాజికల్ పార్కునుండి తిరుపతి జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చారు. 14 సంవత్సరాలు తిరుపతి జూలోనే సంరక్షకులతో సన్నిహితంగా ఉండేది. గత మూడునెలలుగా సమీర్ ఆరోగ్యపరిస్థితి మార్పుతో ద్రవ ఆహారంపైనే ఆధారపడింది. సమీర్‌కు ఎస్వీ వెటర్నరీ వైద్యకళాశాల పాథాలజికల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి పోస్టుమార్టమ్ చేశారు.



## పోలీసుల త్యాగం మరువలేనిది

### - తిరుపతి కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ సిబ్బంది సమాజ భద్రతకు రక్షణ కవచంలాంటివారని, వారి కుటుంబం, వారి వ్యక్తిగత జీవితం పక్కనపెట్టి ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తెలిపారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమన్నారు. ఏడాది కాలంలో తిరుపతి జిల్లాలో విధి నిర్వహణలో 25మంది పోలీసు సిబ్బంది అమరవీరులయ్యారన్నారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా పోలీసుశాఖ ఏఆర్ మైదానంలో ప్రత్యేక స్థూపం వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, వెంకట్రావు, నాగభూషణరావు, విమల కుమారి(ఏసిబి), డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని అమరవీరులకు జోహార్లు జైహింద్ నినాదాలతో నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌రెడ్డి, మెమొంటోలతో సన్మానించారు. ఆర్థిక సాయం అందజేశారు.

## గోవుల మృతిపై ఆధారాలతో రండి

### - వైసిపి నేత భూమనకు పోలీసులు నోటీసులు



**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల మృతిపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలతో (రేపు) గురువారం 23వతేదీ ఉదయం హాజరుకావాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి పోలీసులు నోటీసులిచ్చారు.తిరుపతి యూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు రేపు ఉదయం 11గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీచేశారు. గోవుల మృతిపై ఆధారాలు చూపాలన్నారు.

టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈయనపై గతంలో పలు కేసులు నమోదైన నేపథ్యంలో రేపు ఏం జరగనుందనేది వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

## విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి : విజయవాడ సిపి రాజశేఖరబాబు

### - వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్న వైనం



వ్యాస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 21,ప్రభాతవార్త** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని,సీనియర్ పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించి అమరులైన కెస్ వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని విజయవాడ సిపి రాజశేఖర బాబు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వ్యాస్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం 6వ ఏపిఎస్‌పి బెటాలియన్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన డిసిపిలు కెజి.ఐవి సరిత,ఎస్‌విడిప్రసాద్,ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులను అణచివేయడంలో వ్యాస్ కీలక పాత్ర పోషించారన్నారు. మన ఇళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు.నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు,వీరోచిత సాహస చర్యలను చేస్తుంటారు. వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశం లోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో వారి జీవితాలను అంకితం చేసి అమరులైన ప్రతి ఒక్కరికీ నివాళు లర్పించడం జరిగిందన్నారు. పోలీసు విధి నిర్వహణలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడం ఒక భాధ్యత అని తెలియచేశారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవ ఎన్నిక



**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నూతన రథ సారథిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ రోజు విజయవాడ దాసరి భవన్ లో జరిగిన సమితి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.సిపిఐ జాతీయ ప్రధాన కార్య దర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి రామ కృష్ణ పాండా సమక్షంలో మొదట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 33 మంది నీ వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ నిర్వహించి మెజార్టీ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర సమితి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నూతన కార్యదర్శి గా గుజ్జుల ఈశ్వరయ్య ను ప్రతిపాదన చేయగా సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు ప్రతిపాదనను బలపరచగా 102 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

## అంబరాన్ని అంటిన దీపావళి సంబరాలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** భారతీయ సంప్రదాయాలను పునర్జీవింపజేస్తూ, దుర్మార్గంపై మంచి సాధించిన విజయంగా ప్రమిదలు వెలిగించి దీపోత్సవాలను

కన్నుల పండువ చేస్తుండగా ఇళ్ళ వాకిళ్ళముందు బాణాసంచా కాలుస్తూ ప్రజలు దీపావళి వేడుకలను జగ్గయ్యపేట ప్రాంతంలో వైభవంగా నిర్వహించారు.

## పోలీసులు ధైర్యానికి ప్రతీకలు : హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ ధైర్యానికి ప్రతీక.విధి నిర్వహణలో అమరలైన వారి కోసం కేవలం ఒక రోజు సంస్మరణ దినం కాదు నిరంతరం వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం అనేది దేశ భద్రతకు,ప్రజా రక్షణకు పోలీస్ వ్యవస్థ చేసిన అపూర్వ త్యాగానికి చిహ్నమైన పవిత్రమైన రోజన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని అత్యంత క్లిష్ట వాతావరణంలో మంచు పర్వతాల మధ్య చైనా దురాక్రమణదారులను ఎదుర్కొని వీరమరణం పొందిన ఆ 10 మంది కేంద్ర సాయుధ పోలీసు అమరవీరుల స్ఫూర్తిని ఈ రోజు మనం గుర్తు చేసుకుంటున్నాం. మన పోలీస్ సోదరసోదరీమణులు ప్రతిజ్ఞ చేసిన రోజునే తమ జీవితాలను దేశానికి అంకితం చేశారు. ప్రతి పౌరుడు నిశ్చింతగా నిద్రపోవడానికి, ప్రతి కుటుంబం సురక్షితంగా జీవించడానికి గల ఏకైక కారణం పోలీస్ ఉన్నారు



అనే ఆ భరోసా! ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతలో భాగంగానే, మీరు కుటుంబ బంధాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సునే ప్రథమ కర్తవ్యంగా భావించి నిరంతరం పోరాడుతున్నారు. మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా అమరులైన మరియు రాష్ట్రంలో ఈ ఏడాది నేలకొరిగిన వీరులకు మనమంతా శ్రద్ధాంజలి ఘటిద్దాం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

| | |
|---|---|
| NIT No. 93/MAU61-USI0HB(BG)/16/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for House Keeping services and Security services for APCRDA project office building at Rayapudi, Amaravati capital city"-Tender Notice-Reg. |
| NIT No. 94/MAU61-USI0HB(BG)/17/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for technical facility management services and IT operations & maintenance services for APCRDA project office building at Rayapudi, Amaravati Capital City."-Tender Notice-Reg. |

The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 29.10.2025** up to **14.00 Hrs.** Pre-Bid Meeting Date **24.10.2025** Due date for submission of Bid **29.10.2025** up to **15.00 Hrs**, Technical bid opening **29.10.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

NIT No. 95/MAU61-USI0US(OTH)/32/2025-IFR, Dt.18.10.2025

**E PROCUREMENT TENDER NOTICE**

**NAME OF WORK:** APCRDA - "RFP for Engagement of Consultant for the Preparation of a Comprehensive Disaster Risk Management & Resilience Plan for **Amaravati Capital City Area, Andhra Pradesh**".

The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 12.11.2025** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **12.11.2025** up to **15.00 Hrs**, Technical bid opening **12.11.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త


మంచి పనులు చేసి అహంకారం పెంచుకున్న వాడికంటే పాపం చేసి పశ్చాత్తాపడ్డ వాడు ముందుగా తరిస్తాడు.

-సిసిరో

# కాలుష్యం కరాళనృత్యం!

టపాసులకు ఢిల్లీ వాతావరణానికీ అసలే పడదని తేలిపోయింది. అంతకుముందు అందరూ అనుకున్నట్లు పంట వ్యర్థాలు కాల్చిన పొగ కాలుష్యానికి తాజాగా టపాసుల కాలుష్యం వచ్చి చేరింది. గత యేడాది దీపావళి నాటి కన్నా ఈసారి ఢిల్లీలో కాలుష్యం కరాళనృత్యం చేసింది. న్యూఢిల్లీలో దీపావళి వేడుకల సందర్భంగా వాయుకాలుష్యం పెరిగిపోయింది. బాణసంచా పేలుళ్లతో వాయు నాణ్యత బాగా తగ్గిపోయింది. దీపావళి మరుసటి రోజున అంటే మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి ఐక్యూఐ 979గా నమోదైంది. ఈసారి ఢిల్లీ కాలుష్యస్థాయిపై గత అనుభవాల రీత్యా 'గ్రీన్ క్రాకర్స్'కు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయినా కాలుష్య స్థాయిని స్థిరీకరించడం లేదా తగ్గించడం సాధ్యపడలేదు. గత యేడాది పండగ జరిగిన మరునాడు ఈ రీడింగ్ 296 క్యూఐతో పోల్చి చూసుకున్నప్పుడు తాజాగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అతి ప్రమాదకరస్థాయిని చేరుకుందని కేంద్ర, కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం సాయంత్రానికి ఢిల్లీలో ఏక్యూఐ 345 వద్ద నిలబడి ఉందని సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్ కాస్టింగ్ అండ్ రిసెర్చ్(సఫర్) వివరించింది. కాగా ఇలాంటి కాలుష్యం వల్ల ప్రజలకు శ్వాసకోస వ్యాధులు సోకే ప్రమాదముందని హెచ్చరించింది కూడా. ఈ గాలిని ఏ మాత్రం పీల్చినా తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకుగురయ్యే అవకాశముంది. గత యేడాది ఇంతకన్నా తక్కువ రీడింగ్‌కే ప్రాణాపాయమున్నట్లు ప్రభుత్వాలు, కాలుష్య నియంత్రణ సంస్థలు హెచ్చరించాయి. అయినా అనారోగ్యాల సంఖ్య తక్కువ స్థాయి నమోదై అప్పట్లో ప్రభుత్వాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ ఈసారి అలా కాదు. టపాసుల వేడుక ఎలాంటి ప్రమాదం తెచ్చిపడుతుందోననే భయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా జోక్యం చేసుకొంది. గ్రీన్ దీపావళి కోసం చేయదగిన అన్ని సలహాలను, సూచనలనూ ఇచ్చింది. అయినా కాలుష్యం ఏ మాత్రమూ తగ్గలేదు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో సుప్రీంకోర్టు తీర్పు విషయంలో పర్యావరణ ప్రేమికులు కాస్త తత్తర పడ్డారు. కారణం ఢిల్లీవాసులకు టపాసులు కాల్చుకోడానికి మాత్రమే అనుమతినిచ్చింది. పెరిగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న ఏ ప్రక్షాళన ప్రక్రియ ఢిల్లీ వాసులకు ఊరట కలిగించలేకపోయింది. దీపావళిని కేవలం బాణసంచా కాల్చుకోడానికే పరిమితం చేయరాదని అక్కడి ప్రభుత్వాలు ఎవరున్నా ఘోషిస్తుంటాయి. టపాసుల మీద గత ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు సడలించి గ్రీన్ కాకర్స్‌ను అనుమతించింది. గతంలోనూ ఇలాంటి సూచనలు సలహాలు ఉన్నప్పటికి ప్రజలు వాటిని పాటించలేకపోయారు. ప్రభుత్వం చతికిలపడిపోయింది. గాలి నాణ్య తను తగ్గించి, వాయుకాలుష్యం పెరిగే విషయంలో గతంలో ఎన్నడూ ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలు కానీ కార్య క్రమాలు కానీ పూర్తిగా అమల్లోకి రాలేదు. దాంతో ఢిల్లీకి కాలుష్య బాధలు పెరిగిపోయాయి. దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోర్టులు కూడా ఆరోగ్యంగా జీవించే హక్కు మాటున టపాసులకు అనుమతినివ్వడం మంచిదే. అయి నప్పటికీ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అయింది. తమ అనుభవంలోకి వచ్చేసరికి న్యాయకోవిదులకు సైతం కళ్లు తేలవేసే ప్రమాదం ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ, ప్రజా రోగ్యం ఈ రెండూ ఏ సమాజానికైనా ముఖ్యమే. ఈ నేపథ్యంలోనే ఈయేడాది అక్టోబరు 15న సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'ను కాల్చుకో వచ్చని ఆదేశించింది. సాధారణ టపాసులతో పోలిస్తే గ్రీన్ క్రాకర్స్ 30 శాతం నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీ రింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. వీటిలో అల్యూమినియం, బేరియం వంటి హానికర రసాయనాలు అతి తక్కువగా ఉంటాయి. కనుక ఢిల్లీ కాలుష్యానికి అడ్డుకట్ట వేయగలవని అందరూ భావించారు. ఇదే నమ్మకం తో అధికారుల అంచనాలతో ధర్మాసనం 'గ్రీన్ క్రాకర్స్'ను అనుమతించింది. హానికర రసాయనాలు తక్కువగా ఉండే గ్రీన్ క్రాకర్స్‌ను సుప్రీం కోర్టు అనుమతించి ఉండకపోతే సోమవారం నాటి రాత్రి బాణాసంచా పేలుళ్ల ప్రభావంతో ఎంతమంది ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే వారో తలచుకుంటేనే ఆందోళన వ్యక్తమవుతోంది. టపాసుల కాల్చేందుకు నిర్దిష్ట సమయాలను కూడా సుప్రీంకోర్టు నిర్దేశించింది. సాధారణ అపాయకర క్రాకర్స్ స్థానే తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'నే వాడాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలయ్యే విషయంలో ప్రభుత్వ శాఖల వైఫ ల్యం ఉండటం వల్లనే పూర్తిస్థాయి ఫలితం దక్కలేదన్నది విమర్శ. తమ చుట్టూ ముంచుకొచ్చే కాలుష్య పొగలను తట్టుకునేందుకైనా ఢిల్లీ ప్రజలు గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించి ఉండాల్సిందే. వారే సహకరించకపోతే ఏ రీతిన ఢిల్లీ వాసులు కాలుష్య రహిత జీవనం సాగించగలరో ఆలోచించుకోవాలి. ఢిల్లీకి దరిదాపుల్లో ఉన్న పొరుగు రాష్ట్రాలలో పంట వ్యర్థాలను తగులబెట్టే అలవాటే ఆ ప్రాంతాన్ని కాలుష్యంతో ముంచెత్తుతోంది. ప్రస్తుతం పంట వ్యర్థాలను తగులబెట్టే సమయం కూడా కాదు. దీపావళి బాణసంచాపై నిషేధాలున్నా లేకున్నా ఢిల్లీలో కాలుష్యం బాగా పెరిగిపోయింది. పట్టపగలు కూడా ఇల్లు విడిచి బయటకు రాలేని పరిస్థితికి గాలి నాణ్యత దిగజారిపోయింది. తాజాగా ఢిల్లీలో కాలుష్యస్థాయి ఎక్యూఐ 979ఉంది. కోల్‌కత్తాలో కూడా కాలుష్య సూచిక ఎక్యూఐ 350 ఉంది. కాలుష్యం తగ్గించడానికి ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపశమనం లభించలేదంటే ఏం చేయాలో అంతర్జాతీయ నిపుణుల సహాయం తీసుకోవాల్సిందే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్‌వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడి కంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ పుల్లర్

# భారత్, చైనాల మైత్రి ప్రపంచాభివృద్ధి కోసమే

*25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం, బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీకరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ., బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటు శాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది.*



రావులపాటి సీతారాం రావు

భారత్, చైనాల మైత్రి మీద ప్రపంచ శాంతి ఆధారపడి ఉందని ఒక విజ్ఞుడు అన్న మాటల్లోని నిజం తరచి తరచి చూడాల్సిన అవసరం లేదు. కొన్ని దశాబ్దాల కిందట రష్యా, అమెరికాల వైఖరిని అనుసరించే దేశాల్లో శాంతి, సుస్థిరత భాసిల్లుతుందని అనేవారు. ఆ చైనా, భారత్‌లు ఆ స్థాయిలో ఇప్పుడు నాయకత్వ దశకు చేరుకున్నాయన్న ఆలోచనను కొట్టిపడేయొద్దు. ఇప్పటికి చైనా భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి డెబ్బైఐదేళ్లు నిండాయి. 1950 సంవత్సరం నుంచి ఏర్పడిన ఈ సంబంధం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. భాయీ-భాయీగా మెలగాలనుకున్న ఈ దేశాల నాయకులు విడిపోతూ, కలుస్తూనే ఉన్నారు. ఘర్షణలు పడ్డారు. అభివృద్ధిలో పోటీపడ్డారు. దౌత్య సంబంధాలు పూర్తిగా సత్సంబంధాల దిశగా అడుగులు వేయకపోయినా తొందరపడి తెగతెంపులు చేసుకోలేదు. అవసరాన్ని బట్టి ఒకరు కోపాన్ని ప్రదర్శిస్తే మరొకరు తగ్గే విధంగా ప్రవర్తించారు. కుటుంబంలోని సోదరుల మాదిరే నడుచుకున్నారు. అంతమాత్రాన చైనా, భారత్ అక్కరకు వస్తుందని గట్టిగా ఎవరూ చెప్పలేరు. చైనా కోసం భారత్ ఇతర దేశాలతో స్నేహం తెంపుకోదు. చైనాను కాదని ఇతర దేశాలను దగ్గరకు తీయదు. దౌత్య సంబంధాలు నిర్వచించటం కష్టం. ఒక త్రాసులో దేశాల విలువలను తూచేందుకు తూనిక రాళ్లను ఎవరూ కనిపెట్టలేదు. 'వరల్డ్ ఈజ్ స్మాల్' అన్న నానుడి ఊరికనే ప్రాచుర్యం పొందలేదు. చిన్న దేశాన్ని పెద్ద దేశం పక్కన పడేసి పెద్ద దేశానికే పెద్దపీట వేసే స్థితిలో అంతర్జాతీయ వ్యవహారాలు లేవు. ఎవరి దారి వారిదే కానీ అంత మాత్రాన వారి దారులు కలవవని ఎవరూ బల్లగుద్ది చెప్పలేరు. ఈ మధ్య కాలంలో చైనా ప్రసిడెంట్ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ( 2014-2024) 18 సార్లు కలిశారు. 2014 సంవత్సరాన్ని చైనా, ఇండియా ఫ్రెండ్‌షిప్ సంవత్సరంగా ప్రకటించారు. అందుకనే జిన్‌పింగ్ అధికారికంగా భారత్‌లోని అహమ్మదాబాద్‌ను అంటే ప్రధాని స్వంత రాష్ట్రాన్ని సందర్శించి మరింత దగ్గరగా స్నేహసంబంధాలను పెంపొందించుకుంటామని ప్రకటించారు. మోడీ కూడా 2015లో చైనాను మొదటి సారిగా జిన్‌పింగ్ సొంత రాష్ట్రంలోనే చైనా పర్యటన మొదలు పెట్టారు. ఇన్నిసార్లు కలిసినా, ఇద్దరు నాయకులు 2024లో 16వ బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కజాన్‌లో ప్రత్యేకంగా విడిగా కలుసుకొని ఇరు దేశాల స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేసుకోవాలని మాట్లాడుకున్నారు. ఇన్నిసార్లు కలుసుకొని మాట్లాడుకున్నంత మాత్రాన, విభేదాలు తొలిగిపోతాయని, విద్వేషాలు రగులుకోవని భావించటం పొరపాటే. కానీ ఇలా కలుసుకోవటం ఒకరినొకరు అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడం సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు విద్వేషాలను తొలగించుకొనేందుకే! ఇది తెలుసుకోవాల్సిన అవసరం పాకిస్థాన్, అమెరికా లాంటి దేశాలకు ఉన్నది. జాగ్రత్తపడే



దేశాలు ఈ దేశాల వైఖరిని చూసి వాస్తవికతను దౌత్యపరంగా అర్థం చేసుకొని మార్పులూ, చేర్పులకు చోటిచ్చే ప్రయత్నం చేయొచ్చు. ఈ సందర్భంగా యు.ఎన్.ఓ పాత్ర గమనార్హం. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ఏర్పడి 80 సంవత్సరాలయింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో యావత్తు ప్రపంచానికి సంభవించిన నష్టాలను అధిగమించి, ఫాసిస్ట్ చర్యలకు చరమగీతం పాడేందుకు ఏర్పడ్డ వ్యవస్థ ముఖ్యోద్దేశం ప్రపంచ శాంతితోపాటు అభివృద్ధిని సాధించడం. ఆ లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంస్థ మీద ఎన్నో ఆశలున్నాయి. కొన్నిసార్లు ఆ ఆశలు అడియాసలైనా దేశాల మధ్య ఏర్పడ ఘర్షణలను యుద్ధాలను నివారించడానికి, నిర్మూలించడానికి మధ్యవర్తిత్వం వహించే దిశగా చాలాసార్లు విజయాన్ని తాత్కాలికంగా అయినా సాధించగలిగింది. ఈ మధ్యకాలంలో అమెరికా ఐ.ఎమ్.ఎఫ్ లాంటి అనుబంధ వ్యవస్థలు బలహీనపడ్తున్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశాలు వీటో ఆయుధాన్ని అడ్డగోలుగా వాడుతూ అసలుకేమోసాన్ని తలపెట్టడం యు.ఎన్.ఓను దెబ్బతీస్తున్నది. అగ్రదేశాలు యు.యన్.ఓను బలహీనపర్చటాన్ని వ్యతిరేకించి గట్టి చర్యలు తలపెట్టకపోతే ప్రపంచ శాంతి అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమవుతాయి. ఏకపక్షవాదం (యూనిలేటరలిజం) నుంచి (మల్టీ లేటరలిజం) బహుపక్షవాదం దిశగా అందుకే అడుగులు పడుతున్నాయి. కొందరు సభ్యులకు విటో పవర్, మారిన పరిస్థితుల్లో ధారాదత్తం చేయడం ఎంత మాత్రం సమంజసంగా లేదు. సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యత్వం విషయంలో సమగ్ర మార్పులు అవసరమనిపిస్తుంది. అన్ని దేశాలు సమానం అన్న సిద్ధాంత ప్రాతిపదిక మీద సెక్యూరిటీ కౌన్సిల్ విధానపర నిర్ణయాలను దృష్టిలో ఉంచుకొని శాంతి అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోవాలి. అగ్రదేశాల నాయకత్వం, యు.ఎన్.ఓ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిర్వీర్యం చేయకూడదు. ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య ఘర్షణలూ, యుద్ధాల విషయాలలో నిర్ణయాలు పక్షపాతరహితంగా ఉండటం లేదన్న విమర్శ వినపడుతున్నది. కంటితుడుపు చర్యలతో యుయన్ఓ లక్ష్యాలు నెరవేరవు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- పాలస్తీనా, పాకిస్థాన్- అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్- ఇండియాల మధ్య సరిహద్దు తగాదాలతో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కాశ్మీర్ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయలేకపోతున్నది. పహల్గాం సంఘటన తర్వాత తీసుకున్నచర్యలు తీవ్రంగాలేవు. ముఖ్యంగా టెర్రరిజం అణచివేత విధానంలో స్పష్టతను దేశాలకు ఇవ్వలేకపోతున్నది. చైనా, భారత్ దేశాలు ప్రస్తుత పరిస్థితులలో బహుళపక్ష వాదంతో శాంతి, అభివృద్ధి సాధించడం కోసం ముందడుగు వేయాలి. 25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం,బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీ కరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ., బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటుశాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది. •

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూవుంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసిన ఏదో ఒక మూలన మహిళలపై, అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకు కడుతూ ఉంటాయి. దర్శనం ఇస్తూ ఉంటాయి. మన జాతి పిత, అహింసవాది గాంధీ మహాత్ముడు సెలవిచ్చినట్లుగా అర్ధరాత్రి మహిళలు ఒంటరిగా స్వేచ్ఛగా తిరుగాడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యంలభించినట్లు. అయితే ఎందరో మన స్వాతంత్ర్య సమరయోధులు తమ తమ ప్రాణత్యాగాలతో, ఎనలేని దేశభక్తితో మనకు బ్రిటీష్ వారి దాస్య శృంఖలాల నుంచి బంధవిముక్తులు గావించి స్వేచ్ఛ స్వాంతంత్ర్యాలు లభించేటట్లు చేసి నేటికి దాదాపు 78 వసంతాలు కావస్తున్నప్పటికీ ముఖ్యంగా ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం, ఆందోళనకరమైన విషయం. కేంద్ర ప్రభుత్వం వారు మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాల వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండటం ముఖ్యంగా ఆడపిల్లలు గల ప్రతి ఒక్క తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీస్, న్యాయవ్యవస్థ వారు మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యలకు అడ్డుకట్ట వేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న




మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏది ఏమైన కేవలం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, పోలీసుశాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవహక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతిఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలోతమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేగాకుండా గ్రామ, గ్రామాన, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైన అడ్డుకట్ట వేయవచ్చు. ఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ చేకూరి, వారిలో నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలని యావత్తు భారత దేశ ప్రజానీకం మనసా, వాచ కర్మణా కోరుకుందాం. అలాగే యావత్తు మహిళలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్య సాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణీ, వీరనారి అయిన ఝన్సీ లక్ష్మీ బాయ్‌లా ముందుకు దూసుకెళ్లి ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణ అకృత్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించేలా, రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై, పోలీసు, న్యాయ వ్యవస్థపై రాష్ట్ర మహిళా లోకం యావత్తు ఒకే త్రాటిపై నిలిచి చాలా తీవ్రస్థాయిలో వారిపై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. జయ జయహో మహిళాలోకం, వారి హక్కులు మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి. వారు తమ ఉనికిని చాలా గొప్పగా చాటాలి! •

# ఉద్యోగ కల్పనతోనే ఆర్థిక వృద్ధి సాధ్యం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అధికారం చేపట్టక ముందు ఎన్నికల ప్రచారంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ప్రధానిగా మోడీ గద్దెనెక్కినారు. ఇప్పుడు 11 ఏళ్ల తర్వాత నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టి జాతీయ కార్మిక ఉద్యోగ విధానం శ్రమశక్తి నీతి 2025 పథకం ముసాయిదాయను రూపొందించడానికి నిర్ణయించాలంటే అధికారంలో ఉన్న ఈ 11 సంవత్సరాలు నిరుద్యోగం గురించి పట్టించుకోలేదా ?నేపాల్‌లో యువత తిరుగుబాటును చూసి నిరుద్యోగ సమస్య గుర్తొచ్చిందా? 2014లో నిరుద్యోగ రేటు 4.7 శాతంకాగా నేడు 6.1 శాతానికి పెరిగింది. 2014లో 89 మంది మాత్రమే ఉన్న డాలర్ బిలియనీయర్లు 2025 నాటికి 358 మంది మనదేశంలో పెరిగారు. ఈ బడా కార్పొరేట్లు ఉద్యోగాలు కల్పించలేదా? ఉద్యోగాలు కల్పించకనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎలామారింది. జిడిపి పరంగానా ? ఈ సంపద బిలియనీర్ల చేతుల్లో మాత్రమే ఉన్నదా? అంటే సంపద కేంద్రీకరణ జరిగిందా? పేద మధ్యతరగతి ప్రజలకు ఈ పెరిగిన జీడీపీ అందక ఉద్యోగాలు లేక కడు పేదరికంలో ఉన్నారు. బడా పారిశ్రామిక సంస్థలకు కారు చౌకగా ప్రకృతి వనరులను ధారదత్తం చేస్తున్నది ఎందుకు? వారికి రుణమాఫీలు, రాయితీలు ఇచ్చి ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచి పేదరికం నిరుద్యోగం పెరిగే విధంగా చేస్తున్న మన పాలకులకు అప్పుడప్పుడు నిరుద్యోగం గుర్తొస్తుంది. నూతన ఆర్థిక విధానాలు చేపట్టిన తర్వాత అభివృద్ధి పేరు తో మన ప్రభుత్వాలు అధికారికంగా ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం జరుగుతున్నది. పరిశ్రమలు పెడితే స్థానికులకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మభ్యపెడుతూ వేలకువేల ఎకరాలు కార్పొరేట్లకు అప్పగించడం పరిపాటిగా మారింది. మన ప్రధానమంత్రులు ముఖ్యమంత్రులు పేర్లకన్నా మన కార్పొరేట్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ల వల్ల ఎన్నిఉద్యోగాలు వచ్చాయోగాని ఎన్ని లక్షల ఎకరాల భూములను తీరాలను సముద్రాలను చివరకు ఆకాశాన్ని కూడా వారికి ఏ మేరకు అప్పగించారు ప్రజలకు తెలుసు. పరిశ్రమల పేరిటకార్పొరేట్లకు అప్పగించిన భూములతోనే ఉపాధి కల్పన జరిగిఉంటే ఈ దేశంలో నిరుద్యోగం సమస్య ఉండేది కాదు. మనదేశంలో జిడిపి పెరుగుతున్నది బిలియనీర్లు పెరుగుతున్నారు. బిలియనీర్ల పెరుగుదలకు జిడిపి పెరుగుదలకు సంబంధం ఉంటుందే గాని నిరుద్యోగ నిర్మూలనకు సంబంధంలేదని మన పాలకులకు తెలియదా?మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి( జిడిపి)



పెరుగుదల అందరినీ కలుపుకొని పోయేవిధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగా ఉన్నారని అందరికీ తెలిసిన మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగ కల్పన గాని ప్రజల ఆదాయాలు పెరగడంగాని ప్రజా శ్రేయస్సు పెంపొందించడంగాని నామ మాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే.1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జీడీపీ రేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది. సంఘటిత రంగంలో అనగా ప్రభుత్వప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది 1980లో 14 శాతం జీడీపీ పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జీడీపీ పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒక శాతం జీడీపీ పెరుగుదల రేటుకు 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాలు పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టిపెరుగుదల రేటు ప్రజా శ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్బిఐ ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. భారత్‌ను బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఓపెన్ ఎకానమీగా విదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరిచారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ సి రంగరాజన్ దేశంలో జరుగుతున్న జీడీపీ వృద్ధి రేటును లోతుగా విస్తృతంగా తర్కించి ఏడాదికి 6.5 శాతంగా ఉన్నదని నిర్ణయానికి వచ్చినారు. ఈ వృద్ధిరేటు సహితికంగా అధిక స్థాయిలో ఉన్నదని రంగరాజన్ చెప్పుతూనే ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఈవృద్ధి రేటు సరిపోదని ఇంకా వృద్ధిరేటు అధికంగా జరగాలని భావించినారు. ఈ వృద్ధిరేటు వలన మన దేశం దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక వ్యవస్థగానే ఉందనే తెలుస్తున్నది. ఇలా ఆర్థిక శాస్త్రవేత్తలు పాలకులు నిరుద్యోగ పెరుగుదల రేటును పరిగణలోకి తీసుకోకుండా వృద్ధి రేటును మాత్రమే దేశాభివృద్ధి సూచికగా పరిగణిస్తున్నారు. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పదిమందిలోఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15-19 వయసు వాళ్లలో 67.21 శాతం 20-24 సంవత్సరాల వారిలో 46.28 శాతం 25-29 వయసు వాళ్లలో 13.24 నిరుద్యోగులు ఉన్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది అనేది తెలిసిందే. జనాభాలో యువత శాతం పెరగడంయువ శక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేదివారే. అటువంటిది వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? 2010-2020 మధ్యకాలంలో ఉద్యోగావకాశాలు ఇంకా తగ్గిపోయాయి. మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా ఉత్పత్తులు గణనీయంగా పెరిగి తద్వారా జీడీపీ గణనీయంగా పెరుగుతుంది. ఉపాధిఅవకాశాలుమాత్రం పెరగడంలేదనేది అక్షరసత్యం. యువతను ఉత్పత్తి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకొని తద్వారావారికి ఉపాధి కల్పించి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలి. ఆదిశగా జాతీయ కార్మిక ఉద్యోగవిధానం పథకం రూపొందించుకోవాలి. •

# ప్రజావాక్కు



## మావోయిస్టు అగ్రనేతల కొత్త మార్గం

ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతలు అడవులను వీడి సాధారణ జనజీవన స్రవంతిలోకి అడుగుపెడుతున్నారు. ఏళ్లతరబడి ఆయుధ పోరాటం, రహస్య జీవనం, పోలీసు ఎదుర్కొళ్లతో గడిపినవారు ఇప్పుడు శాంతియుత మార్గంలో ప్రజలతో కలిసిపోవాలని నిర్ణయించుకోవడం ఒక సానుకూల పరిణామం. ఇది ప్రభుత్వం చేపడుతున్న పునరావాస విధానాలు, సంభాషణ ప్రయత్నాల ఫలితమని చెప్పవచ్చు. గతంలో ఆలోచనా వాదాల కోసం అడవుల్లోకి వెళ్లిన వీరు, ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రజా ప్రగతికిఉపయోగించాలనే దిశగా మారుతున్నారు. విద్య, ఉపాధి, కుటుంబ జీవితం పట్ల ఆకర్షితులవడం, తమ పిల్లల భవిష్యత్తు కోసం శాంతి మార్గం ఎంచుకోవడం కూడా ప్రధాన కారణాలు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## శిథిలావస్థకు చేరువలో విద్యా కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక మండల విద్యావనుల కేంద్రంలలో పై భాగములు పెచ్చులుఊడి సలాకులు సైతంబహిర్గతం కావడం వల్ల నిత్యం మండల విద్యావనాల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. వివిధ మండలంలో అనేక ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## కాలుష్యానికి కారణాలు వెతకాలి

దేశంలో జరుగుతున్న వాయు, ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశ రాజధాని ఢిల్లీలో వాయు శబ్ద కాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతో పాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు శబ్ద, జల, కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

ఇప్పుడు మన జీవితంలో ప్రతి పని ఆన్‌లైన్ ద్వారా జరుగుతోంది. డబ్బుబదిలీ, షాపింగ్, బిల్లులచెల్లింపు, సామాజిక మాధ్యమాల వాడకం. ఈఅవకాశాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు మన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, పాస్‌వర్డ్, ఒటీపీలు తెలుసుకొని మోసాలు చేస్తారు. వీరు ఫిషింగ్ లింకులు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వంటి మార్గాల ద్వారా మనల్ని మోసం చేస్తారు. ప్రజలు జాగ్రత్తగా ఉండడం అత్యవసరం. ఎవరైనా బ్యాంక్ నుండి కాల్ చేశామని చెప్పి ఒటీపీ అడిగితే ఇవ్వకూడదు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు. పాస్‌వర్డ్లు తరచూ మార్చడం, భద్రమైన వెబ్‌సైట్లు మాత్రమే వాడడం మంచిది. ప్రభుత్వం, పోలీసులు కూడా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ సైబర్ భద్రతపై చైతన్యంగా ఉండాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భద్రతా వ్యవస్థల వైఫల్యం

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బస్సుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్డు ప్రయాణాల్లో అత్యంత సురక్షితంగా భావించిన బస్సు ప్రయాణం, క్షణాల్లోనే మృత్యుశాలగా మారిపోవడం మన భద్రతా వ్యవస్థల వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోంది. సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం, లాభదాహంతో చేసిన అనధికార మార్పులు, ఇవన్నీ కలసి ప్రాణాంతక దుర్ఘటనలకు దారితీస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన ఘోరఅగ్నిప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అక్టోబర్ 2025లో జరిగిన ఈ దుర్ఘటనలో 21మంది సజీవదహనమయ్యారు. దర్యాప్తులో తేలిన వివరాలు మరింత భయానకంగా ఉన్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరీక్ష విధానాల్లో లోపాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత విప్లవాత్మకమైన మార్పు, తరతరాలుగా ఉన్న నల్లబల్లశుద్ధ ముక్కకు బదులుగా అండ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం, వాటికి ఇరువైపులా గ్రీన్‌బోర్డులు ప్రొవైడ్ చేయడం, ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తూ అవసరమైన విద్యార్థులకు ట్యాబ్స్ డిక్షనరీస్ ప్రొవైడ్ చేస్తూ పాఠాలు చెప్పించడం. అయితే పాఠ్య పుస్తకాలు పరీక్ష విధానాల్లో ఇంకా లోపాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక దాడి

గుంటూరు క్రైమ్, అక్టోబరు21, ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పురావూరు గ్రామ శివారులోని పాత రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్నారని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్ని SB CI అలహరి. శ్రీనివాస్ ద్వారా జిల్లా ఎస్పీ తెలియ పరిచి



పెదకాకాని పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి రైడ్ చేసి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను, 11 సెల్ ఫోన్లను, 06 ద్విచక్ర వాహనాలను, రూ.69,250/ నగదును సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం పెదకాకాని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పెదనందిపాడు అక్టోబర్ 21 (ప్రభాతవార్త)పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏ మధు పవన్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై. మధు పవన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మరియు






సమాజ పరిరక్షణకు నిరంతరం పోరాడి ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.పెదనందిపాడు ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత ఎసైన్ కాకాని సత్యనారాయణ, మాజీ డిఎస్పి కేవీ నారాయణ రావు గుంటూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొలికపూడి ఆరోపణలపై తెదేపా నేతల తీవ్ర ఆక్షేపణ

ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సార్వత్రిక ఎన్నికల ముందు విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెదేపా అభివృద్ధికి పటిష్టతకు నేనున్నానని అనే ఒక సింహంలా పార్టీలో అడుగుపెట్టి పార్టీని విజయపథంలో నడిపించిన కేశినేని శివనాథ్ (చిన్ని)ని పార్టీ సీనియర్



నాయకులు అన్నే రవికుమార్ చౌదరి తదితరులు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ప్రస్తుత విజయవాడ ఎంపి చిన్ని తెదేపా ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే విజయవాడ తూర్పు సెంటర్ సెగ్మెంట్ మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో తిరిగి అనేకమంది పేదలకు ఆర్థికంగా సాయం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు, ఉచిత వైద్య సేవలు, కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం లాంటి ఇంకా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేశినేని చిన్ని ధీరోదాత్తుడు పేదల పక్షపాతి అని రవికుమార్ చౌదరి సీనియర్ నేతలు అన్నారు. నీతి నిజాయితీగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అర్థంపర్థం లేని ఆరోపణలతో అవాకులు చవాకులు పేల్చడం మానుకోవాలని కేశినేని చిన్ని అంటే ఒక భరోసా పేదవాడి కష్టం తెలిసినవాడు, చిన్ని అంటే టిడిపి కార్యకర్తకు ఒక ధైర్యం అని శివుడు మూడోకన్ను తెరవనంతవరకే అని అభివృద్ధి కారకుడు ప్రజాసేవకుడు నీతి నిజాయితీకి మారుపేరు చిన్నిపై అవినీతి ఆరోపణలు చేయడం బురద చల్లడం నీలాంటి అవినీతి అక్రమార్కుల రాజకీయ నాయకుడి గుండెల్లో ఎంపి కేశినేని చిన్ని సింహస్వప్నంగా ఉండి పార్టీ అధినేత సిఎం చంద్రబాబుకు వెనుదన్నుగా పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో బెబ్బులిపులి కేశినేని చిన్ని అని అన్నే రవికుమార్ చౌదరి నేతలు తెలిపారు.

## ఎన్‌హెచ్-30పై ప్రమాద ఘంటికలు.. పట్టించుకోని అధికారులు

ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మైలవరం తిరువూరు మీదుగా జగదల్‌పూర్ వెళ్లే జాతీయరహదారి-30 ఆక్రమణల పర్వంతో జాతీయ రహదారి కుదించుకుపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సంబంధిత ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఎన్‌హెచ్-30 అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇబ్రహీంపట్నం కొండపల్లి కట్టుబడిపాలెం, జి కొండూరు, మైలరవ, ఎ



కొండూరు, తిరువూరు ప్రాంతాల ప్రజలు నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ జాతీయ రహదారిపై కట్టుబడిపాలెం వద్ద రహదారి ఒక్క పక్క పూర్తిగా భారీ వర్షాలకు సరైన డ్రైన్ సౌకర్య లేక వరద ముంపుకు గురవుతుంది. అలాగే కుంటముక్కల మైలవరం చర్చి, రామచంద్రాపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, కంభంపాడు, తిరువూరు బైపాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో రహదారి కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. జాతీయ రహదారిపై ఇటీవల రామచంద్రాపురం గ్రామం వద్ద రూ.36లక్షలతో పాడైన తారు రోడ్డుకు మరమ్మతులు నిర్వహించగా ఆ రహదారిపై పక్షం రోజుల్లోనే తారు లేచి కంకరరాళ్లు బైటపడటంతో ఈ ప్రాంత ప్రజలు గుత్తేదార్ అవినీతి అక్రమాల మరమత్తు పనులను ఆక్షేపించారు. రూ.36 లక్షల అవినీతి అక్రమాల నాసిరకం పనులపై విచారించి చర్యలు తీసుకుని ప్రజాధనాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణారావుపాలెం వద్ద జాతీయ రహదారి పక్కన పెద్ద పెద్ద బండరాళ్లు చెడిపోయిన ఆటోలు రోడ్డు మార్జిన్‌లో ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా ఈ జాతీయ రమదారిపై వెంటనే ఆక్రమణలను తొలగించి డ్రైన్‌ల నిర్మాణం డివైడెర్‌లు సెంట్రల్ లైటింగన ఐరన్ బస్ షెల్టర్లను వెంటనే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడాలని ఈ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 'రేగళ్ల' నిబద్ధత గల ప్రజాసేవకుడు: ఎమ్మెల్యే 'కొలికపూడి'

ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త :ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కొత్త రేపూడి గ్రామానికి చెందిన స్వర్గీయ రేగళ్ల కేశవరెడ్డి పెదకర్మ కార్యక్రమానికి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ రేగళ్ల కేశవరెడ్డి 1982లో అన్న ఎన్‌టి రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీలో ఎంతో నిబద్ధతతో పార్టీకి



కట్టుబడి తుదిశ్వాస వరకు పార్టీకోసం పనిచేసి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి భవన నిర్మాణం కొరకు స్థలం దానం చేశారని అలాగే అన్న ఎన్‌టి రామారావు విగ్రహ నిర్మాణానికి స్థలం ఇచ్చి విగ్రహ నిర్మాణం చేసిన మహోన్నత వ్యక్తి అని ఎమ్మెల్యే శ్రీనివాసరావు కేశవరెడ్డి సేవలను కొనియాడారు. స్వర్గీయ కేశవరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేశవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మండల తెదేపా మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం

గుంటూరు క్రైమ్, అక్టోబర్21, ప్రభాతవార్త :పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం 2025" సందర్భంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో, గుంటూరు జిల్లాకు చెందిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి బాగోగులు గురించి ఆరా తీసి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా



ఎస్పీ మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. "తమ ప్రియమైన వారిని కోల్పోయి కూడా ధైర్యంగా నిలబడి, సమాజ సేవలో భాగస్వామ్యం అవుతున్న పోలీస్ కుటుంబ సభ్యులు నిజమైన వీరులు" అని



ప్రశంసించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలగడం వెనుక కుటుంబ సభ్యుల నిస్వార్థ త్యాగం ఉందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో మొత్తం 13 మంది పోలీస్ అమరవీరులు ఉన్నారని ఎస్పీ తెలిపారు. వారి కుటుంబాలతో ఆత్మీయంగా మాట్లాడి,



ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఎస్పీ గారిని గాని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను గానీ సంప్రదించాలని సూచించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేసి, ధైర్యంగా ఉండాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), ఏ. హనుమంతు , ఆర్ఐలు సురేష్ , శ్రీహరి రెడ్డి , శివ రామకృష్ణ, పోలీసులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు


## బంగారం పేరిట బురిడీ

### రూ.12లక్షల స్వాహా

**తవ్వకాల్లో దొరికిందని చెప్పి నకిలీ బంగారం అమ్మి, మోసం చేసిన ఇద్దరు కర్ణాటక వ్యక్తులు అరెస్ట్.రూ.7,00,000 నగదు స్వాధీనం.**

గుంటూరు క్రైమ్, అక్టోబర్21, ప్రభాతవార్త : తవ్వకాల్లో దొరికిందని చెప్పి నకిలీ బంగారం అమ్మి, మోసం చేసిన ఇద్దరు కర్ణాటక వ్యక్తులు అరెస్ట్.రూ.7,00,000/ నగదు స్వాధీనం.//రాంగ్ కాల్ చేసి, గుంటూరుకు చెందిన భార్య, భర్తలను నమ్మించి నకిలీ బంగారం విక్రయించిన ఐదు మంది నిందితుల ముఠా. రాగి జింక్ మిశ్రమంతో కూడిన అర కేజీ నకిలీ బంగారు ముక్కలను ఇచ్చి రూ.12,





00,000/ నగదు కాజేసిన వైనం.గుంటూరుకే చెందిన మరొక జంటను మోసం చేయడానికి ప్రయత్నించే క్రమంలో ముఠాలోనీ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసిన అరండల్ పేట పోలీసులు.పరారీలో ఉన్న మిగిలిన ముగ్గురు వ్యక్తులను త్వరలో అరెస్ట్ చేస్తామని వెల్లడించిన వెస్ట్ డీఎస్పీ అరవింద్, అరండల్ పేట సీఐ ఆరోగ్యరాజు. దురాశ దుఃఖానికి చేటు అని, అత్యాశతో మోసపోవద్దని ప్రజలకు హితవు పలికిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ .15.09.2025 తేదీన గుంటూరులోని కోరిటపాడు ప్రాంతానికి చెందిన దంపతులకు కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా, తిమ్మాలాపురం గ్రామం విట్లాపురం పంచాయతీకి చెందిన ఐదు మంది వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి, ఒక రాంగ్ కాల్ చేసి తమ వద్ద తవ్వకాల్లో దొరికిన బంగారం ఉన్నదని, తక్కువ రేటుకు విక్రయిస్తామని నమ్మించి, సుమారు ఒక నెల రోజుల పాటు బాధితులతో మాటలు కలిపి మొదటగా చిన్న బంగారు ముక్క యిచ్చి నమ్మించి, దంపతులను కర్ణాటక రాష్ట్రం, బళ్లారి పిలిపించుకుని అక్కడ వారి వద్ద నుండి రూ.12,00,000/ నగదు తీసుకుని వారికి రాగి జింక్ మిశ్రమంతో కూడిన అర కేజీ నకిలీ బంగారు ముక్కలను ఇవ్వడం జరిగింది.ఇంటికి వచ్చి బాదితులు వాటిని పరీక్షించుకోగా అవి నకిలీ బంగారంగా తెలినది.అప్పటికే నిందితులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఆచూకీ అందకుండా పోవడం జరిగింది. బాధితులు తమకు జరిగిన మోసానికి సంబంధించి అరండల్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగింది.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెస్ట్ డీఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు , ఎస్సై సుబ్బారావు,పోలీస్ సిబ్బందితో బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టినారు. ఈ దర్యాప్తులో నిందితులు ఇదే క్రమంలో గుంటూరుకే చెందిన మరొక జంటను(దంపతులు)కూడా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందిన సమాచారం మేరకు ఆరా తీసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారికి కూడా నకిలీ బంగారు ముక్కలను విక్రయించడానికి నల్లపాడు హౌసింగ్ బోర్డ్ వద్దకు నిందితుల ముఠాలోని ఇద్దరు వ్యక్తులు రాగా వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగినది.వారినీ విచారించగా ఒకే గ్రామానికి చెందిన ఐదు మంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించడం జరిగింది. తదుపరి వారి వద్ద నుండి రూ.7,00,00/ నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.మంగళవారం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ డిఎస్పి గారి కార్యాలయంలో నిందితులను అరెస్టు చూపించి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతుందని, మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని వెస్ట్ డిఎస్పీ వెల్లడించడం జరిగింది.నిందితులను చాకచక్యంగా అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు , ఎస్ఐ ఎం.సుబ్బారావు , కానిస్టేబుళ్లు డేవిడ్, ఉమామహేశ్వరరావు లను వెస్ట్ డీఎస్పీ అభినందించడం జరిగింది.

## పురమిత్ర యాప్ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 21,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్‌ని అందుబాటులోకి తీసుకొచ్చిందని నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకొని నగరపాలక సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చని పురమిత్ర యాప్‌ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుర మిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్



సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలు,చెత్తచెత్త పేరుకుపోవడం, రెవిన్యూ, పట్టణ ప్రణాళిక,ఇంజనీరింగ్ అంశాలపై ఫిర్యాదులు,సేవల కోసం ధరఖాస్తు,వాటి పరిష్కార స్థితిని తెలుసుకోవడనికి ట్రాకింగ్ కూడ ఉంటుందన్నారు. ఫిర్యాదులు,సేవల పరిష్కారానికి నిర్ధేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్థి పన్ను,నీటి ఛార్పీజలు,ట్రేడ్ లైసెన్సు ఫీజులు,ప్రైవేటు ఛార్జీలు,ఆస్థి పన్ను మ్యుటేషన్ ఫీజు,షాపు లీజులు,అగ్రిమెంట్ ఫీజులు,అడ్వర్టైజ్‌మెంట్ ట్యాక్స్‌లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలకు యాప్ డౌన్‌లోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి : సిపి రాజశేఖరబాబు

### వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 21,ప్రభాతవార్త: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని,సీనియర్ పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించి అమరులైన కెస్ వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వ్యాస్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మంగళవారం 6వ ఏపిఎస్‌పి బెటాలియన్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన డిసిపిలు కెజ.ఇవి సరిత,ఎస్‌విడిప్రసాద్,ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులను అణచివేయడంలో వ్యాస్ కీలక పాత్ర పోషించారన్నారు. మన ఇళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు.నిత్యం పోలీసులు



చేస్తున్న పోరాటాలు,వీరోచిత సాహస చర్యలను చేస్తుంటారు. వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశం లోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో వారి జీవితాలను అంకితం చేసి అమరులైన ప్రతి ఒక్కరికీ ఈ రోజు నివాళులర్పించడం జరిగిందన్నారు.ప పోలీసు విధి నిర్వహణలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడం ఒక భాధ్యత అని తెలియచేశారు.కార్యక్రమంలో యానతో పాటు డిసిపిలు,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కిడ్నీ వైద్య శిబిరం

వత్సవాయి, అక్టోబరు 21, ప్రభాతవార్త : వత్సవాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ ప్రవాస భారతీయ కిడ్నీ వైద్యురాలు చిరుమామిళ్ల రాధ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈమె గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు చిరుమామిళ్ల రాంబాబు కుమార్తె, ఏమి మెడికల్ కాలేజీ ఆఫ్ వర్జీనియాలో వైద్య



విద్యను అభ్యసించారు. నెఫ్రాలజీ విభాగంలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో శిక్షణ పొంది, అమెరికాలో ప్రస్తుతం పర్మినెంట్ నార్తన్ కాలిఫోర్నియాలో చీఫ్ ఆఫ్ నెఫ్రాలజీగా పనిచేస్తూ కిడ్నీ సంబంధిత వైద్య వృత్తిలో మంచి గుర్తింపు పొందారు. వీరి తండ్రి చిరుమామిళ్ల రాంబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలదాతగా ఉన్నారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారు. దీనిలో భాగంగా చిరుమామిళ్ల రాధ వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఇండియాకు రాగా ఈమె కూడా తన తండ్రి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య సలహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఆశ్రేద మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్

విజయవాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ఈరోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్‌ను ఆవిష్కరించినట్టు టీకేఎం ప్రతినిధి వరింధర్ వాద్వా తెలిపారు. ఇది టయోటా ప్రసిద్ధ ఎస్‌యూవీకి మరింత పేరు ప్రఖ్యాతులు, ప్రీమియం అప్పీల్‌ను తీసుకువచ్చే పరిమిత ఎడిషన్ స్టైలింగ్ ప్యాకేజీ రోడ్డుపై హైరైడర్ ఉనికిని పెంచడానికి రూపొందించబడిన ఏరో ఎడిషన్ ఎస్‌యూవీ సిగ్నేచర్ ఎలిగెన్స్‌ను మరింత పెంచుతుందన్నారు.

## దూసుకెళ్తున్న ఉజ్జీవన్ బ్యాంక్

విజయవాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ సెప్టెంబర్ త్రైమాసికానికి రూ. 122 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 18.2 శాతం పెరిగినట్లు బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ ఏటా 47.6 శాతం వృద్ధితో రూ. 7,932 కోట్ల రుణాల విడుదలను నమోదు చేసింది. బ్యాంక్ ఆర్థిక సంవత్సరం 26లో రుణాల వృద్ధి 20 శాతం ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రెడిట్ ఖర్చులు 2.3 శాతం నుండి 2.4 శాతం మధ్య ఉండేలా బ్యాంకు యోచనలో ఉంది.

## పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను ఎందుకు జగన్మోహన్ రెడ్డి అడ్డుకుంటున్నారు?

### ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 21: కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించి, పేదలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెస్తుంటే, వైసీపీ దీనిపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు 220 అదనపు మెడికల్ సీట్లు, అందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. జగన్ విధానాల వల్ల కాలేజీల నిర్మాణానికి 10 సంవత్సరాలకు పైగా సమయం పడితే, కూటమి పీపీపీ విధానం ద్వారా కేవలం రెండేళ్లలో 1750 మెడికల్ సీట్లను అందుబాటులోకి వస్తాయని, ఈ విధానంలో ప్రభుత్వ నిబంధనలు, రిజర్వేషన్లు పూర్తిగా పాటించబడతాయని తెలిపారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, కానీ జగన్మోహన్ రెడ్డి ఈ సేవలను పేదలకు చేరకుండా అడ్డుకోవడం దారుణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. వైసీపీ తమ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీనైనా నిర్మించిందా అని ప్రశ్నిస్తూ, ఖర్చు చేసిన నిధులు కేంద్రం నుంచి వచ్చినవేనని ఆయన ఎద్దేవా చేశారు. జీఓ 107, 108, 133 ద్వారా జగన్ ప్రభుత్వమే ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50 సీట్లను ప్రైవేటీకరించిందని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టం చేశారు. పీపీపీ కాలేజీలు 33 ఏళ్ల తర్వాత పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయని తెలిపారు.

## జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ




రాజుపాలెం, అక్టోబరు 21 ప్రభాతవార్త : రాజుపాలెం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు 330 భోజన ప్లేట్లను మంగళవారం పంపిణీ చేశారు. వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ ఛైర్మన్ బండి అశోక్‌రెడ్డి తమ మిత్రులతో కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి సాహితీరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గతంలో పాఠశాలకు అవసరమైన మైకును ఏర్పాటు చేసేందుకు వారు ఆర్థిక సహాయం అందజేశారని ఉపాధ్యాయులు షేక్.అల్లాభక్షు తెలియజేశారు.

## సాగి కోటేశ్వరరావుకు నివాళి



రాజుపాలెం, అక్టోబరు 21 ప్రభాతవార్త : నకరికల్లు మండలంలోని చల్లగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్, సొసైటీ అధ్యక్షులు సాగి కోటేశ్వరరావు చిత్రపటానికి మంగళవారం కూటమి నాయకులు చొక్కా మల్లికార్జునరావు, పడాల శ్రీనివాసరావు, కేదారి రమేష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో సాగి కోటేశ్వరరావు తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. చల్లగుండ్ల గ్రామంలో జరిగిన తొలి వర్ధంతి కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ఎల్ఎల్‌బి ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు21, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో 3ఏళ్ళ ఎల్ఎల్‌బి, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సులకు జూలైలో జరిగిన పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు మంగళవారం విడుదల చేశారు. ఎల్ఎల్‌బి 3ఏళ్ళ కోర్సులో 4, 5, 8వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. 884 మంది పరీక్షలు రాయగా వారిలో 743మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సులో 4వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 384మంది పరీక్షలు రాయగా వారిలో 242మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు నవంబరు 3లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఏప్రియల్‌లో జరిగిన 3ఏళ్ళ ఎల్ఎల్‌బి 1 సెమిస్టర్, 5ఏళ్ళ ఎల్ఎల్‌బిలో 5వ సెమిస్టర్ రీవాల్యూయేషన్ ఫలితాలను సిఇ విడుదల చేశారు.

## విదేశీ విద్యార్థులతో ఏఎన్‌యు అధికారుల దీపావళి వేడుకలు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు21, ప్రభాతవార్త: వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టూడెంట్స్ అండ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం దీపావళి సంబరాలు వర్సిటీలో జరిగాయి. ఇంటర్నేషనల్ హాస్టల్‌లో విదేశీ విద్యార్థులతో దీపావళి వేడుకల్లో అధికారులు పాల్గొన్నారు. ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం అనేక సంస్కృతి, సాంప్రదాయాలను కలిగిఉందన్నారు. ఆ సంస్కృతిని భావితరాలకు చేర్చాలని సూచించారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళిగా జరుపుకుంటామన్నారు. ఈ వేడుకల్లో ఇంటర్నేషనల్ హాస్టల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టూడెంట్స్ అండ్ యూత్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ కౌశిక్, వర్సిటీ కమిటీ ఉపాధ్యక్షుడు హేమంత్‌రామ్, విదేశీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కరువు భత్యం పెంపుపై హర్షం

గుంటూరు విద్య,అక్టోబర్ 21,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు,పెన్షనర్లకు,ఫ్యామిలీ పెన్షనర్లకు 2024జనవరి 1నుంచి 3.64శాతం పెంపుపై జీవో ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.విజయపాల్,జంగాలపల్లి పార్ధసారధి హర్షం వెలిబుచ్చారు.అక్టోబర్ 25పెన్షన్‌తో కలపి నవంబర్ నెలలో చెల్లించబడుతుంది.ప్రభుత్వ ఐఆర్ ప్రకటించి వెంటనే పిఆర్సీ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## క్రీడలతో శారీరక మానసికోల్లాసం

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 21,ప్రభాతవార్త : క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసికొల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని భాష్యం విద్యాసంస్థల జెడ్ఈవో స్వప్న అన్నారు.భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడామహోత్సవాల్లో భాగంగా స్థానిక సాంబశివపేట బ్రాంచిలో విద్యార్థులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్ఈవో స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నేటి తరం



పిల్లలకు ఆటలు దూరమవుతున్నాయని దీని ద్వారా వారిలో మానసిక ఒత్తిడి పెరిగి ఎదుగుదల లోపాలు ఉత్పన్నమవుతున్నాయని స్పష్టం చేశారు.భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ సలీమా మాట్లాడుతూ క్రీడలు ఆడాలి-ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలనే నినాదంతో భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారని కొనియాడాఉ.అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను స్వప్న,సలీమా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్,రూప్నీ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ వైద్యవిధానమైన ఆయుర్వేదంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



గుంటూరు కల్చరల్,అక్టోబర్ 21,ప్రభాత వార్త : ఆయుర్వేదం అనేది భారతదేశానికి చెందిన ఒక సంపూర్ణ వైద్య విధానమని,ఇది ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం పై దృష్టి పెడుతుంది. శరీరక,మానసిక ఆరోగ్యంపై ప్రధానంగా చికిత్స జరుగుతుందని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పి.వి.ఎస్ శివకృష్ణ అన్నారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన అన్న అంశంపై జరిగినసభకు ఆయుర్వేద ప్రచారకులు వి.వి.రావ్ అధ్యక్షత వహించారు.ఆయుర్వేదం అనేది ఆయుష్షు ను జీవితాన్ని గురించి వివరించే శాస్త్రమని,ఆరోగ్య అవగాహనకు వైద్య పరిజ్ఞాన చైతన్యానికి అవసరమైన ఎన్నో మార్గదర్శకాలు ఆయుర్వేద వైద్య విధానంలో ఉన్నాయన్నారు. మారుతున్న జీవన శైలి కారణంగా వచ్చే దీర్ఘకాలిక రుగ్మతలు పరిష్కరించడంలో ఆయుర్వేదం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు.ఆయుర్వేదంపై హాజరైన వారు వెలిబుచ్చిన వారు సందేహాలను నివృత్తి చేశారు.ఆయుర్వేద వైద్యులుగా విశేష సేవలందిస్తున్న డాక్టర్ శివకృష్ణను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,జన విజ్ఞాన వేదిక నాయకులు ఎ.చలమారెడ్డి,జీవనసంధ్య సంస్థ నాయకులు ఆర్ వెంకటరత్నం,తదితరులు ప్రసంగించారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.


## పెన్షనర్ల ఆనందం ఆవిరి



గుంటూరు విద్య,అక్టోబర్ 21,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా పెన్షనర్లకు డిఏ పెంపు ఆదేశాలు,పెన్షనర్లలో ఆనందం ఆవిరైందని గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ ఉద్యోగ పెన్షనర్ల విభాగం అధ్యక్షుడు సాధం సత్యనారాయణ పేర్కొన్నారు.డిఏ పెంపుపై ఆయ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షనర్లు/ఫ్యామిలీ పెన్షనర్లకు డియర్నెస్ రిలీఫ్ 01-01-2024 నుంచి 3.64శాతం పెంపు ఆదేశాలు జారీ అయ్యాయి.డిఆర్ పెంపు 2025అక్టోబర్ నెల పెన్షన్‌తో నవంబర్లో చెల్లించబడుతుంది.01-01-2024 నుంచి 30.09.2025 వరకు పెరిగిన డిఆర్ బకాయిలు 2027-28ఆర్ధిక సంవత్సరంలో 12నెలల వాయిదాలుగా చెల్లించబడతాయని ఆ ఉత్తర్వుల్లో పొందుపరిచారు.ప్రభుత్వం డిఆర్ ను 33.67శాతం నుండి 37.31శాతం వరకు పెంచుతూ 01-01-2024 నుండి అమల్లోకి వచ్చేలా ఆదేశిస్తూ పై ఉత్తర్వులు జారీ చేసింది.సిఎఫ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ లో అవసరమైన మార్పులు చేసి డిఆర్ బకాయి బిల్లులు తయారు చేయాలని ఆదేశించారు సీనియర్ పెన్షనర్లు ఈ అరియర్స్ ను చూడగలరో తెలియదు.దీన్ని ఖండిస్తున్నారని సర్వీసులో ఉన్న వారికి కూడా పెరిగిన డిఏ వారి రిటైర్ అయినప్పుడు8 లేదా చనిపోతే వారసులకు చెల్లించడం కూడా అసంబద్ధమైన నిర్ణయంగా భావించాలి.జీవోను సవరించి ఉద్యోగ పెన్షనర్లకు న్యాయం చేయాలని సాధం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చిప్స్-సీఎస్ఐఆర్-ఐఐసిటి మధ్య కీలక ఒప్పందం

గుంటూరు విద్య,అక్టోబర్ 21,ప్రభాతవార్త : స్థానిక నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మరియు ప్రముఖ భారత ప్రభుత్వ పరిశోధనా సంస్థ సిఎస్ఐఆర్.ఐఐసిటి,ల మధ్య కీలకమైన ఒప్పందం కుదిరింది.వీటితో ఎంఓయు కుదుర్చుకున్న ప్రథమ ఫార్మసీ కళాశాలగా చిప్స్ నిలుస్తుంది.ఈ సందర్భంగా చిప్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర మాట్లాడుతూ సీఎస్ఐఆర్ - ఐఐసిటి వంటి ప్రతిష్టాత్మక సంస్థతో భాగస్వామ్యం మాకు గర్వకారణం అన్నారు.డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిప్స్ వంటి ఉన్నత విద్య ప్రమాణాలను పాటించే విద్యాసంస్థలతో భాగస్వామ్యం ద్వారా పరిశోధనాపరమైన అవిష్కరణలను ప్రోత్సహించగలుగుతాం. ఇది ఔషధ రంగం పురోగతికి పునాది వేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కళాశాల కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్,కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ,ఇతర కార్యవర్గ సభ్యులు తమ హర్షం వ్యక్తం చేశారు.



## యువ బీహార్ నిర్మాణానికై అఖండ మెజార్టీతో ఎల్జేపీని గెలిపించండి : జొన్నలగడ్డ



సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : అబ్ కీ బార్ యువ బీహార్ అనే నినాదంతో లోక్ జనశక్తిపార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంతి చిరాగ్‌పాశ్వన్ ఎఎన్నికల ప్రచారం చేస్తున్నారని తమ పార్టీని ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ కోరారు. బీహార్‌లో ఎన్నికల సందర్భంగా పల్నాడులో పలు ప్రాంతాలతో పాటు సత్తనపల్లిలో పని చేస్తున్న బీహార్ వాసులను మంగళవారం ఆయా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావు, జొన్నలగడ్డ మాణిక్యరావు, సంజయ్‌కుమార్, కొరబండి రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన వాసవి అమ్మవారు




సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో సోమవారం జరిగిన వేడుకల్లో వాసవి అమ్మవారు ధనలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు ఈ షాపులకు వర్తించవా ..?

సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : పట్టణంలో దీపావళి మందుల దుకాణాలలో బిల్లులు లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్న వ్యాపారస్తులు..కాగితపు పేపర్లపై ముద్రలు వేసి బిల్లులు ఇస్తున్నారని సమాచారం. ఈ బిల్లుల వల్ల ప్రభుత్వానికి ఎంత జిఎస్‌టి కడుతున్నారన్నది ఒక బేతాళ ప్రశ్న..ప్రజల సొమ్ము వ్యాపారస్తుల జేబులోకి వెళ్ళడానికి కాగితపు బిల్లు ఒక మార్గమా..లేదా ఎవరైనా అధికారులు ఈ విధమైన బిల్లులు చలామణి జరిగేటట్లు ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు ఏమైనా ఇచ్చారా ..! ఎవరి అండదండలతో వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయల్లాగా కొనసాగిస్తూ ప్రభుత్వ ఖజానాకి రావలసిన పన్నులు ఎటు పోతున్నట్లు...ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటు చూడరెందుకో..ః ప్రతి ఏటా ఈ తంతు సహజమే అంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంకా లోతుగా వెళితే అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తే...గడువు దాటిన కాకర్లు కూడా నూతన స్టిక్కర్లతో దర్శనమిచ్చే అవకాశం ఉంది! ఈ విధంగా జిఎస్‌టి ఎగ్గొడుతున్న వ్యాపారుల వల్ల ప్రభుత్వం ఎన్ని స్కీములు పెట్టినా ఎన్ని ప్రచారాలు చేసినా ప్రజల వద్దకు నిజమైన ఫలితాలు (లబ్ది) చేరటం పగటి కలలాగే మిగులుతుంది.




## పీసపాడులో గ్యాస్ సిలెండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : మండలంలోని పీసపాడు గ్రామంలో గ్యాస్ సిలెండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వంట చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలెండర్ పేలి కంచేటి సాంబశివరావు, కంచేటి త్రివేణి, చిన్న వెంకట బాల కోటేశ్వరరావు, అన్నపురెడ్డి ఎతేంద్రలకు గాలయ్యాయి. ఇళ్ళు పూర్తిగా ధ్వంసమైంది.

## సత్తెనపల్లిలో ఇంటర్ విద్యార్థుల మధ్య గొడవ

సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలో ఇంటర్ విద్యార్థుల మధ్య మంగళవారం గొడవ జరిగింది. సినీపక్కిలో కాలేజ్ బస్సు ఆపి ఒక విద్యార్థి మరో విద్యార్థిపై దాడి చేశాడు. దాడిని అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను సైతం పిడిగుద్దులు గుద్దారు. దాడి సంఘటనతో బస్సులో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ముప్పాళ్ళ మండల పరిధిలో ఆలస్యంగా ఈ సంఘటన వెలుగు చూసింది. బస్సులో ఉన్న సి.సి.కెమేరాలలో దాడి దృశ్యాలు రికార్డు అయ్యాయి. దాడి సంఘటనపై కళాశాల యాజమాన్యం రాజీ ప్రయత్నాలు చేస్తుంది.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికీ గాయాలు.



క్రోసూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్ పేలి వెంకట బాల కోటేశ్వరరావు వెంకట శివయ్య లకు గాయాలయ్యాయి. క్రోసూరు మండలం పీస్పాడు గ్రామం చెందిన వీరు ఇంటి పక్కన గ్యాస్ లీక్ అవుతుందని ముసలమ్మ పిలవడంతో వెళ్లారని ఒక్కసారిగా మంటలు చల్లరేకి శరీరాన్ని అంటుకున్నాయని వారన్నారు. సత్తెనపల్లి డాక్టర్ రాజేష్ పరిశీలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం జిజిహెచ్ కు తరలిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు.

## బాలల పార్లమెంట్ పిల్లల విహారయాత్ర




పెదకూరపాడు, (క్రోసూరు) అక్టోబరు 21 ప్రభాతవార్త : పెదకూరపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న బాలల పార్లమెంటు మంత్రులు, సభ్యులు పిల్లల కోసం పని చేసే ప్రభుత్వ విభాగాలను సందర్శించి ప్రభుత్వ పథకాల ఏమేమి ఉన్నాయి, పిల్లల కోసం అంగన్‌వాడీ కేంద్రం ఏం చేస్తుంది ? అదే విధంగా పిల్లల కోసం కోర్టులు ఏ విధంగా పని చేస్తాయి, పోలీస్‌స్టేషన్ పిల్లలు కోసం ఎలా పని చేస్తుంది అనే విషయాలు అధికారులతో మాట్లాడి బాలల పార్లమెంటు పిల్లలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి కోర్టు సివిల్ జడ్జి కౌశిక్ హుస్సేన్ బాలల హక్కులకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్ పిల్లలు కష్టపడి చదివి మంచి స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ట్రెజరర్ సూర్య వీరయ్య, సిస్టర్ యాంటో, స్మిత, లక్ష్మణ్, ఎస్.ఐ. ఎస్మా, అమరావతి ఎస్.ఐ. అమీర్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి తూర్పు ద్వారం తెరవాలి : ఆలా వీరబాబు



పెదకూరపాడు, అక్టోబరు 21 ప్రభాతవార్త : పంచరామ క్షేత్రమైన అమరావతిలో మెయిన్ రోడ్డులో వేంచేసి యున్న రామలింగేశ్వ రస్వామి గుడికి అడ్డంగా కట్టిన షాపులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలని అమరేశ్వరస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులు ఆలా వీరబాబు ఆలయ ఈవో సూర్యనారాయణకు వినతిపత్రం అందించారు. వవెంటనే పట్టించుకొని తూర్పు ద్వారా ఏర్పాటు చేసి కార్తీకమాసంలో వచ్చే భక్తులు దర్శనం చేసుకునేలా చూడాలని కోరారు. ముఖద్వారానికి అడ్డంగా ఉన్న షాపులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలా వీరబాబు, కోలా వెంకటేశ్వరరావు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం



అమరావతి, అక్టోబరు 21 ప్రభాతవార్త : నేటి నుండి కార్తీకమాసం ప్రారంభం కావడంతో సోమవారం మండలంలోని పంచాయితీ కార్యదర్శులతో ఎంపిపి మేకల హనుమంతరావు, ఎంపిడివో టి.పార్వతి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతిలోని శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానంకు భక్తులు వేలాదిగా తరలివస్తారని, వారికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించేందుకు, దీపాలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే నేపథ్యంలో శానిటేషన్ పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వచ్ఛతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## రాష్ట్ర భవిష్యత్తు లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన



పెదకూరపాడు, అక్టోబరు 21 ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన జరుగుతుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్శిటీని సందర్శించడంపై హర్షం వ్యక్తం చేశారు. యూనివర్శిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో భేటీ అవుతూ ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌ల ఏర్పాటుపై, ఆధునిక వ్యవసాయ నైపుణ్యాల పెంపుపై చర్చించడం లోకేష్ దూరదృష్టికి ప్రతిబింబిస్తోందన్నారు. నూతన సాంకేతికతలను వినియోగించి రైతుల జీవిత స్థాయిని మెరుగుపర్చాలనే లోకేష్ దృష్టి రాష్ట్ర వ్యవసాయ రంగానికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. ప్రపంచస్థాయి విద్య, సాంకేతిక సహకారంతో రాష్ట్ర యువతకు అవకాశాలు పెరిగి, ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ అగ్రిస్టేట్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. లోకేష్ పర్యటనలతో రాష్ట్రం ప్రపంచస్థాయిలోనే ముందంజలో అభివృద్ధి చెందడానికి బాటలు వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేందుకు లోకేస్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

## ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయండి : వైకాపా వైద్య విభాగం



నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త : ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయాలని వైకాపా వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పేద ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. ప్రైవేట్ వైద్యశాలల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయి పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. పేద ప్రజల ప్రాణాలకు, వారి ఆరోగ్యం పట్ల ఏ మాత్రం కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ లేదని ఈ సందర్భంగా డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## ఆర్టీసీ కార్తీకమాస ప్రత్యేక యాత్ర బస్సు సర్వీస్

నకరికల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఆర్టీసీ సంస్థ కార్తీకమాసంలో ప్రత్యేక యాత్ర బస్ సర్వీసులను నడుపుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.మధు తెలియజేశారు. భక్తులు తాము అందించే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జిల్లా పరిధిలోని ఆరు డిపోల నుండి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ విభాగాలలో ప్రత్యేక సదుపాయాలతో సర్వీసులు నడుస్తాయన్నారు. మంచి సీటింగ్ సౌకర్యం, ఆన్‌లైన్ రిజర్వేషన్, సురక్షిత ప్రయాణం ఆర్టీసీ కల్పిస్తుందన్నారు. ప్రతి కార్తీక సోమవారం పంచారామ క్షేత్రాలైన అరుణాచలం, కాణిపాకం, అలివేలు మంగాపురం, శ్రీకాళహస్తి, గోల్డెన్‌టెంపుల్ దర్శించుకునేందుకు సర్వీసులు నడుపుతున్నట్లు ప్రజా రవాణా అధికారి మధు తెలియజేశారు.

## విద్యుత్తు అధికారుల సమీక్ష సమావేశం



మాచర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త: మాచర్ల డివిజన్ కార్యాలయంలో విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. సూపరింటెండెంట్ అంజినీరు డా॥ పి.విజయకుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.సింగయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అగ్రికల్చర్ వర్క్స్, రెవెన్యూ కలెక్షన్స్, ఆర్‌డీఎస్ఎస్ వర్క్స్, పీఎం సూర్యఘర్ ప్రోగ్రెస్, ఇతర డిపార్ట్మెంట్స్ చెందిన పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో డివిజన్‌కు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డుదారులకు ఆధార్ కేవైసీ తప్పనిసరి: ఎంపీడీఓ



కారంపూడి, అక్టోబరు 21 ప్రభాతవార్త: జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఉపాధి శ్రామికుడు ఆధార్ కేవైసీ చేయించుకోవాలని ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైతే ఆధార్ కేవీఐసీ చేయించుకోరో వారి కార్డు డెలీట్ అవుతుందన్నారు. మండలంలోని 15 గ్రామాల్లో ప్లానింగ్ ప్రాసెస్‌కు సంబంధించి పనులు గుర్తింపు కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామస్థులను అడిగి చేపట్టే పనులను తీర్మానం పుస్తకంలో రాయాలన్నారు. నెల రోజుల తర్వాత ఫైనల్ గ్రామ షెడ్యూల్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ కట్టా నాగేశ్వరరావు, టీఏ రేఖ, బీఎఫ్‌టీ అంజిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన లారీలే టార్గెట్! - డీజిల్ దొంగలతో జాగ్రత్త



కారంపూడి, అక్టోబరు 21 ప్రభాతవార్త: కారంపూడి మండలం ఒప్పిచర్లలో డీజిల్ చోరీ ముఠా హల్‌చల్ చేస్తోంది. గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి లారీలో ఉన్న డీజిల్ చోరీ చేస్తున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఒప్పిచర్ల గ్రామంలోని ఇండియన్ ఆయిల్ బంకు వద్ద అర్ధరాత్రి వేళ ఓ ముఠా డీజిల్ దొంగిలిస్తున్న సంగతి బయటపడింది. లారీ డ్రైవర్లు నిద్రపోతున్న సమయంలో దొంగల ముఠా కారులో వచ్చి డీజిల్ చోరీ చేస్తున్న దృశ్యాలు పెట్రోలు బంకు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దీనిపై లారీ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగల ముఠా పని పట్టాలని పోలీసులను కోరుతున్నారు. రోడ్డు పక్కన ఆపి విశ్రాంతి తీసుకుంటూ ఉంటే.. లారీల్లోని డీజిల్ చోరీ చేస్తున్నారని, ఇలా అయితే తాము బతికేది ఎలాగంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సీసీ ఫుటేజీల ఆధారంగా చోరీ చేస్తున్న ముఠాను కనిపెట్టే పనిలో పోలీసులు ఉన్నారు. కారు నంబరు గుర్తించి దాని ఆధారంగా నిందితులను గుర్తించాలని భావిస్తున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



వెల్దుర్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామంలో పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. పల్నాడు జిల్లా యూత్ వైఎస్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఈగల అయ్యన్న, గుంటక కొండారెడ్డి, భూమిరెడ్డి రామాంజిరెడ్డి, ఈగల పెద్దన్న, దేవిరెడ్డి రామకోటిరెడ్డి, కుర్రి శ్రీనివాసరెడ్డి, చిలకల గురవారెడ్డి, బొజ్జ అంజిబాబు, నాగుల అంజి, వజ్రాల మల్లయ్య, చపారపు అజంతారెడ్డి, నక్కా వెంకటేశ్వర్లు, మన్యరెడ్డి, రామయ్య, యలమంద, ఏకుల సంజీవరెడ్డి, గట్ల బ్రహ్మారెడ్డి, గ్రామ వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ భూములను పరిశీలించిన అధికారులు



విజయపురిసౌత్, అక్టోబరు 21 ప్రభాతవార్త: నాగార్జునసాగర్‌లో నూతన ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు మాచర్ల మండలంలోని నాగులవరం, పశువేముల గ్రామాల పరిధిలో ప్రతిపాదించిన భూములను ఎయిర్‌పోర్ట్ ప్లానర్స్ అండ్ డిజైన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విక్రమ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ వద్ద స్థలం సాంకేతిక లక్షణాలు, గాలి దిశలు, ప్రతిపాదించిన భూమి స్వభావం, భూగర్భ జలాల స్థితి, విద్యుత్తు సరఫరా, రోడ్ల దూరం, హైవే దూరం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మార్వో కిరణ్‌కుమార్, సర్వేయర్లు కేవై రాజు, కసిన్యానాయక్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం: సీఐ భాస్కర్



గురజాల, అక్టోబరు 21 ప్రభాతవార్తః స్మైల్ ఫౌండేషన్ సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని సీఐ ఆవుల భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీపాతపాటమ్మ దేవాలయంలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన అన్నదానంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి సేవలు ఎంతో అభినందనీయమన్నారు. పట్టణానికి చెందిన కటికల నాగేశ్వరరావు కుమారుడు కార్తీక్ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత శివనాగు, ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ఈశ్వరయ్యకు విప్లవాభినందన

సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక కావడం పట్ల సిపిఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి వళ్ళెం లక్ష్మీచెన్నకేశవరావు, ఏఐటియూసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.ఆర్.మస్తాన్, ఈసిరెడ్డి అజిరెడ్డిలు, సీనియర్ నాయకులు నరిశేటి వేణుగోపాల్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపా కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

సత్తెనపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, అంకితభావంతో పని చేస్తానని వైకాపా నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షునిగా నియమితులైన న్యాయవాది ఎం.ఏడుకొండలు అన్నారు. సోమవారం వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఇటీవల ఉత్తర్వులు వెలువడిన సందర్భంగా ఏడుకొండలు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా బిసి సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజారపు శివ నాగేశ్వరరావు, న్యాయవాదులు కాశిమాల మార్కు, గఉంటూరు మాణిక్యరావు, తెనాలి నవజ్యోతిబాబు, బాదినేడి శ్రీనివాసరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# యర్రబాలెం అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ లో పెద్దలతో దీపావళి సంబరాలు

మంగళగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త: యర్రబాలెం ఓ ఓల్డ్ ఏజ్ హోమ్ లో పెద్దలతో మాజీ ఆప్కో చైర్మన్, జనసేన నాయకులు గంజి చిరంజీవి జనసేన నియోజకవర్గ నాయకులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలోదీపావళి సంబరాలు జరుపుకున్నారు. దీపావళి నీ పురస్కరించుకొని ఎర్రబాలెం లోని అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధాశ్రమంలో కాజా టోల్ ప్లాజా దగ్గర ఎస్కేసీవీ ఫౌండేషన్ ఆమోదిని ఆశ్రమంలో 58, బాలికలకు స్వీట్స్ క్రాకర్స్ పంపిణీ చేసి పిల్లలు, పెద్దలతో కలిసి దీపావళి సంబరాలు చేసిన జనసేన నాయకులు, ఆప్కో మాజీ చైర్మన్, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, జనసేన సీనియర్ నాయకులు కంకణాల శంకర్ , చెన్నం వీరాంజనేయులు, బోనం రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి ప్రజలందరికీ ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందాలను వెలుగును పంచే పండుగ దీపావళి, పెద్దలతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దీపావళి సందర్భంగా చెడు పోయి అందరికీ మంచి జరగాలని కోరుకున్నారు... అలాగే కంకణాల శంకర్ మాట్లాడుతూ ముందుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు నాయకులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగను ఘనంగా పిల్లల ఆశ్రమము లో జరుపుకుంటన్న దూకు చాలా ఆనందంగా ఉంది అలాగే ఇంత గొప్ప ఆలోచన చిరంజీవికి రావడం బాలికలకు సహాయం చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నాఅన్నారు.విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పర్వదినము మనందరి జీవితాల్లో ఆనందాలు, వెలుగులు నింపాలని ఆయన కోరారు.



# తెనాలి ఇరిగేషన్ ఇఇకి సత్కారం



కొల్లూరు, అక్టోబరు 21 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని ఇరిగేషన్ కార్యాలయంలో మంగళవారం ఏఈ రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై తెనాలి ఇఇ సుధాకర్ పాల్గొని రైతులతో చర్చించారు. తొలుత సాగునీటి సంఘ సభ్యులు కుర్ర సత్యనారాయణ స్వాగత ఉపన్యాసం చేశారు. అనంతరం ఇఇ సుధాకర్‌ని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొల్లూరు మండలం సాగునీటి సంఘ అధ్యక్షులు యలవర్తి కోటేశ్వరరావు, కాసరనేని మోహన్, మల్లంపాటి హరి, నిమ్మగడ్డ లీలయ్య, ఏఈ రవి, డిఇ దీన్‌దయాల్, కుర్ర సత్యనారాయణ, ఇరిగేషన్ సిబ్బంది, రతులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై చర్యలు:మున్సిపల్ కమిషనర్



తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 21 (ప్రభాతవార్త): పట్టణంలో అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి పురపాలక సంఘం సిద్ధమవుతుందని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తెలియజేశారు. తనిఖీలు నిర్వహించటానికి 47 బృందాల సహాయంతో పట్టణంలో నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని అనధికార నిర్మాణాలను సర్వే చేసి విధి విధానాలను అధికారులకు తెలియజేశారు. ఈ తనిఖీలు మంగళ బుధవారాల్లో కొనసాగుతాయన్నారు.గడువు ముగిసిన ఇంకా అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోని వారిపై తగినచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్డిఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మధుసూదనరావు,టౌన్ ప్లానింగ్ విభాగం ఆర్డి మధు కుమార్,పట్టణ ప్లానింగ్ అధికారులు శివన్నారాయణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: డిఎస్పి జనార్దన్ రావు

తెనాలి టౌన్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చెంచుపేటలో గల దివంగత చదలవాడ ఉమేష్ చంద్ర (ఐపీఎస్) విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో డిఎస్పి బి. జనార్ధన్ రావు,తో పాటు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో కలిసి ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి జనార్ధన్ రావు మాట్లాడుతూ,విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు ప్రాణత్యాగాలు చేశారని,వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని,ముందుకు సాగాలన్నారు.అలాగే విధి నిర్వహణలో తన ప్రాణాలు కోల్పోయిన ఉమేష్ చంద్ర నిజాయితీ,ధైర్య సాహసాలకు మారుపేరని,విధి నిర్వహణలో సంఘవిద్రోహశక్తులకు సింహ స్వప్నముగా నిలిచారన్నారు. 33 ఏళ్లకే విధి నిర్వహణలో, మావోయిస్టుల తుపాకీ గుళ్ళకు బలైన ఉమేష్ చంద్ర ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పోలీసులు, ప్రజలకు రక్షణగా నిలుస్తున్నారన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అమరవీరులకు నివాళులర్పించిన జిఆర్పి సిబ్బంది



తెనాలి టౌన్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త): తెనాలి రైల్వే స్టేషన్ వద్ద జిఆర్పి సిబ్బంది అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా అమరవీరులకు నివాళులర్పించి,వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్సై వెంకటాద్రి సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటాద్రి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పోలీసులు ప్రజలకు రక్షణగా నిలుస్తున్నారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజారక్షణలో మరింతగా ముందుకు సాగాలన్నారు.

# పిల్లల వివాదంలో దాడి చేసిన గంజాయి బ్యాచ్

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 21 (ప్రభాతవార్త): చిన్నపిల్లల మధ్య తలెత్తిన వివాదంలో,బీరు బాటిల్లు కర్రలతో రెచ్చిపోయిన గంజాయిబ్యాచ్ ఉదంతమిది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో ఆదివారం కొంతమంది చిన్న పిల్లలు ఆటలాడుకునే క్రమంలో వివాదం తలెత్తగా, వారికి సర్ది చెప్పి పంపించిన షేక్ రెహమాన్,గౌసియా దంపతులపై సోమవారం రాత్రి కొంతమంది గంజాయి మత్తులో వచ్చి దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో రెహమాన్ పై గంజాయి మత్తులో ఉన్న యువకులు,తలపై బీరు బాటిళ్లతో దాడిచేసి కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడిన రెహమాన్ ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.ఇటీవల పట్టణంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పర్యటించి,శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. గంజాయిబ్యాచ్ ని, రౌడీయిజాన్ని పట్టణంలో పూర్తిగా రూపుమాపాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించిన నేపథ్యంలో, తిరిగి మళ్ళీ గంజాయిబ్యాచ్ ఆగడాలు అంతేలేకుండా పోతుండటం,వీరిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని,పట్టణ ప్రజలు అభిప్రాయపడ్డారు.



# చిరు వ్యాపారాలు చేసుకోండి..ఆర్థికంగా అభివృద్ధి చెందండి -ప్రాజెక్టు డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి



కొల్లిపర,అక్టోబర్ 21 (ప్రభాతవార్త): ప్రతి కాంపోనెంట్ వారీగా తీసుకున్న రుణాలను వారి జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవాలని,మునగాకు పెంపకం,కోళ్లు పెంపకం, పెరటి కోళ్ళు పెంపకం ,చిన్న చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రాజెక్టు డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మహిళాశక్తి భవనంలో యూనిట్లను,గ్రామ సమైక్య ప్రతినిధులతో ఏపిడి కిరణ్‌కుమార్,ఐబి/ఎస్ఐబి.ఎం. బి.శివ ప్రసాదరెడ్డి,డిపిఎం డిఎస్ఐటి కోటేశ్వరరావు,బ్యాంకు లింకేజ్ డిపిఎం కేశవకుమార్,స్త్రీనిధి ఏపిఎం హర్షవర్ధన్‌తో కలిసి విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 2026 మార్చి 8 న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.దీనిలో భాగంగా కొల్లిపర మండలంలో డిఆర్‌డిఏ ద్వారా 400 మంది మహిళా వేత్తలను తయారు చేయాలన్నారు.ఏపిడి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ స్త్రీనిధి,సామాజిక పెట్టుబడి నిధి,ఉన్నతి,బ్యాంకు లింకేజీల ద్వారా ఈ నిధులు మహిళలకు అందుబాటులో ఉంచామని చెబుతూ పిడి,డిఆర్‌డిఏ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి,ఎపిఎం సీత,సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ప్రోత్సాహక ధర కల్పించాలి: ములకా శివసాంబిరెడ్డి



కొల్లిపర,అక్టోబర్ 21 (ప్రభాతవార్త): కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మాదిరి ఆంధ్రప్రదేశ్ కూడా పాడి రైతులకు లీటరుకు రూ.8 నుండి రూ.10 ల వరకు ప్రోత్సాహక ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం రైతు సంఘ నాయకులు బ్రహ్మేశ్వరరావు తో కలసి కుందవరం,అత్తోట యాదవపాలెం,సిరిపురం గ్రామాల్లో పాల రైతులను కలసి అక్టోబరు 25 వ తేదిన ఆంధ్రప్రదేశ్ పాల రైతుల సంఘం జిల్లా మహాసభకు రావాల్సిందిగా కోరుతూ మంగళవారం కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ పశువుల దాణాతో పాటు ఎండు..పచ్చి గడ్డి,తౌడు,దాణా,పశువుల మందుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని చెప్పారు.ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు తెనాలి నన్నపనేని సీతారామయ్య నరసయ్యమ్మ కళ్యాణ మండపంలో జరిగే పాల రైతుల ప్రథమ జిల్లా మహాసభకు రావాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో అత్తోట గ్రామ సర్పంచ్ దేశబోయిన నాగమల్లేశ్వరరావు,తుమ్మలపల్లి నాగరాజు,డి.గోపయ్య, టి.పాములు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## పర్యాటకులకు స్నేహపూర్వకమైన వాతావరణంలో బీచ్ లు ఉండేలా అభివృద్ధి చేయాలి

బాపట్ల,అక్టోబర్21,ప్రభాతవార్త: పర్యాటకులకు స్నేహపూర్వకమైన వాతావరణంలో బీచ్ లు ఉండేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే అంశంపై సంబంధితశాఖల అధికారుల వీక్షణ సమావేశంలో మేథో మథనం కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి చాలా కీలకమైనదిగా ఉందన్నారు. ఆరు మండలాలలో సముద్ర తీర ప్రాంతం ఉందనిఆయన తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలైన 17 పంచాయతీలలో బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది పంచాయతీ పరిధిలో తొమ్మిది బీచ్ లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని ఆదేశించారు. ఆ మేరకు సదరు పంచాయతీ సమావేశాలలో తీర్మానం చేయాలన్నారు. బీచ్ లు కొనసాగే పంచాయతీలలో ఆర్థిక వనరులు పెరగడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బీచ్ లను అపరిశుభ్రం చేస్తే జరిమానాలు విధించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే జరిమానా, దుకాణాల వద్ద చెత్త వేసినా, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలన్నారు. రిసార్ట్స్ వద్ద వేడుకలు జరిగితే పరిశుభ్రత బాధ్యత వారిదేనన్నారు. ఏదైనా కార్యక్రమాలు రిసార్ట్స్ వెలుపల నిర్వహిస్తే నామమాత్రం రుసుము చెల్లించే విధానం ప్రవేశపెట్టాలన్నారు. దుకాణాలకు, వాహనాల పార్కింగ్ కు ధరలు నిర్ణయిస్తూ పంచాయతీలలో తీర్మానం చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వసూలు చేసే నగదును బీచ్ ల పరిశుభ్రతకు వినియోగించాలన్నారు. చేసిన తీర్మానాలు పక్కాగా అమలు చేయడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఉండాలన్నారు. ప్రతిరోజు బీచ్ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బీచ్ రహదారిలో అధికంగా చెత్త కుండీలు ఏర్పాటు చేయాని కలెక్టర్ తెలిపారు. బీచ్ లు పరిశుభ్రంగా ఉంచుకుంటే పర్యాటకులు సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. ఆహ్లాద వాతావరణంలో బీచ్ లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంలో బీచ్ లు ఉండేలా పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతివారం బీచ్లను సందర్శిస్తామన్నారు. పర్యాటకులు సందర్శించే ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటే ఉపేక్షించేది లేదని, వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో ఆ ప్రాంతాలలలో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డి ఎల్ డి వో లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.



## యువతలో నైపుణ్యాల అభివృద్ధి కొరకు ప్రత్యేక శిక్షణలు

బాపట్ల, అక్టోబర్21, ప్రభాతవార్త: యువతలో నైపుణ్యాల అభివృద్ధి కొరకు ప్రత్యేక శిక్షణలు బాపట్లలో నిరంతరం కొనసాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం మేరకు నాణ్యత ప్రమాణాలతో శిక్షణలు నిర్వహించాలన్నారు.. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరంతరం జిల్లాలో 720 మందికి శిక్షణలు ఇవ్వాలన్నారు. డి ఆర్ డి ఏ అనుబంధంగా సి డాప్ శిక్షణలు యువతకు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సంకల్ప బడ్జెట్ నిర్వహణ అవసరం మేరకు ప్రణాళికతో వినియోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన మాదిరిగా పక్కాగా శిక్షణలు నిర్వహించాలన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమం సమర్థంగా నిర్వహించాలన్నారు. అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజారావు, డి ఆర్ డి ఎ పి డి లవన్న, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఆదర్శ యోజన కింద గుర్తించిన గ్రామాలను అభివృద్ధి చేయాలని

బాపట్ల,అక్టోబర్21,ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఆదర్శ యోజన కింద గుర్తించిన గ్రామాలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లపై సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలు అధికంగా ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆ మేరకు 18 మండలాలలో 59 గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఒక్కొక్క గ్రామానికి కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షల నిధులను కేటాయించిందన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సూక్ష్మ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ఎండిఓ ల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆ నిధులను జాగ్రత్తగా వినియోగించాలన్నారు. నేటికి మొదలు కాని పనులను వేగంగా ప్రారంభించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ యోజన కింద మంజూరు చేసిన పనులను 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన స్వామిత్వ సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు.బాపట్ల, పర్చూరు మండలాలలో 2,318 గృహాలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. నిర్దిష్టమైన గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రణాళికతో పనిచేస్తే లక్ష్యాలు చేరుకోగలమన్నారు. చెత్త సంపద కేంద్రాల విషయంలోనూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కౌసల్యం వర్క్ ఫర్ హోమ్ బయోమెట్రిక్ నవీకరణ వేగంగా చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాజా దిబోరా, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం

మంగళగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త: మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం వద్ద శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అంగ ఉపేంద్ర వర్మ హాజరయ్యారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తో పాటు అంగ ఉపేంద్ర వర్మ అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర వర్మ మాట్లాడుతూ మంగళగిరి పానకాల స్వామి ఆలయ మెట్ల మార్గంలో సాగే ఈ అన్నదాన కార్యక్రమం శివుని ఆశీస్సులతో భక్తుల సహకారంతో ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూనే ఉందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున 3000 మందికి అన్న ప్రసాదం అందజేస్తున్న ఈ సేవ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ట్రస్ట్ సభ్యులు భక్తులు దాతలు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు విశేషమైనవని ఇంత పెద్ద స్థాయిలో భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఆధ్యాత్మికతకు, మానవత విలువలకు ప్రతీ అని ట్రస్ట్ చైర్మన్, సభ్యులను, ఉపేంద్ర వర్మ అభినందించారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత 30 నెలలుగా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. "భక్తుల సేవే పరమార్థం. ఆకలితో వచ్చే వారు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు ఆనందాన్నిస్తుంది" అని సాంబశివరావు పేర్కొన్నారు. యనమల నరసింహారావు, కర్నాటి సత్యనారాయణ, ఎన్ ప్రసాదు, దుంపల సొమ్ములు, కర్నాటి సత్యనారాయణ, దుంపల సోములు, పుప్పాల కోటేశ్వరరావు, అన్నపురెడ్డి రామకృష్ణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, వీర రాఘవులు, భోజనపల్లి తాండవ, కగ్గా శ్రీనివాసరావు, పందేటి శ్రీనివాసరావు, ఆలూరి ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాధిక తదితరులు పాల్గొన్నారు.



## అహమ్మద్‌ఖాను పరామర్శించిన ఎమ్మెల్యే



పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షుడు పఠాన్ అహ మ్మద్‌ఖాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యశాలలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకమార్ అహమ్మద్‌ఖాన్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొన్నారు. ప్రస్తుతం అహమ్మద్‌ఖాన్‌కు కాలికి బలమైన గాయం అవడంతో విశ్రాంతి తీసుకొంటున్నారు. ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ తెలిపారు. ధూళిపాళ్ళ వెంట ముస్లీం మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ అధ్యక్షుడు ఆరె వరప్రసాద్ తదితరులున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ



కొల్లిపర,అక్టోబరు 21 ప్రభాతవార్త: సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు.మంగళవారం మండలంలోని అత్తోట సచివాలయాన్ని ఆమె తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే సహించేది లేదు



పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: వివిధ సమస్యలతో తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల పట్ల సిబ్బంది అమర్యాదగా ప్రవర్తిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంవత్సరం క్రితం జరిగిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చి అర్జీలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు ఎన్ని..? వాటిలో ఎన్ని పరిష్కరించారు...? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి..? ఎన్నింటిని పరిష్కరించలేకపోయారు..? పరిష్కరించలేకపోవడానికి గల కారణాలను ప్రతి వీఆర్వోను అడిగి తెలుసుకొన్నారు. కొంత మంది వీఆర్వోలు వారి ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించబోమన్నారు. వీఆర్వోలు, సిబ్బంది సక్రమంగా పనిచేసేవిధంగా చూడాల్సిన బాధ్యత తహశీల్దార్‌దేనని చెప్పారు. తప్పు చేసినా, సమస్యల పరిష్కారంలో అలసత్వం వ్యవహరించినా సహించవద్దని తహశీల్దార్‌కు చెప్పారు. ఇప్పటి వరకు రీ సర్వే ఎన్ని గ్రామాల్లో జరిగింది...? ప్రస్తుతం ఎన్ని గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రారంభించారు...? వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో వీఆర్వోలు, విలేజి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పక్కాగా సర్వే నిర్వహించాలన్నారు. కూటమి ప్రభుత్వం రీ సర్వేని పక్కాగా నిర్వహించేందుకు కృషి చేస్తుందన్నారు. కింది స్థాయి సిబ్బంది సక్రమంగా పనిచేయకపోతే రీ సర్వే చేసినా ప్రయోజనం ఉండదన్నారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రీ సర్వే నిర్వహిస్తుందన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. 22ఎలో ఉన్నటువంటి రైతుల భూముల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీపీరోడ్డు, సాంబశివనగర్ కాలనీలో ఉన్న ఈనాం, దేవాదాయ భూములను, వాటి సమస్యల గురించి తగు సూచనలు చేశారు. ములుకుదురు గ్రామంలోని నివాస స్థలాల గురించి చర్చించారు.ప్రభుత్వం సహకారంతో సొంత ఇంటిని నిర్మాణం చేసుకోవడానికి అర్జీలను సమర్పించిన లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికెట్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. మరీ ముఖ్యంగా వీఆర్వోలపైనే అనేక పిర్యాదుల వస్తున్నాయన్నారు. వీఆర్వోలు సక్రమంగా పనిచేయకుండా పదే పదే తిప్పించుకొంటున్నారనే విమర్శలున్నాయన్నారు. వీఆర్వోలపై ఇక మీదట ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సహించేది లేదన్నారు. సమావేశంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, పట్టణ సర్వేయర్ శ్రీనివాసరాజు, ఎఎస్ఓ నల్లాని ప్రసాద్, నాయకులు బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజిల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి



నండూరు(పొన్నూరు), అక్టోబరు 21,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నీ వర్గాల పేద విద్యార్థులకు సంబంధించిన మెడికల్ కాలేజీలు, వైద్యశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు శ్రీకారం చుట్టిందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విధానాన్ని అడ్డుకోవాలని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో జరిగిన కోటి సంతకాల కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి 17మెడికల్ కళాశాలలన తీసుకొచ్చి కొన్నిటిని నిర్మాణం చేసి అందుబాటులోకి తెస్తే, కూటమి ప్రభుత్వం మిగిలిన కళాశాలలను నిర్మాణం చేయాల్సి ఉండగా, ఆ పని చేయకుండా ప్రభుత్వ వైద్య కళాశాలలను, వైద్యశాలలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తూ నిర్ణయించడాన్ని వైకాపా పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు పెన్నిధి-ముఖ్యమంత్రి సహాయనిధి

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: పేదలకు పెన్నిధి-ముఖ్యమంత్రి సహాయనిధి అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకునేందుకు స్తోమత లేకపోయినట్లయితే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొంటే అక్కడి నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 13మంది లబ్దిదారులకు రూ.6,68,547 చెక్కులను పంపిణీ చేశారు. చేబ్రోలు మండలం, శలపాడు గ్రామానికి చెందిన సుద్దపల్లి మోషేకి రూ.50,250, వడ్లమూడి గ్రామానికి చెందిన షేక్ సుబాని రూ.60,447, పఠాన్ మునీ న్నర రూ.30,028, వేజండ్ల గ్రామానికి చెందిన గవిని నాగరాణికి రూ90వేలు, నారాకోడూరు గ్రామానికి చెందిన కాటా బాల లక్ష్మీ శ్రీనివాస్ రూ.41,621, వెలగా వెంకటేశ్వరరావు మృతి చెందిన కారణంగా నందినికి రూ.63,420, జాలాది రాంబాబుకు రూ.40,350, గొడవర్రు గ్రామానికి చెందిన మానుకొండ శివకుమారికి రూ.70వేలు, చేబ్రోలు గ్రామానికి చెందిన పొదిలి వెంకట నరసయ్య రూ.10,739, ఉమ్మనేని వెంకట నాంచారయ్యకు రూ.30వేలు, షేక్ కాలేషా వలికి రూ.1,06,442, మంచాల గ్రామానికి చెందిన పోగుల లక్ష్మీ తులసీకి రూ.20వేలు, తోట్లపాలెం గ్రామానికి చెందిన పర్చూరు హనీఫ్‌ఖాన్‌కు రూ.55,250అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మైలా వెంకటరామరాజు, బుడ్డా బీరయ్య, తదితరులున్నారు.



# వక్తృత్వ పోటీలో మాచవరం విద్యార్థినికి ద్వితీయస్థానం



పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: ఈ నెల 11వ తేదీన గుంటూరులో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జరిగిన వక్తృత్వ పోటీలో మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని జె.బేబీ సుప్రియ ద్వితీయస్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమూబ్ బాషా తెలిపారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ద్వితీయస్థానాన్ని పొంది జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీల్లో కూడా రాణించాలని ప్రధానోపాధ్యాయుడు సూచించారు. ద్వితీయస్థానాన్ని సాధించిన విద్యార్థినిని గైడ్ టీచర్ పి.శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం:నరేంద్రకుమార్

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: రైతుల ప్రయోజనం కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో సబ్సిడీపై రైతులకు తైవాన్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ధూళిపాళ్ళ మాట్లాడుతూ ఈ ప్రాంతం వ్యవసాయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. హార్టికల్చర్ వారి సహాయంతో సుమారు 40మందికి తైవాన్ స్ప్రేయర్లను అందజేశారు. తైవాన్ స్ప్రేయర్ ధర రూ.24,500కాగా రూ.8వేల నుంచి రూ.10వేల వరకు సబ్సిడీ రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఏపి అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయబాబు, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు, పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, చేబ్రోలు పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, సొసైటీ ఛైర్మన్ సొపాటి వెంకట్రావు, నీటి సంఘాల అధ్యక్షుడు గణిపిశెట్టి రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు సజ్జా బ్రహ్మయ్య, బొద్దులూరి వెంకటేశ్వరరావు, కుర్రా శివ, బ్రహ్మం, చందు ఢిల్లీబాబు, మల్లంపాటి రామకోటేశ్వరరావు, లబ్దిదారులు, రైతులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని విరమించుకోవాలి: చింతలపూడి మురళీకృష్ణ

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కాలింత సునీల్‌కుమార్, షేక్ షరీప్, సుఖవాసి సురేష్, షేక్ అలీషా, రుద్రపాటి నాగేశ్వరరావు, కాలింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సు ఢీ కొని వృద్ధురాలు మృతి

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: గుర్తు తెలియని వృద్ధురాలు దుర్మరణం పాలైంది. స్థానిక ఆర్టీసి డిపోలోకి బస్సు ఎక్కేందుకు ఈ వృద్ధురాలు వెళుతుండగా వెనుకనుంచి వచ్చిన ఆర్టీసి బస్సు ఈమెను ఢీ కొట్టింది. ఆ వృద్ధురాలు అక్కడిక్కడే మరణించింది. మంగళవారం సాయంత్రం వృద్ధురాలు(70) సమోసాలు అమ్ముకొని తిరిగి వెళుతుండగా ఆర్టీసి డిపో ఇన్‌సైడ్ గేటు వద్ద ఉండగా పొన్నూరు డిపోకు చెందిన బస్సు వెనుకనుంచి ఒక్కసారిగా ఢీ కొట్టడంతో ఆమె ప్రాణాలు అనంతవాయువులో కలిసిపోయాయి. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ వృద్ధురాలికి ఈ సరిస్థితి సంభవించినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో తెలియజేశారు. ఈమె ఎక్కడి నుంచి వచ్చి వ్యాపారం చేసుకొంటుందో తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ తెలియజేశారు.



# తెర




## దీపావళి సందర్భంగా ప్రభాస్ హనుకాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్



రెబెల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్, టిసిరీస్ ప్రజెంట్స్ పాన్ ఇండియాప్రాజెక్ట్ ప్రభాస్ హను కాన్సెప్ట్‌పోస్టర్‌దీపావళి సందర్భంగా రిలీజ్, డిక్రిప్షన్ అక్టోబర్ 22న ప్రారంభం వరుస బ్లాక్‌బస్టర్‌లైన సలార్, కల్కి 2898 ఎడిచిత్రాలతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న రెబెల్‌స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడిదర్శకత్వంలో బిగ్గెస్ట్ పాన్‌ఇండియా వెంచర్‌లో నటిస్తున్నారు.

ప్రఖ్యాతపాన్ ఇండియా నిర్మాణసంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిన్తున్నారు. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్ సమర్పిస్తున్నారు. దీపావళి శుభ సందర్భంగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్ విడుదలైంది. మ్యాసీవ్ రైఫిల్స్ ఒకక్లస్టర్‌లో అమర్చబడి, కొన్ని యాంగిల్స్ నిటారుగా, కాల్పులు జరుపుతూ, యుద్ధవాతావరణాన్ని చూపించాయి.

ఒంటరి బెటాలియన్‌లాగా నిలబడిఉన్నప్రభాస్‌సిల్హౌట్ అదిరిపోయింది. అతను పద్మవ్యూహాన్ని జయించిన పార్ధుడు"అని పోస్టర్ పై రాసి వుండటం మహాభారతంలోని అర్జునుడిని పొయెటిక్ గా ప్రజెంట్ చేస్తోంది. ఈ హైస్టేక్స్ వార్ డ్రామాలో ప్రభాస్‌తోపాటు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ లాంటి వెటరన్ యాక్టర్స్ పవర్ ఫుల్ పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇమాన్వి మహిళా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్ ఫస్ట్ కొలాబరేషన్. ఈ త్రయం పరిశ్రమ అంతటా మ్యాసీవ్ బజ్‌ను సృష్టిస్తుంది. ఆసక్తిని మరింత పెంచుతూ చిత్రబృందం అనే లైన్‌తో ఓ పెద్ద అప్‌డేట్ రాబోతోందని ఎక్సయిట్ చేసింది. అంటే, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు కంటే ఒక రోజు ముందే ఒక సిగ్నిఫికెంట్ రివీల్ ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్‌చటర్జీ నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. ప్రొడక్షన్‌డిజైన్‌అనిల్‌విలాస్ జాధవ్ చేపట్టగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ ఈ ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. అద్భుతమైన విజన్, అత్యుత్తమ టెక్నికల్ టీం, ప్రముఖ నిర్మాణ సంస్థల మద్దతు, ఇంతకుముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో నటిస్తున్న స్టార్ హీరో ప్రభాస్,, ఇవన్నీ కలగలిపి సినిమా థియేటర్లలో బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌గా నిలవబోతోంది. తారాగణం: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ .సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హను రాఘవపూడి బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్.

## దీపావళి స్పెషల్ పోస్టర్ 'మన శంకర వరప్రసాద్ రావు గారు'

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతికి బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. దీపావళి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. చిరంజీవి అద్భుతమైన యంగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. లైట్ గ్రీన్ హూడ్ జాకెట్, వైట్ టీషర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో స్టైలిష్‌గా అదరగొట్టారు. మెగాస్టార్ చిరంజీవి తన సిగ్నేచర్ స్మైల్‌తో బ్లాక్ మోంటెన్ బైసికిల్‌పై సవారీ చేస్తూ కనిపించడం ఆకట్టుకుంది. స్టైలిష్ గ్లాసెస్, ట్రిమ్ చేసిన గడ్డం ఆయన లుక్‌కు మరింత యూత్‌ఫుల్ ఫీల్ ఇచ్చాయి. పోస్టర్ మొత్తం ఎనర్జీ, ఫెస్టివ్ వైబ్స్‌తో నిండిపోయింది. చిరంజీవి పక్కనే ఇద్దరు స్కూల్ పిల్లలు కూడా తమ సైకిళ్లపై సవారీ చేస్తూ కనిపించటం పోస్టర్‌కి మరింత ఫ్యామిలీ ఫ్రెండ్లీ టచ్‌ను జోడించింది. ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ఇప్పటికే సూపర్ హిట్‌గా దూసుకెళ్తోంది. రికార్డ్ వ్యూస్ సాధించిన ఈ మెలోడియస్ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫార్మ్స్‌లో ట్రెండింగ్‌లోనే ఉంది. చిరంజీవి గ్రేస్, స్వాగ్‌ను అద్భుతంగా చూపించిన ఈ పాట విడుదలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆదినారాయణ సహరచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్.



## ఓజీపై రూమర్స్‌కు చెక్ పెట్టిన సుజీత్



పవర్‌స్టార్‌పవన్‌కళ్యాణ్ నటించిన రీసెంట్ బ్లాక్‌బస్టర్ చిత్రం ఓజీ ఇటీవల రిలీజ్ అయి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది .దర్శకుడు సుజీత్ ఈ సినిమాను ప్యూర్ మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిం చిన తీరు ప్రేక్షక ులనుమెప్పి ంచింది. ఇకపవన్ కళ్యాణ్ నిఅభి మానులు ఎలా అయితే చూడా లని కోరుకున్నారో, సుజీత్ అలా చూపెట్టడంతో ఈ సినిమాకు అభిమానులు పట్టం కట్టారు. బాక్సాఫీస్ దగ్గర ర్యాంపేజ్ చూపెట్టిన ఓజీ, ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమాపై సోషల్ మీడియాలో పలు రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రా నిర్మాత, డైరెక్టర్‌కుమధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయనే వార్తు సినీ సర్కిల్స్‌లో రుగా చక్కర్లు కొట్టాయి. అయితే, ఈ పుకార్లకు దర్శకుడు సుజీత్ తాజాగా చెక్ పెట్టాడు. ఆయన ఓఓపెన్‌లెటర్‌తో ఈరూమర్స్‌కు ఫుల్‌స్టాప్‌పెట్టాడు. ఓజీ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర యూనిట్ అందరూ తీవ్రంగా కష్టపడ్డామని.. తనకు అండదండగా నిలిచిన నిర్మాతలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని.. సినిమాను పూర్తి చేసేందుకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అంటూ ఆయన లెటర్ రాశారు. దీంతో ఓజీ చుట్టూ వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది .

## అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'



రికార్డుబ్రేకర్ సినిమాలైన్‌జవాన్, బిగిల్, మెర్సల్‌తో ప్రసిద్ధి చెందిన బ్లాక్‌బస్టర్ దర్శకుడు అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'తోపేలుడుప్రకటనలలోతనమొదటి డెబ్యూని చేస్తున్నాడు. ఇదిఒకఅతి పెద్దప్రకటన క్యాంపెయిన్. చింగ్స్ మాస్కాట్, సెన్సేషనల్ రాణ్వీర్ సింగ్‌తో ఇప్పుడు సూపర్‌స్టార్లు శ్రీలీల, బాబీ డియోలు చేరారు. ఈ భారీ చిత్రం అట్లీ శైలిలో, ఎన్నడూ చూడని విజువల్ ఎఫెక్ట్స్, థ్రిల్లింగ్ యాక్షన్‌తో వస్తోంది. అద్భుతమైన క్రూ ఏకం అయి స్పెక్టాకిల్‌ను సృష్టించారు. దర్శకుడు అట్లీ మాట్లాడుతూ, నాకు ప్రేమే రహస్య పదార్థం. చింగ్స్ భారతదేశం ఇంతవరకు చూడనిది చూడాలని కోరుకుంది. అందుకే నేను నా మొదటి ప్రకటనకు అవును అని చెప్పాను. రాణ్వీర్ ఉన్మాదం, బాబీసర్ మ్యాజిక్, శ్రీలీల తాజాతనం మేము ఇదంతా చాలా హృదయపూర్వకంగా చేసాము. ఇప్పుడు ప్రేక్షకులు దానిని చూడాలి. కొత్తచింగ్స్ దేశి చైనీస్ ప్రకటన నిజంగానే ప్రకటన సినిమా మధ్య ఉన్న రేఖను తుడిచిపెట్టింది. ఇది 8నిమిషాల గూస్‌బంప్ అనుభవం, డ్రామా, కామెడీ, యాక్షన్, సంగీతం, మసాలాతో నిండినది. ఈ ప్రకటన శ్రీలీలతో గ్లామర్ కోటీను పెంచి, లార్డ్ బాబీతో వేడిని పెంచింది! యానిమల్, దిబాడ్స్ ఆఫ్‌బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ కమ్‌బ్యాక్‌ల తర్వాత, బాబీ డీఓల్ తన స్వాగ్‌ను మళ్లీ చింగ్స్ యూనివర్స్‌కు తీసుకువచ్చాడు. టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ అధ్యక్షురాలుదీపికాభాన్ మాట్లాడు తూ, చింగ్స్‌లోప్రతి ప్రాజెక్ట్ ఒక బ్లాక్‌బస్టర్ అయిఉండాలని మేము ఎల్లప్పుడూ నమ్ముతునా న్నము. బోల్డ్, ఫ్లేవర్‌ఫుల్‌గా రాణ్వీర్‌చింగ్‌యాక్షన్‌లో తిరిగివచ్చాడు. ఉత్తేజం అందరిసమయంలో అత్యధికం .ఐదు చిత్రాల తర్వాత, అతనిఎనర్జీ ఇంకా ఇంటిపై కప్పును ఊపేస్తోంది. ఇదిమాఅతిపెద్ద, అతిబోల్డ్ దేశిచైనీస్ ప్రాజెక్ట్. మసాలా, డ్రామా, ప్యూర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పేలుతోంది. ఇదిఖచ్చితంగా అగ్‌లగాదే!ఈ చిత్రంలో శంకర్‌ఏహాన్‌లాయ్‌కంపోజ్‌చేసినఐకానిక్ ఆంథెమ్ మైనేమ్ ఇజ్‌రాణ్వీర్ చింగ్ సౌండ్‌ట్రాక్‌కూడా ఉంది. అరిజిత్‌సింగ్‌వాయిసెస్, లెజెండరీగుల్జార్ సాహెబ్ లిరిక్స్, ఇప్పుడుసాయి అభ్యంకర్ రీవర్షన్‌తో, ఇప్పటికే ప్రతిచోటాఎయిర్‌వేవ్స్‌లో తాకుతోంది. నిజమైన అర్థంలో, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ఏజెంట్ చింగ్ దాడి అగ్‌లగాదే చేయడానికి సిద్ధంగా ఉంది.

## 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ




నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా విలేజ్ బ్యాక్ డ్రాప్‌లోరూపొందుతున్న రియలిస్టిక్ ఎమోషనల "డ్రామా'రోలు గుంటసూరి'ఫస్ట్ లుక్‌పోస్టర్‌ను ప్రముఖ నటుడు నటకిరీటి రాజేంద్రప్రసాద్ ఘనంగా ఆవిష్కరి ంచారు. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన..లిపిహీరో హీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్‌క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు సైలెంట్‌గా వచ్చి పెద్ద సంచలనం సృష్టిస్తాయి. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా హృదయాన్ని తాకే సబ్జెక్ట్‌ని చాలా అద్భుతంగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెస్ చేసింది. సినిమా కూడా అలాగే అద్భుతంగా ఉండబోతోందనే నమ్మకం ఉంది, చిత్రయూనిట్‌కు అభినందనలు" అని అన్నారు. దర్శకుడు అనిల్ కుమార్‌పల్లా మాట్లాడుతూ, మా సినిమా ఫస్ట్ లుక్‌నుఆవిష్కరించిన నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన అభినందనలు మాకు మరింత నమ్మకం, ఉత్సాహం ఇచ్చాయి. అదేఉత్సాహంతోసినిమాను మరింతాఅద్భుతంగా చిత్రించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. నిర్మాత సౌమ్యచాందినిపల్లా మాట్లాడుతూ, 'రోలుగుంటసూరి'ఒక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైన ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. మా టీమ్‌లో ప్రతి ఒక్కరు అద్భుతంగా తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ సినిమా తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయేలా అవుతుందనే నమ్మకం మాకు ఉంది, అని తెలిపారు. ఇలాంటి సినిమాలు గ్రామీణ జీవన శైలిని, భావోద్వేగాలను నిజ జీవితానికి దగ్గరగా చూపిస్తాయని యూనిట్ సభ్యులు తెలిపారు. రోలుగుంట సూరిప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానంసంపాదిస్తుందనేనమ్మకం వ్యక్తం చేశారు. సాంకేతిక విభాగం: నటీనటులు: నాగార్జున పల్లా , ఆధ్యారెడ్డి, భావన నీలిపి, బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, ఆయుషా, జ్యోతి, మహర్షి రమణ, ముకుందం శ్రీనునిర్మాత: సౌమ్య చాందిని పల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: ఊరికూటి తాతారావు, పల్లా సత్యనారాయణ, దర్శకుడు: అనిల్ కుమార్ పల్లా, సంగీతం: సుభాష్ ఆనంద్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: సందీప్ చక్రవర్తి. ఎడిటింగ్: ఆవుల వెంకటేష్ కథ, డైలాగ్స్: మహ్మద్ సాయి ఫైట్స్: వాసు ఆర్ట్ డైరెక్టర్: రమేష్ కోడైరెక్టర్: సుభాష్ రెడ్డి పబ్లిసిటీ డిజైన్: ఇమేజ్ 7 అడ్వర్టైజింగ్‌పీఆర్వో: దయ్యాల అశోక్ ,కడలి రాంబాబు.

## 'కాగితం పడవలు' బ్యూటిఫుల్ గ్లింప్స్ రిలీజ్



ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ కాగితం పడవలు. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ గి. ళి. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ హార్ట్ టచ్చింగ్ గా ఉంది. డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్ ని తెలియజేస్తున్నాయి. తీరంలో ఓ జంట ప్రేమగా మాట్లాడుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా వున్నాయి. గ్లింప్స్ చాలా క్యూరియాసిటీ పెంచింది. దర్శకుడు ఎంజీఆర్ తుకారాం లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమోతోంది. ఈ చిత్రానికి .నౌఫల్ రాజామ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి జానా డీవోపీగా పని చేస్తున్నారు జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రచన దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాంనిర్మాతలు: కీర్తన నరేష్, ,ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప సంగీతం : తి.ళీ.నౌఫల్ రాజాడీవోపీ: రుద్రసాయిఎడిటర్: జెస్విన్ ప్రభు కాస్ట్యూమ్స్: కిరణ్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందుసాహిత్యం: రెహమాన్‌పీఆర్వో: తేజస్వి సజ్జా.


## చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ రెడ్డి 'బైకర్ రగ్డ్' ఫస్ట్‌లుక్



చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ రెడ్డి, గీజు క్రియేషన్స్ 'బైకర్' రగ్డ్ స్పోర్టీ ఫస్ట్ లుక్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వచిత్రంశర్వా36లో మోటార్ సైకిల్ రేసర్ పాత్రను పోషిస్తున్నారు. అభిలాష్‌రెడ్డి దర్శకత్వం లో గీజుక్రియేషన్స్ ప్రతిష్టాత్మకబ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యే దశలోఉంది. దీపావళి సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకి 'బైకర్' అనే పర్ఫెక్ట్ టైటిల్‌ను లాక్‌చేశారు, ఇదిసినిమా నేపథ్యాన్ని సూచిస్తుంది. శర్వా ఇంటెన్స్ బైకర్ డ్రెస్ లో స్పోర్ట్స్ బైక్‌పై కనిపించడం అదిరిపోయింది. తనలుక్‌సినిమా యాక్షన్‌ప్యాక్డ్ పల్స్ ప్రజెంట్ చేస్తోంది. బోల్డ్ రెడ్ టైటిల్ లోగో ఆకట్టుకుంది. 1990, 2000ల బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రం, రేసింగ్ డ్రీమ్స్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాగా ఉండబోతుంది. శర్వాసరసన మాళవిక నాయర్ కథానాయికగా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జె యువరాజ్ సినిమాటోగ్రఫీని, జిబ్రాన్ సంగీతం సమకూరుస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటింగ్, రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్‌నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ఎపన్నీర్‌సెల్వం ఆర్ట్‌డైరెక్టర్. బైకర్‌యాక్షన్, ఎమోషన్, నోస్టాల్జియాతోకూడిన గ్రిప్పింగ్ రైడ్‌గా ఉంటుంది. తారాగణం:చార్మింగ్‌స్టార్‌శర్వా, మాళవికనాయర్, బ్రహ్మాజీ, అతుల్‌కులకర్ణి ,సాంకేతిక బృందం:రచన, దర్శకత్వం: అభిలాష్ రెడ్డి, నిర్మాతలు: వంశీప్రమోద్‌సమర్పణ: విక్రమ్‌బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: జిబ్రాన్‌డిఓపి: జె యువరాజ్ ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్‌ఎడిటర్: అనిల్ కుమార్ పిఆర్ట్ డైరెక్టర్: ఎపనీర్ సెల్వం, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

## ఆకట్టుకుంటున్న 'అనగనగ ఒక రోజు'




సంక్రాంతికి వినోదాల విందుని హామీ ఇస్తున్న ప్రొమోత్వరలో 'అనగనగా ఒక రాజు' మొదటి గీతం విడుదల తనదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉంది. నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అప్రయత్నమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు కట్టిపడేసింది. ఈ దీపావళి ప్రోమో వినోదాల విందులా ఉంది. నవీన్ పొలిశెట్టి శైలి హాస్యాన్ని ప్రేక్షకులు ఎందుకు అంతలా ఇష్టపడతారో ఈ ప్రోమో మరోసారి గుర్తుచేసింది. రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని ఒక నవ్వుల అల్లరి, వినోదాల విందు, ..అసలైన పండుగ సినిమా.. అని పిలుస్తున్నారు. హాస్యం, తాజాదనంతో నిండి, ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. నవీన్ పోలిశెట్టితో కలిసి ఆమె సరికొత్త వినోదాన్ని పంచనున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి, జె యువరాజ్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న .అనగనగా ఒక రాజు.పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా 'అనగనగ ఒక రాజు' చిత్రాన్ని నిలిపింది. సరదాల పండుగ మొదలవుతుంది. దీపావళి ప్రోమో ఆకట్టుకుంది. మొదటి గీతం రాబోతుంది. ..అనగనగా ఒక రాజు ఈ సంక్రాంతిని గుర్తుండిపోయేలా చేయడానికి సిద్ధమవుతోంది. చిత్రం: అనగనగా ఒక రాజు తారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ఛాయాగ్రహణం: జె. యువరాజ్, సంగీతం: మిక్కీ జె. మేయర్ దర్శకత్వం: మారి నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సమర్పణ: శ్రీకర స్టూడియోస్‌పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్ .

## రష్మికమందన్న, రవీంద్రపుల్లె డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'మైసా'

రష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా ఫిల్మ్ నేషనల్ క్రష్‌రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న మైసా అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తోరాబోతున్నారు. ఈచిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దీపావళి సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. రష్మిక ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. త్వరలో గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హైఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్‌మ్యూజిక్ అందిస్తున్నారు. సూర్య రెట్రోసినిమాకిపని చేసిన శ్రేయాస్‌పికృష్ణ డీవోపీగా పనిచేస్తున్నారు. యాక్షన్ నికల్కి2898 ఏ డీఫేమ్ ఆండీ లాంగ్ డిజైన్ చేస్తున్నారు. తారాగణం: రష్మిక మందన్న సాంకేతిక నిబ్బంది: రచన, దర్శకత్వం: రవీంద్ర పుల్లె నిర్మాతలు:అన్‌ఫార్ములా ఫిల్మ్స్, మ్యూజిక్:జేక్స్ బిజోయ్‌డీవోపీ: శ్రేయాస్ పి కృష్ణస్టంట్స్: ఆండీ లాంగ్‌డిఓపి: వంశీశేఖర్ డిజిటల్:హాస్టాగ్ మీడియా



22-10Pg5 BZ 9 VJA_22-10Pg5 BZ.qxd 10/21/2025 11:48 PM Page 1



# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి ..

## దేశప్రజలకు ప్రధాని మోడీ లేఖ!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే ఇందుకు ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జిఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.



# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

## - బీహార్ సిఎం నితీశ్‌కుమార్ హామీ

**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లో మళ్లీ ఎన్‌డియే విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మంగళవారం ముజఫర్‌పూర్ జిల్లాలోని మినాపూర్‌లో ఎన్నికల బహిరంగ సభలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. 50 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మొత్తంగా వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాల కల్పిస్తామని నితీశ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇరవై ఏళ్లుగా తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశాం. విద్య నుంచి శాంతిభద్రతల వరకు ఎంతో చేశాం. తాము అందరికోసం పనిచేశాం. ఇప్పుడు ఆ ఆటవిక పాలన నుంచి పూర్తిగా స్వేచ్ఛగా బయటపడ్డాం. రాష్ట్రంలో ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణం నెలకొంది. ఇది తమ ప్రభుత్వం ఘనత అని చెప్పుకొచ్చారు. లాలూప్రసాద్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ఏమీ చేయలేదని, దాణా కుంభకోణంలో చార్జిషీట్ ఆయన పదవి నుంచి తప్పుకునేలా చేసినప్పుడు భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిని చేశారని విమర్శలు గుపినపంచారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రారంభించి ఇటీవల ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కోటి మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేశామని వివరించారు.

### మహాకూటమిలో కుదరని సీట్ల సర్దుబాటు

**- స్నేహపూర్వక పోటీ పేరుతో బరిలోకి**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మహాఘట్ బంధన్‌లో సీట్ల సర్దుబాటు కుదరలేదు. ఎవరికి వారు అన్నట్లు ఆయా పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్లు వేయించారు. దీంతో కూటమిలోని పార్టీల మధ్యే పోటీ నెలకొంది. దాదాపు 20 స్థానాల్లో స్నేహపూర్వక పోటీ చేస్తున్నట్లు ఇటు ఆర్‌జెడి, అటు కాంగ్రెస్ ప్రకటించాయి. ఇక సీట్ల సర్దుబాటుకు సంబంధించి అధికారిక ప్రకటన ప్రకారం, ఆర్‌జెడి 143 స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 61, సిపిఐఎంఎల్ 20, విఐపి 15, సిపిఐ 6, సిపిఐ(ఎం) 4 స్థానాల్లో బరిలో నిలిచాయి. ఐదు స్థానాల్లో ఆర్‌జెడి స్నేహపూర్వక పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 12 సీట్లలో, వామపక్ష పార్టీలు కూడా ఫ్రెండ్లీ కాంటెస్ట్ చేస్తున్నాయి. విఐపి కూడా ఏడు నియోజక వర్గాలలో కాంగ్రెస్, ఆర్‌జెడి అభ్యర్థులతో స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌ల మధ్య భేదాభిప్రాయాలతోనే ఈ సమస్య నెలకొందని ఆయా పార్టీల నేతలు పెదవి విరుస్తున్నారు. స్నేహపూర్వక పోటీతో ప్రత్యర్థి ఎన్‌డియే కూటమికి లబ్ధి చేకూరుతుందని కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బరిలో నుంచి జెఎంఎం నిష్క్రమణ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ప్రకటించింది. మహాఘట్ బంధన్ మిత్రపక్షాలు ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు సంకీర్ణ ధర్మాన్ని నిలబెట్టడంలో విఫలమయ్యాయని జెఎంఎం సీనియర్ నాయకుడు సుదీప్ కుమార్ సోను ఆరోపించారు. కూటమిలోని పార్టీలను సంప్రదించ కుండా సీట్ల సర్దుబాటు చేశారని దుయ్యబట్టారు. అందుకే పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వివరించారు. అయితే, ఏ కూటమికి జెఎంఎం మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఆర్‌జెడిలతో కూడిన బీహార్‌లోని మహాఘట్ బంధన్ నుండి విడిపోయి, ఆరు స్థానాల్లో పోటీ చేస్తుందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య శనివారం ప్రకటన చేసిన రెండు రోజులకే ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.

**అలా నామినేషన్.. ఇలా అరెస్ట్**

రోహ్‌తాస్ జిల్లా ససారాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి సతేంద్ర సాహ్ నామినేషన్ దాఖలు చేశాడు. ఇలా ఇవో కార్యాలయం నుంచి బయటికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. సాహ్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున జార్ఖండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోహ్‌తాస్ జిల్లా ఎస్పీ కథనం ప్రకారం...

"ససారాం స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సోమవారం సంబంధిత సర్కిల్ అధికారి కార్యాలయానికి సతేంద్ర సాహ్ చేరుకున్నాడు. అతనిపై పెండింగ్‌లో ఉన్న ఒక ఎన్‌బిడబ్ల్యూను అమలు చేయడానికి జార్ఖండ్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అతను తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అనుమతించారు. తదనంతరం అతడిని అరెస్టు చేసి జార్ఖండ్‌కు తీసుకెళ్లారు" అని వివరించారు.

# హద్దుమీరితే హమాస్‌కు తీవ్రపరిణామాలు తప్పవు

## కాల్పుల విరమణపై ట్రంప్ మరోసారి హెచ్చరిక



**వాషింగ్టన్, అక్టోబరు 21:** గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో హద్దులు దాటితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఒప్పం దాన్ని ఉల్లంఘిస్తే హమాస్‌ను తుడిచిపెట్టేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో వైట్‌హౌస్‌లో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండు వారాల క్రితం అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం పలుమార్లు ప్రమాదంలో పడింది. మృతదేహాల అప్పగింతలో హమాస్ జాప్యం చేస్తోందని, దాడులకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపి స్తున్న నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. హమాస్‌తో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు మంచిగా, ప్రశాంతంగా ఉంటారని అను కుంటున్నాం. అలా జరగకపోతే, అవసరమైతే వారిని తుడిచిపెట్టేస్తాం. ఈ విషయం వాళ్లకూ తెలుసని ట్రంప్ తెలిపారు. ప్రత్యర్థులను బహిరంగంగా ఉరితీయడం వంటి చర్యలను వెంటనే ఆపాలని కూడా ఆయన హమాస్‌ను హెచ్చరించారు. అయితే, ఈ విషయంలో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకోదని ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అవసరమైతే గాజాలో శాంతి స్థాపన కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయని ఆయన తెలిపారు. నేను కోరితే ఇజ్రాయెల్ రెండు నిమిషాల్లో రంగంలోకి దిగుతుంది. కానీ ప్రస్తుతానికి మేం వారికి ఒక అవకాశం ఇస్తున్నాం. వారు హింసను ఆపకపోతే త్వర లోనే కఠిన చర్యలు తప్పవని ఆయన వ్యాఖ్యా నించారు. మరోవైపు తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని హమాస్ చర్చల ప్రతినిధి ఖలీల్ అల్‌హయా తెలిపారు. మృతదేహాలను వెలికితీయడం చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని ఆయన ఈజిప్టు మీడియాకు వివరించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో అమె రికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరారు. ఆయన ప్రధాని నెతన్యాహుతో సమావేశం కానున్నారు. అంతకుముందే ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ కూడా నెతన్యాహుతో భేటీ అయి, తాజా పరిణా మాలపై చర్చించారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి

## - శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ




**టోక్యో, అక్టోబరు 21:** జపాన్ రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ దేశ ప్రధానమంత్రిగా ఓ మహిళ బాధ్యతలు చేపట్టారు. జపాన్ ఐరన్ లేడీగా పేరుగాంచిన సనాయే తకైచిని దేశ ప్రధానిగా పార్లమెంట్ దిగువ సభ మంగళవారం ఎన్నుకుంది. 64 ఏళ్ల సంప్రదాయవాద నాయకురాలు, చైనాపై బహిరంగ విమర్శలకు ప్రసిద్ధి. 465 స్థానాలున్న దిగువ సభలో తకైచికి 237 ఓట్లు లభించాయని, తద్వారా ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారని దిగువ సభ సిబ్బంది తెలిపారు. ఎగువ సభ ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. జపాన్ ప్రధానమంత్రిగా సనాయే తకైచి ఎన్నికై నట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాజీనామా చేసిన షిగెరు ఇషిబా స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తకైచికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో సిఎం వదులుకున్న సీటుకు ముగ్గురు 'ఆగా'ల పోటీ!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్‌లోని బద్గాం నియోజకవర్గం ప్రముఖంగా వార్తల్లో నిలుస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ స్థానాన్ని ఖాళీచేయడం ఒక కారణమైతే ఇక్కడి నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున ముగ్గురు 'ఆగా'లు పోటీపడుతుండటం మరొకటి. ఈ ముగ్గురూ రాజకీయంగా శక్తిమంతమైన షియా వర్గానికి చెందినవారే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. జమ్మూకశ్మీర్‌లో గత ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గాందర్‌బల్, బద్గాం స్థానాల నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల విజయం సాధించారు. ఈ క్రమంలోనే సిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన బద్గాం సీటును వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి ఆగా సయ్యద్ మహమూద్ బరిలో దిగారు. ఎన్సీ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతున్నారు. అయితే ఈ పార్టీ నుంచి బద్గాం స్థానంలో గతంలో వరుసగా మూడు సార్లు విజయం సాధించి, ఇప్పుడు ఎంపిగా ఉన్న ఆగా సయ్యర్ రుహుల్లా మెహదీ మాత్రం తమ పార్టీ ప్రచారానికి నిరాకరించడం గమనార్హం. జమ్మూకశ్మీర్ మాజీ సిఎం మెహబూబా ముఫ్తీకి చెందిన పిడిపి నుంచి యువనేత ఆగా సయ్యద్ ముంతజీర్ మెహదీ పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచారంలో సిఎం ఒమర్ అబ్దుల్లాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారీ మెజారిటీతో గెలిస్తే ఇక్కడే ఉంటానని చెప్పి బద్గాం ప్రజలను ఆయన మోసం చేశారని ఆరోపిస్తున్నారు. కలుషిత జలాలు, ఆరోగ్యం, రోడ్ల సమస్యలను లేవనెత్తుతున్నారు. మహమూద్, ముంతజీర్‌లు వరుసకు తాతామనవళ్లు కావడం గమనార్హం. అయితే రాజకీయాలు రాజకీయాలేనని, తాము వేర్వేరు పార్టీలకు చెందిన నేతలమని మహమూద్ స్పష్టం చేశారు. బిజెపి తరఫున ఆగా సయ్యద్ మొహ్సిన్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్సీ, పిడిపిలు బద్గాం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తున్నారు.

# బంగీజంప్‌కోసం బ్రిటన్‌నుంచి వచ్చిన మహిళ సాహసం



**రిషీకేశ్, అక్టోబరు 21:** ఎనభైమూడేళ్ల వృద్ధురాలు చేసిన సాహసం ఇప్పుడు సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎలాంటి భయం లేకుండా, ఎంతో ఉత్సాహంగా ఆమె ఇండియాలోనే అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడం అందరిలో స్ఫూర్తిని నింపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 83 ఏళ్ల మహిళ రిషికేశ్‌లోని శివపురిలో ఉన్న భారతదేశపు అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడానికి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చారు. ఈ సాహసానికి సంబంధించిన వీడియోను హిమాలయన్ బంగీ అనే సంస్థ తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. బంగీ జంప్ థ్రిల్ అనుభవించడం కోసమే 83 ఏళ్ల మహిళ యూకే నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఆమె జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం కావచ్చని వారు ఆ పోస్టుకు వ్యాఖ్యను జోడించారు. వైరల్ అయిన వీడియోలో, ఈ వృద్ధురాలు జంప్ చేయడానికి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్లాట్‌ఫామ్ పై నుంచి దూకే సమయంలో ఆమెలో ఏమాత్రం భయం కనపడలేదు. పక్షిలా గాల్లో తేలుతూ, స్వేచ్ఛగా చేతులు కదిలిస్తూ ఆమె ఈ సాహసాన్ని పూర్తి చేశారు. నెటిజన్లు ఆమె ధైర్యాన్నిప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# దళిత యువకుడిపై అమానుషం

## బూట్లు నాకమని బలవంతం చేసిన అగ్రవర్ణాలవారు

**హమీర్‌పూర్(యూపి), అక్టోబరు 21:** కుల వివక్షకు సంబంధించిన అమానవీయ ఘటన ఒకటిఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది. హమీర్‌పూర్ జిల్లాలో ఒక దళిత యువకుడిపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అత్యంత పాశవికంగా దాడి చేసి, అతడితో బూట్లు నాకమని బలవంతం చేశారు. ఈ దాడిలో బాధితుడి చెయ్యి విరిగింది. అయితే, ఘటన జరిగి 12 రోజులైనా స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చివరికి జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవడంతో ఎట్టకేలకు ఎఫ్‌ఐఆర్ నమోదైంది. సిమ్నోడి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఉమేష్ బాబు వర్మ అక్టోబర్ 5న మార్కెట్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మార్గమధ్యలో అభయ్ సింగ్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి ఉమేష్‌ను అడ్డగించాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను చించివేయడంపై ఉన్న పాత గొడవను మనసులో పెట్టుకుని వారు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. నన్ను కులం పేరుతో తిడుతూ, వాళ్ల బూట్లు నాకమని బలవంతం చేశారు. ఆ తర్వాత నాపై దాడి చేసి చేయి విరగ్గొట్టారని బాధితుడు ఉమేష్ స్థానిక మీడియాకు తన ఆవేదనను వివరించాడు. దాడి తర్వాత న్యాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని వాపోయాడు. చాలాసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను, కానీ నా ఫిర్యాదును ఎవరూ స్వీకరించలేదని తెలిపాడు. స్థానిక పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఉమేష్ నేరుగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) డాక్టర్ దీక్షా శర్మను కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఆమె ఆదేశాలతో పోలీసులు 12 రోజుల ఆలస్యంగా అభయ్ సింగ్, మరో ఇద్దరిపై దాడి, దళితులపై అకృత్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఫిర్యాదును నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

### అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిపై ట్రంప్ అసహనం

**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సమక్షంలోనే, అమెరికాలో ఆ దేశ రాయబారిగా ఉన్న కెవిన్ రడ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు. నేను నిన్ను ఇష్టపడను. బహుశా ఎప్పటికీ ఇష్టపడకపోవచ్చని ఆయన ముఖం మీదే చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైట్‌హౌస్‌లో జలాంతర్గాముల ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ సమావేశమయ్యారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న సమయంలో, ఒక విలేకరి కెవిన్ రడ్‌ను ఉద్దేశించి ఒక ప్రశ్న అడిగారు. గతంలో రడ్ చేసిన విమర్శలపై మీరెలా భావిస్తున్నారని ట్రంప్‌ను ప్రశ్నించారు. ట్రంప్ స్పందిస్తూ, "ఆయనెక్కడ? ఇంకా మీ దగ్గరే పనిచేస్తున్నారా?" అని అల్బనీస్‌ను అడిగారు

# బాలీవుడ్ సీనియర్ కమెడియన్ అస్రానీ కన్నుమూత



ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు గోవర్ధన్ అస్రాని కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అస్రానిని నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అస్రాని మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహచరులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1941లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జన్మించిన అస్రాని ప్రారంభంలో ఆల్ ఇండియా రేడియోలో వాయిస్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. అదే సమయంలో తన విద్యను పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో 1962లో ముంబయికి వెళ్లారు. అక్కడ దర్శకులు కిశోర్ సాహు, హృషికేశ్ ముఖర్జీ సలహా మేరకు పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. 1966లో విడుదలైన"హమ్ కహా జా రహే హై సినిమాతో వెండితెరపై తొలి అడుగుపెట్టిన ఆయన, 1967లో వచ్చిన"హరే కాంచ్ కీ చూడియాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే షోలే" సినిమాలో ఆయన పోషించిన జైలర్ పాత్ర ఆయనకు విశేషమైన పేరు తెచ్చిపెట్టింది. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో అస్రాని 350కిపైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. హీరో హిందూస్థానీ,డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో కూడా ఆయన గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.

# చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

**- భారీగా బంగారం, వెండి స్వాధీనం**

**- 85 ఎటిఎం కార్డులు, 75 పాస్‌బుక్‌లు సీజ్**

**- ఇద్దరు అరెస్టు: సైబర్ క్రైమ్ డిఎస్పీ**



**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో ఓ చాయ్‌వాలా ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా, రూ.కోటికి పైగా నగదు, భారీగా బంగారు, వెండి ఆభరణాలు, డజన్ల కొద్దీ ఎటిఎం కార్డులు, పాస్‌బుక్‌లు బయటపడ్డాయి. సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ అవంతిక దిలీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... గోపాల్‌గంజ్‌లోని టీ విక్రేత ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్ నడుపుతున్నాడు. అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు చాయ్‌వాలా ఇంట్లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో రూ.1.05,49,850 నగదు, 344 గ్రాముల బంగారం, 1.75 కేజీల వెండి ఆభరణాలతోపాటు 85 ఎటిఎం కార్డులు, 75 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 28 చెక్‌బుక్‌లు, ఆధార్ కార్డులు, రెండు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక లగ్జరీ కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిషేక్ కుమార్ ఒకప్పుడు ఓ చిన్న టీ స్టాల్ నడిపేవాడు. తర్వాత సైబర్ క్రైమ్ రాకెట్‌లో చేరాడు. దుబాయ్‌కెళ్లి సైబర్ క్రైమ్‌కు సంబంధించి సమన్వయం చేస్తుండగా, సోదరుడు ఆదిత్యకుమార్‌ను ఇండియాలో లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. ప్రాథమిక దర్యాప్తులో ముఠా మోసపూరితంగా సంపాదించిన డబ్బును వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసి, తర్వాత దాన్ని నగదుగా మార్చిందని డిఎస్పీ అవంతిక దిలీప్‌కుమార్ వివరించారు. నెట్‌వర్క్ బీహార్ దాటి విస్త రించి ఉన్నట్లు గుర్తించామని, ఈ ముఠాలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇద్దరినీ అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.

# హెచ్ 1బి వీసా ఫీజులో ఊరట

## దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు మినహాయింపు!

**న్యూఢిల్లీ, అక్టోబర్:** అమెరికా ఉద్యోగం కోసం కలలు కనే వారికి ఊరట. హెచ్ 1 బి వీసా ఫీజు విషయంపై ఆ దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఈ ఫీజు చెల్లింపుల విషయంపై అమెరికా పౌరసత్వం, వలస సేవల సర్వీస్ కీలక ప్రకటన చేసింది. హెచ్1 బి వీసా కోసం పెంచిన లక్ష డాలర్ల ఫీజు దేశం బయటనుంచి వచ్చే దరఖాస్తులకు మాత్రమే వరిస్తుందని స్పష్టం చేసింది. యుఎస్‌సిఐఎస్ ప్రకటన ప్రకారం అమెరికాలో చదువుకుని, ఉద్యోగాల కోసం హెచ్1బి వీసాకు దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. అయితే బయట దేశాల నుంచి వచ్చే దరఖాస్తుదారులు మాత్రం ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీని ప్రకారం అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీయులు ముందుగా కొన్నేళ్లు అక్కడ చదవాల్సి ఉంటుంది. ఇక, సెప్టెంబర్ 21న హెచ్1బి వీసాపై ప్రకటన వెలువడిన తర్వాత దాఖలైన దఖాస్తులకు మాత్రమే ఇది వరిస్తుందని తెలిపింది. ఈ ఫీజు చెల్లింపులకు ఆన్‌లైన్ ప్రారంభించినట్లు వెల్లడించింది.


**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా**
**భారత ప్రభుత్వం**
**క్రీడా విభాగం**
**(యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ అధీనంలోని స్వతంత్ర సంస్థ)**
**(మానవ వనరుల విభాగం-II)**
**హెడ్ ఆఫీస్, గేట్ నం.10 (ఈస్ట్ గేట్)**
**జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం,**
**లోధీ రోడ్, న్యూఢిల్లీ-110003**
SAI

F.No.01-04001(01)/6/2021-HO- పర్సనల్ డివిజన్ తేదీ: 07.10.2025

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా SAI లక్ష్మీబాయ్ నేషనల్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కరియవట్టోమ్, తిరువనంతపురం కొరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉద్యోగానికి రెగ్యులర్ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) SAI లక్ష్మీబాయ్ నేషనల్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కరియవట్టోమ్ తిరువనంతపురం వద్ద అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉద్యోగానికి రెగ్యులర్ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అక్కడ 06 ఉద్యోగాలున్నాయి. (4-రిజర్వ్‌డ్‌కానివి, 1-ఒబిసి, 1 ఇడబ్ల్యుఎస్) అర్హులైన భారతీయపౌరులు స్వయం-ధృవీకరణ సర్టిఫికెట్‌లు/డాక్యుమెంట్స్ మరియు ఒక ప్యాస్‌పోర్ట్-సైజ్ ఫోటో గ్రాఫ్‌తో దాఖలు చేస్తూ ఆన్‌లైన్ మాత్రమే దాఖలు చేయవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తు విధానం 09.10.2025 (ఉ.10.00గం.)న ప్రారంభమై 08.11.2025 (సా.5.00గం.)న ముగించబడుతుంది. ఉద్యోగాల యొక్క సంఖ్య సూచనాప్రాయం మరియు వాస్తవ వర్క్‌లోడ్‌పై ప్రాతిపదికన నియామకాలు చేయబడుతాయి. UGC రెగ్యులేషన్స్, 2018 ప్రకారం అర్హతలు ఉంటాయి. SAI ఈ ప్రకటనను ఎటువంటి కారణం తెలుపనక్కర్లేకుండానే ఉపసంహరించుకొనే హక్కు రిజర్వ్ అయివున్నది. సవివర సమాచారం, అర్హతా ప్రమాణం, మరియు ఆన్‌లైన్ దరఖాస్తు కొరకు దయచేసిwww.sportsauthorityofindia.nic.in వీక్షించండి.

CBC 47103/12/0015/2526



**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా**
**భారత ప్రభుత్వం**
**క్రీడా విభాగం**
**(యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వశాఖ అధీనంలోని స్వతంత్ర సంస్థ)**
**(మానవ వనరుల విభాగం-II)**
**హెడ్ ఆఫీస్, జె.ఎన్ స్టేడియం కాంప్లెక్స్**
**గేట్ నం.10, లోధీరోడ్, CGO కాంప్లెక్**
**న్యూఢిల్లీ-110003**
SAI

F.No.01-04001(03)/12/2025-66 తేదీ: 30.09.2025

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నియామకం
- ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఉద్యోగాలు

ది స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ అధీనంలోని ఒక స్వతంత్ర సంస్థ, డైరక్టర్ యొక్క 08 ఉద్యోగాలకు పే-మేట్రిక్స్ లెవెల్-13ఎలో రూ.133100-216600 (పే బాండ్-4, రూ.37400-67000+ రూ.8900/- గ్రేడ్‌పే) డిప్యుటేషన్ ప్రాతిపదికపై న్యూఢిల్లీ దాని హెడ్ ఆఫీస్ వద్ద 3 సంవత్సరాల కాలానికి షార్ట్ - టెరమ్ కాంట్రాక్ట్ ప్రతిపాదిక కలిపి మరియు వివిధ ఫీల్డ్ యూనిట్‌లలోకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అర్హులైన ఆఫీసర్‌లు నిర్దేశిత నమూనాలో అవసరమైన డాక్యుమెంట్‌లతో సహా దరఖాస్తులను డైరక్టర్ (హ్యూమన్ రిసోర్సెస్ డివిజన్-I) రూమ్ నం. 210, SAI, JN స్టేడియం కాంప్లెక్స్, గేట్-10, లోధీ రోడ్, న్యూఢిల్లీ-110003కు దాఖలు చేయవచ్చును. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 30వ అక్టోబర్, 2025 (సా.5.00గం.) సవివర ప్రకటన, అర్హతా ప్రమాణం, ప్రొఫార్మా మరియు సూచనలు SAI వెబ్‌సైట్ (www.sportsauthorityofindia.nic.in) పై అందుబాటులో ఉన్నాయి.

CBC 47103/12/0014/2526

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో విద్యుత్ దీపాల కాంతి

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఓ డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుడతామన్నారు. కార్తీక మాసం 'సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వివరించారు. కార్తీక మాసం ఈ నెల 22నుంచి వచ్చే నెల 20 వరకు ఉంటుందని, ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపల చిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రోజూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. వచ్చే నెల 2న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 9న కార్తీక సోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.

## కేదార గౌరీ సామూహిక వ్రతానికి భక్తజనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి మంగళవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఉదయం నుంచి కుండపోత వర్షం కురుస్తున్నా మహిళా భక్తులు లెక్కచేయక తరలివచ్చారు. ఈ ఏడాది ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి డి.బాపిరెడ్డి దంపతులు దంపతులు హాజరయ్యారు. భక్తులు ఇబ్బంది పడకుండా గతానుభవం ఉన్న ఇఇ మురళీధర్‌రెడ్డి చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు. ఆలయ పౌరోహితులు, వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.
సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు ఆచరించి ఆలయ ఆవరణలో భక్తి భావాన్ని పునీతం చేసారు. వ్రతానికి సంబంధించి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వినిపించగా ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ పూజలు జరిపారు. ఏర్పాట్లును ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓలు మోహన్ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటస్వామి తదితరులు పర్యవేక్షించారు.

## నేటి నుంచి కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి (బుధవారం) స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన, దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరుగుతుందని ఆలయ ఇఓ తెలిపారు. నవంబర్ 5న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని చెప్పారు.

## కార్తీక మాసం దీపాల శోభ


ఇఓ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టా మన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు.

## 25న నాగుల చవితి

కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 25న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.


ఢిల్లీ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఇఓ

## గణనాధుని సేవలో ఢిల్లీ మంత్రి

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఢిల్లీ రాష్ట్ర హోం, విద్యాశాఖ మంత్రి అశిష్‌సూద్ మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఎఇఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు

విచారణ వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చేస్తాం

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన



విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: కందుకూరులో ఇటీవల హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ  ్మనాయుడు కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ  ్మ నాయుడు హత్యను సీఎం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయం అని వ్యాఖ్యానిం చారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలని అన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.

### రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల చొప్పున భూమి

లక్ష్మీ  ్మనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకు నేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితో పాటు దాడిలో గాయపడిన వారికి కూడా ప్రభుత్వం సాయం ప్రకటించింది. లక్ష్మీ  ్మనాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీ  ్మనాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని అన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షి  ంచేది లేదు

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి  ంచేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం

## బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం

విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్ధాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు.

### బాణాసంచా తయారీపై కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణాసంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు.. ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్ధాల కొనుగోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

## డిఏ పై ఇచ్చిన జీవోలు సవరించాలి

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి సందర్భంగా ఉద్యోగులకు డిఏ పెంపుదల చేస్తూ విడుదల చేసిన జీవోలను వెంటనే సవరణ చేయాలని టీచర్ల సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి కనీసం జీవో లలో ప్రస్తావించకపోవడం వల్ల కూడా సిపిఎస్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే జీవోలు సవరించి కొత్త జీవోలు విడుదల చేయాలని రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు కోరారు.



## ఘనంగా గణనాధుని గ్రామోత్సవం

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినంను పురస్కరించుకుని మంగళవారం గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కలి ్పంచారు. అలాగే అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూరు ్తలను వుంచి అలంకరించి ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో 23న గాజుల ఉత్సవం



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈనెల 23న గాజుల ఉత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు కొబ్బరి కాయలు కొట్టి ఏర్పాట్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైదిక కమిటీ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వేడుకగా దీపావళి

దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం దీపావళి వేడుకలు జరిగాయి ఇఓ, చైర్మన్, పాలక మండలి, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడకు చెందిన వేమూరి సురేష్ తమ కుటుంబంతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని మంగళవారం అందించారు. మరోదాత విజయవాడకు చెందిన అనిల్ గోవిందరాజు కుటుంబంతో కలిసి రూ.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.



## అగ్నికి ఇల్లు బుగ్గి

### 24 గ్రాముల బంగారం, రూ.50 వేలు నగదు ఆహుతి





కోవూరు (నెల్లూరు), అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపారాధన చేసి కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి ఓ మాతృమూర్తి బయలుదేరిన కాసేపటికే దీపం కారణంగా మంటలు వ్యాప్తి చెంది ఆ ఇల్లు పూర్తిగా దగ్ధమై రూ.50 వేలు నగదు, 24 గ్రాముల బంగారం పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన నెల్లూరు జిల్లా కోవూరు పంచాయతీ పరిధిలోని చీకిరేణి బావి వీధిలో మంగళవారం ఉదయం నెలకొంది. ఈ ప్రాంతానికి చెందిన వంగపాటి మాధవి కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్న ఒక్క కుమార్తెను వసతి గృహంలో పెట్టి చదివిస్తోంది. మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరింది. ఈ నేపథ్యంలో ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. వారంతా తమ ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను యుద్ధప్రాతిపదికన వెలుపలికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ లోగా చుట్టుపక్కల వారు మాధవికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో ఆమె గుండెలు బాదుకుంటూ సంఘటనా స్థలానికి చేరుకుని లబోదిబోమని కన్నీరు పెట్టుకుంది. భర్త లేకపోయినా కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ సమయంలో నిప్పు అంటుకుని తమ ఇల్లు పూర్తిగా దగ్ధమైందని మాధవి కన్నీటిపర్యంతమయ్యారు.


కుప్పం మండలం వెంకటేష్‌పురం వద్ద ప్రవహిస్తున్న పాలారు నది

## పాలారు నది పరవళ్లు

కుప్పం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఎగువన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో అక్కడి చెరువులు నిండి నీరు ప్రవహించడంతో దిగువన ఉన్న కుప్పం ప్రాంతంలోని పాలారు నదికి నీరు పుష్కలంగా చేరడంతో నది జలకళ సంతరించుకుంది. శాంతిపురంలోని చెక్‌డ్యామ్ నిండి నీరు పరవళ్ల తొక్కుతూ శివరాంపురం మీదుగా కుప్పం మండలంలోని వెంకటేష్‌పురం (పాలారు)కు చేరింది.అక్కడ నుంచి పెద్దవంక పాలారు చెక్‌డ్యామ్‌కు నీరు చేరాయి. ప్రస్తుతం ఈరెండు చెక్‌డ్యాములు నీటితో నిండి కనువిందు చేస్తున్నాయి. చెక్‌డ్యామ్‌ల్లో పూర్తి స్థాయిలో నీరుచేరడంతో సమీప ప్రాంతాల్లో పంటలు సాగుచేసే రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో సైతం పంటలకు నీరు పుష్కలంగా ఉంటుందని తద్వారా పంటలసాగుకు ఈదఫా ఇబ్బంది లేదని పేర్కొంటున్నారు. కాగా కర్ణాటకలోని నందిహిల్స్‌లో మొదలయ్యే ఈ పాలారు నది కర్ణాటకలో ప్రవహించిన అనంతరం ఆంధ్రలో వి.కోట, కుప్పం నియోజకవర్గాల్లో సుమారు 38కి.మీ.ల మేర ప్రవహిస్తుంది. అత్యధిక భాగం తమిళనాడులో ప్రవహిస్తుంది. కుప్పం అనంతరం పాలారు నది తమిళనాడులోని వేలూరు, చెన్నై నగరాల మీదుగా ప్రవహించి చివరకు బంగాళాఖాతంలో కలుస్తుంది.

## సీమాంధ్ర మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షి  ణ మధ్య రైల్వే సీమాంధ్ర మీదుగా ఈనెల 22న బుధవారం వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి హిసార్ వెళ్ళే నెంబర్ 07717 రైలు తిరుపతి నుంచి బుధవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి శనివారం మధ్యాహ్నం 02:05 గంటలకు హిసార్ చేరుకుంటుంది. విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 08547 రైలు సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి గురువారం ఉదయం 09:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. కడప నుంచి గుంతకల్లు వెళ్ళే నెంబర్ 07521 రైలు కడప నుంచి ఉదయం 07:45 గంటలకు బయలుదేరి గుంతకల్లుకు 11:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడపకు వెళ్ళే నెంబర్ 07522 రైలు మధ్యాహ్నం 01:30 గంటలకు గుంతకల్లు నుంచి బయలుదేరి సాయంత్రం 05:15 గంటలకు కడపకు చేరుకుంటుంది. యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్ళే నెంబర్ 06261 ఎక్స్ ప్రెస్ బుధవారం ఉదయం 07:00 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ముజఫర్ పూర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06262 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ముజఫర్ పూర్ నుంచి శుక్రవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి, శుక్రవారం ఉదయం 06:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు సర్వీసులు యలహంక, ధర్మవరం, అనంతపురం, డోన్, మహబూబ్ నగర్, కాచిగూడ, కాజీపేట్, రామగుండంతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన అన్ని స్టేషన్లలో నిలుస్తోంది.




## షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి అనకాపల్లి వెళ్ళే నెంబర్ 01477 రైలు ఈనెల 24 నుంచి నవంబర్ 28 వరకు శుక్రవారాల్లో షోలాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01478 రైలు ఈనెల 25 నుంచి నవంబర్ 29 వరకు శనివారాల్లో అనకాపల్లి నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలోని ముఖ్యమైన స్టేషన్‌లతో పాటు గుల్బర్గా, వాడి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి స్టేషన్లలో నిలుస్తాయి.


జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏపీ కార్టూనిస్టుల సంఘం అధ్యక్షుడు బాచి

## జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టులకు ప్రాధాన్యత

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: బెజవాడలో ముప్పయ్యేళ్లుగా ఎన్నో మహాసభలు జరిగాయి కానీ గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టుల్ని గుర్తించి, వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీధర బాచి(బాచి) అన్నారు. నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరాన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం బాచి మాట్లాడుతూ కలయికలు కరువైపోతున్న నేటి తరుణంలో నాలుగు రంగాలకు చెందిన సామాజిక సేవామూర్తులు ఒక్కచోట కలవడం, ఆత్మీయ కరచాలనం చేయడం అరుదైన అద్భుత సంగమం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కార్టూన్లపోటీ నిర్వహించడం, బహుమతులివ్వడం, ఆ కార్టూన్లన్నీ కలిపి ఒక ప్రత్యేక సంచికగా తేవడం తెలుగు కార్టూనిస్టులందరికీ ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్టూనిస్టులు ఏవిఎమ్, పద్మ, మురళీధర్ పాల్గొన్నారు.

# జగన్ డిఎన్ఎలోనే విధ్వంసం అనే విషం

విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: ఎపిని ఐదేళ్ళు పట్టి పీడించిన భూతం లేనందున రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి చేసుకున్నారని టిడిపి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వైకాపా ఎన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఆగదనే నమ్మకం ప్రజల్లో కనిపించిందని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైకాపా నేతల మాటల్లో కనిపిస్తోందన్నారు. 'ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినందునే వైకాపా 151 నుంచి 11కి పడిపోయింది. ఇంకా రప్పా రప్పా అని విర్రవీగితే వచ్చే ఎన్నికల్లో ఆ 11 కూడా రావు. వైకాపా నేతలు రాజకీయ పార్టీని కాకుండా ఒక దొంగల ముఠాను నడుపుతున్నారు. జగన్ కుట్రలను ప్రజలు గ్రహించి వైకాపాను 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్ళీ పైకి లేవకుండా చేశారు. వైకాపా, జగన్ డిఎన్ఎలోనే విధ్వంసం అనే విషం ఉంది. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం... వైద్యానికో, ఆపరేషన్‌కో నయమయ్యేది కాదు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా జ్రలే వైద్యులుగా మారి ఆ విషం మళ్ళీ రాష్ట్రానికి రాకుండా చూడాలి. గూగుల్ డేటా సెంటర్‌తో వైకాపా తేల పిల్లలు కూడా బాగుపడతారని తెలిసినా విషం చిమ్ముతున్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి దృష్టి మళ్ళించేందుకే నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్ర పన్నారు. అధికారం, డబ్బు కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరు. ఏపీ, అమరావతిపై విషం చిమ్మడం ఇకనైనా మానుకోకపోతే వైకాపాకు మళ్ళీ చావు దెబ్బ తప్పదు' అని యరపతినేని హెచ్చరించారు.

# నేరాలు తగ్గాయి

### పోలీసుల జోలికి వస్తే కాళ్లు విరగ్గొడతాం: ఏఎస్పీ రోహిత్



తాడిపత్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: విధుల్లో ఉన్న పోలీసుల జోలికి వచ్చినా, వారిని తాకినా అలాంటి వారి కాళ్లు విరగ్గొడతామని ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఘాటుగా స్పందించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. గత 9 నెలల్లో తాడిపత్రి పోలీసులు చూపిన సామర్థ్యాన్ని ప్రజల ముందు ఉంచాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తీవ్రమైన కేసుల విషయంలో 20 శాతం తగ్గించగలిగామని, గతేడాది 486 తీవ్రమైన నేరాల కేసులు నమోదైతే ఈ 9 నెలల్లో 402 తీవ్రమైన నేరాల కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. తాడిపత్రిలో ఇటీవల రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామని, ఇక్కడ ఎవరైనా రౌడీయిజం చేయాలనుకుంటే ఉపేక్షించేది లేదని, అశాంతి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు తమ తీరును మార్చుకోవాలని ఆయన పత్రికా ముఖంగా హెచ్చరించారు. బయటి నుంచి తాడిపత్రి పరిధిలోకి వచ్చి నేరాలకు పాల్పడతుంటే ఉపేక్షించేది లేదని, ఈ ఏడాది చాలా వరకు నేరశాతం తగ్గించగలిగామని ఆయన అన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు మీడియా, ప్రజల సహకారం చాలా అవసరమని ఆయన అన్నారు. రౌడీలు, రౌడీషీటర్లను నియంత్రించడానికి తాడిపత్రి పోలీసులు కట్టుబడి ఉన్నారని, వారిని, వారి అసాంఘిక పనులను ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

# టిడిపి వచ్చాకే తగ్గాయి

### ఏఎస్పీపై నిప్పులు చెరిగిన జెసి ప్రభాకర్‌రెడ్డి




తాడిపత్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: కొద్ది రోజులుగా జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్పీల మధ్య ఉన్న విబేధాలు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళవారం మరింత బహిర్గతమయ్యాయి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసన సభలో మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పోలీసు, సైనికుల సేవలను కొనియాడిన జేసీ ప్రభాకర్‌రెడ్డి ఉన్న ఫలంగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై విరుచుకు పడ్డారు. సోమవారం ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి విలేకరుల సమావేశంలో నేర నియంత్రణపై మాట్లాడిన తీరును ఖండిస్తూ జేసీ ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలో తానొచ్చాక నేరశాతం తగ్గిందని ఏఎస్పీ చెబుతున్నాడని, ఆయనొచ్చాక కాదు తెదేపా వచ్చాక నేరశాతం తగ్గిందని జేసీ తెలిపారు. గొడవ జరిగితే ఇంట్లో దాక్కుంటాడని, ఇలాంటి చెత్త ఏఎస్పీని ఎక్కడా చూడలేదని జేసీ ఘాటుగా వ్యాఖ్యానించారు. కానిస్టేబుల్, ఎస్సై, సీఐలు లేకపోతే బయటికి రాలేరని ఏఎస్పీని జేసీ విమర్శించారు. పెద్దవాళ్లను చూసి, ఎస్పీని చూసి ఊరుకున్నామని పేర్కొన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని దుయ్యబట్టారు. త్వరలో తాడిపత్రి ప్రజలతో సంతకాలు చేసి డీఐజీ, ఐజీలకు పంపుతామని జేసీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పని చేద్దాం



గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆకాశ్ కుమార్ జైశ్వాల్ పేర్కొన్నారు. రైల్వేలో నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం జోడించి సిసి కెమెరాల ఏర్పాటు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, సైబర్ సురక్ష, తదితరాలతో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ రోడ్డులోని పోలీసు అమరవీరుల స్థూపంవద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల గౌరవార్థం స్మృతి పరేడ్ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ సిఐలు, ఎస్ఐలు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్‌డిపి) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది.

**ఎన్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లోని కేంద్రాలు సిద్ధం**

ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పిపిపి విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పిపిపి విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

**ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు...**

"ఒక్కొక్క కేంద్రంలో 5 చొప్పున ఆధునిక రక్త శుద్ధి యంత్రాలు అందుబాటులోకొస్తాయి. ప్రతి కేంద్రానికి అనుబంధంగా ప్రత్యేకంగా ఆర్వోప్లాంటు ఉంటుంది. ఈ కొత్త కేంద్రాల ఏర్పాటువల్ల డయాలసిస్ కోసం కిడ్నీ (మూత్రపిండాలు) రోగాలతో బాధపడేవారు దూర ప్రాంతాలకు వ్యయప్రయాసలతో వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. సకాలంలో రక్త శుద్ధి జరగడంవల్ల వారికి ఆరోగ్య సమస్యలు కూడా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ప్రజాప్రతినిధులు, రోగుల విజ్ఞప్తి మేరకు పైన పేర్కొన్న ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు" మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా..**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పిపిపి విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 202425 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారు.

**పిఎంఎన్‌డిపి ద్వారా...**

ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్‌డిపి) ఆధ్వర్యంలో 59 డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా కూడా అధిక సంఖ్యలో రోగులకు 4,95,186 సార్లు డయాలసిస్ జరిగింది. ఈ కేంద్రాలు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీల్లో ఉన్నాయి. వైద్యుల సిఫారసు మేరకు రోగులకు సగటున నెలకు 6 నుంచి 8 సార్లు ఉచితంగా రక్తశుద్ధి చేస్తున్నారు. గడచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో డయాలసిస్ చేయించుకున్న కిడ్నీ రోగుల కోసం కూటమి ప్రభుత్వం రూ.164 కోట్లు వ్యయం చేసింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ.110 కోట్లు, ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రూ.54 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టింది.

# బిసి నేత రామ్మూర్తిగౌడ్‌కు ఎంపి ఆర్ కృష్ణయ్య పరామర్శ

**హైదరాబాద్ అక్టోబరు 21, ప్రభాతవార్త:** బీసీ ఉద్యమా నేత, బిసి సంక్షేమ సంఘం విద్యార్థి నేత అనంతుల రామ్మూర్తిగౌడ్‌ను బిసి జెఎసి చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పరా మర్శించారు. బిసి బంద్ సందర్భంగా పోలీసుల అరెస్టు అనంతరం అనారోగ్యానికి గురైన, ఆయన శిష్యుడిగా ఎదిగిన రామ్మూర్తిగౌడ్‌ను కృష్ణయ్య పరామర్శించి అరోగ్య సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్బంగా ఆయనకు బిసి రిజర్వే షన్లు, ఉద్యమ నేపథ్య వ్యూహాలను వివరించారు.



# అతి వేగానికి బాలుడు బలి

### గుండెలవిసేలా రోదించిన తండ్రి



జోయల్(ఫైల్)

**నార్సింగి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** కారు డ్రైవర్ అతి వేగానికి రెండేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగికి చెందిన నవీన్ కుమార్ తన రెండేళ్ల కుమారుడు జోయల్‌ను వెంట తీసుకెళ్లి దీపావళి షాపింగ్ చేసుకొని, తిరిగి వస్తుండగా మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వెనుక నుంచి కారు వీరి ద్విచక్ర వాహనంను ఢీకొంది. ఈ సంఘటనలో తండ్రి, కుమారుడు ఎగిరి కింద పడ్డారు. కుమారుడికి తీవ్ర రక్తస్రావం అవడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. కన్న కొడుకు తన చేతుల్లోనే కన్నుమూయడంతో ఆ తండ్రి హృదయం ముక్కలైంది. అప్పుడే నీకు నూరేళ్లు నిండాయా బిడ్డా అంటూ ఆ తండ్రి గుండెలు అవిసేలా రోధించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్‌గా గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.


# త్వరలో భారత్‌కు నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు త్వరలోనే భారత్ పర్యటనకు రానున్నారు. దీపావళి పురస్కరించుకుని భారత ప్రధాని మోడీకి, దేశ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. "దీపావళి పండుగ గొప్ప దేశానికి ఆశ, శాంతి, శ్రేయస్సు తీసుకురావాలి. ఇరు దేశాల మధ్య శాశ్వత స్నేహం కొనసాగాలి" అని ఆకాంక్షించారు. ఈ మేరకు నెతన్యాహు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'భారతదేశం అంతటా లక్షలాది మంది చీకటిపై విజయానికి గుర్తుగా దీపాలను వెలిగిస్తారని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు ప్రకాశింపజేయాలి. ఈ దీపాల పండుగ ప్రకాశవంతమైన రేపటిపై విశ్వాసం ఉంచడానికి మనందరికి స్ఫూర్తినివ్వాలి' అని పేర్కొంటూ నెతన్యాహు రాసుకొచ్చారు. ఇదే సందర్భంలో ఈ ఏడాది ఆఖరులో భారత పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ సోదరుడు నరేంద్రమోడీతో సమావేశం కావడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

# ట్రంప్- పుతిన్ భేటీ వాయిదా

ఉక్రెయిన్- రష్యా మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరావడం లేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో డొనాల్డ్ ట్రంప్ భేటీ కావాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ట్రంప్- పుతిన్ భేటీకి సంబంధించి వ్యవహారాలపై ఇరు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నిరవధికంగా వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో ట్రంప్ భేటీ వాయిదా పడినట్లు అమెరికా మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు.

# ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జైలుకు..



**పారిస్, అక్టోబరు 21:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ ఐదేళ్ల శిక్ష నిమిత్తం మంగళవారం జైలుకెళ్లాడు. తన ఎన్నికల ప్రచారానికి లిబియా నియంత గడాఫీ నుంచి అక్రమంగా నిధులు సమ కూర్చుకునేందుకు కుట్ర పన్నినందుకు సర్కోజికి ఆ దేశ న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. అందులో భాగంగానే మంగళవారం పారిస్‌లోని తన విల్లా నుండి తన భార్య కార్లా బ్రూని చేయి పట్టుకుని బయటకు రాగా, డజన్ల కొద్దీ పోలీసు అధికారుల భద్రత నడుమ మోంట్‌పర్నాస్సే జిల్లాలోని 19వ శతాబ్దపు జైలుకు వెళ్లారు. మరోవైపు జైలు శిక్ష విధింపుపై హైకోర్టులో అప్పీల్ చేశాడు. ఆ పిటిషన్‌పై ఇంకా విచారణ ప్రారంభం కాలేదని అతడి న్యాయవాది క్రిస్టోఫ్ ఇంగ్రెయిన్ తెలిపారు. సర్కోజి జైలు నుంచి త్వరలోనే నిర్దోషిగా విడుదలవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. 2007-2012 మధ్య కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిగా నికోలస్ సర్కోజీ కొనసాగిన విషయం తెలిసిందే.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు ఆర్డినెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు21:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్న వారు అనర్హులు అనే నిబంధనను ఎత్తివేసేందుకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గరిష్ట సంతానం నిబంధనను ఎత్తివేస్తూ ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21ను సవరించేందుకు అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి,ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ జారీ చేయటమే ప్రత్యామ్నాయం. ఈ మేరకు రెండు రోజుల్లో ఆర్డినెన్స్‌కు సంబంధించిన ఫైల్‌ను గవర్నర్‌కు పంపి ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఆర్డినెన్స్ ఆమోదం పొందితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న అనేక మంది ఆశావహులకు ఊరటగా మారనుంది.



# రియాజ్ ఎన్‌కౌంటర్

### నాలుగు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన రియాజ్

### పోలీసులపై దాడికి యత్నించడంతోనే ఎదురు కాల్పులు: డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన సిసి ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన నేర గాడు రియాజ్ (24) సోమవారం మధ్యాహ్నం పోలీసుఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఆదివారం సాయం త్రం రియాజ్‌ను అతి కష్టంలో పట్టుకున్న పోలీసులు ఈ క్రమంలో గాయపడ్డ ఆ నేరగాడికి వైద్యం చేయించేందుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాజ్ ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడగా అతని మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా రియాజ్‌కు వైద్యం చేస్తున్న క్రమంలో అతనికి ఎక్స్ రే తీస్తున్న సమ యంలో ఆసుపత్రిలో భద్రత నిమిత్తం వున్న ఏఆర్ గన్ మెన్ నుంచి తుపాకి లాక్కుని పోలీసులకు కాల్పులు జరిపి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరి పారు. ఈ కాల్పుల్లో రియాజ్ ఆసుప త్రిలో ఎక్స్ రే యూనిట్ వద్ద చనిపోయాడు.

రియాజ్ పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన విషయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పోలీసులు ధృవీకరించారు.కాగా రియాజ్ చనిపోయిన ప్రభుత్వ ఆసు పత్రిలోని ఎక్స్ రే యూనిట్‌ను కొన్ని గంటల పాటు పోలీసులు సీజ్ చేశారు. ఎన్‌కౌం టర్ జరిగిన స్థలాన్ని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో పాటు అదనను ఎస్పి బస్వారెడ్డి ఇతర అధికారులు సందర్శించారు. కాగా రియాజ్ ఎన్‌కౌంటర్‌పై డిజిపి శివధర్ రెడ్డి స్పందిస్తూ అతన్ని పట్టుకునేందుకు పోలీసులతో పాటు స్థానికులు తీవ్రంగా కష్టపడ్డారని తెలిపారు. ఈ క్రమంలో రియాజ్ తనను పట్టుకునేందుకు వచ్చిన ఆసిఫ్ అనే వ్యక్తిపై కత్తితో దాడిచేయగా అతను తీవ్రంగా గాయపడ్డారని, దీని తరువాత రియాజ్ ను పట్టుకున్నామని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో రియాజ్‌కు గాయాలు కాగా వాటికి వైద్యం చేయించేందుకు ఆసుపత్రిలో చేర్పించామని. ఆ సమయంలో ఆసుపత్రిలో అద్దాలు పగులగొట్టి రభస చేశాడని, భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ వద్ద తుపాకిని లాక్కుని కాల్పులకు యత్నించగా స హచర సిబ్బంది ఎదురు కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో రియాజ్ చనిపోయాడని ఆయన తెలిపారు. ఒకవేళ రియాజ్ తుపాకితో కాల్పులు జరిపివుంటే మరింత మంది మరణించి వుండేవారని ఆయన తెలిపారు.



రియాజ్ (ఫైల్)

**తెల్లవారుజామున రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం**

ఇదిలావుండగా పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నేరగాడు రియాజ్ మృతదేహానికి సోమవారం అర్థరాత్రి సమయంలో జిల్లా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో పట్టణంలోని స్మశానవాటికలో కుటుంబ సభ్యుల స మక్షంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా రియాజ్ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం సుమోటోగా విచారణకు స్వీకరించింది. రి యాజ్ ఎన్‌కౌంటర్‌పై మానవ హక్కుల వేదిక అం తకు ముందు హక్కుల సంఘంలో పిటిషన్ దాఖలు చేసి దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచార ణ చేయించాలని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేయాలని కోరింది. కాగా ఈ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం మ ంగళవారం సుమోటోగా విచారణకు స్వీకరించింది. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా దీనిపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మానవ హ క్కుల సంఘం ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన అన్ని వివరాలు, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఐఆర్ కాపీ నవంబ ర్ 24వ తేదీలోగా సమర్పించాలని పోలీసులను సంఘం ఆదేశించింది.

# కానిస్టేబుల్ ప్రమోద్‌పై రియాజ్ దాడి... ఎన్‌కౌంటర్ పరిణామాలు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నిజామాబాద్ పట్టణ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ దారుణ హత్య, ఈ హత్యకు కారకుడైన నేరగాడు రియాజ్ ఎన్‌కౌం టర్, ఆ తరువాత జరిగిన పరిణామాలు వరు సగా ఇలావున్నాయి

1. ఈ నెల 17వ తేదీ రాత్రి రియాజ్ అనే పాత నేరగాడిని సిసిఎస్ కానిస్టే బుల్ ప్రమోద్ తన బైక్‌పై మరో యువకుడితో కలిసి పోలీసు స్టేషన్‌కు తీసుకువస్తుండగా దాడిచేశాడు. ఈ దాడి లో ప్రమోద్ చనిపోగా మరో యువకుడు గాయపడ్డాడు.
2. కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్యచేసిన నేరగాడు రియాజ్ కోసం 18వ తేదీ ఉదయం నుంచి ఎనిమిది బృందాల పోలీసుల గాలింపు, డ్రోన్లతో పర్యవేక్షణ.
3. ఈ నెల 19వ తేదీన అతి కష్టంతో పాత లారీ క్యాబిన్‌లో వుండగా రియాజ్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో తనను పట్టుకునేందుకు పోలీసులతో పాటు వచ్చిన ఆసిఫ్ అనే వెల్డర్‌ను కత్తితో పొడిచి రియాజ్ గాయపరిచాడు. ఈ క్రమంలో రియాజ్‌కు కూడా గాయాలు అవడంతో అత న్ని ఆసుపత్రికి తరలింపు. తనను పోలీసులు పట్టుకోగానే స్పందించాలని తన అనుచరులకు రియాజ్ పిలుపు. ఈ నేపథ్యంలోనే రియాజ్ పట్టుబడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్.
4. సోమవారం అంటే ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం రియాజ్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలో భాగంగా ఎక్స్ రే తీస్తుండగా ఆసుపత్రి గది అ ద్దాలు పగులగొట్టి భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ తుపాకి లాక్కుని కాల్పులకు యత్నించాడు. పోలీసులు వెంటనే స్పందించి కాల్పులు జరపడం తో రియాజ్ ఆసుపత్రిలో ఎక్స్ రే యూనిట్ వద్ద హతమయ్యాడు.
5. రియాజ్ మృతదేహం వున్న ప్రాంతాన్ని కొన్ని గంటల పాటు సీజ్ చేసిన పోలీసులు.
6. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రియాజ్ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చ్యూరీకి తరలింపు.
7. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి రెండు గంటల సమయంలో రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహణ.
8. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు రియాజ్ మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగింత.
9. మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో స్థానిక స్మశానవాటికలో రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి.
10. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా నిజామాబాద్ పట్టణంలో భారీగా పోలీసుల మొహరింపు.
11. మంగళవారం సాయంత్రం రియాజ్ ఎన్‌కౌంటర్ గురించి డిజిపి శివధర్ రెడ్డి మీడియాకు వివరాల వెల్లడి.


# టాటాట్రస్ట్స్ ట్రస్టీగా వేణుశ్రీనివాసన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** టాటా ట్రస్ట్స్ ట్రస్టీగా వేణు శ్రీనివాసన్ పునర్నియ మితులయ్యారు. ఆయన జీవితకాలం ట్రస్టీగా వ్యవహరించేందుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాసన్ పదవీకాలం అక్టోబర్ 23తో ముగియనున్న నేపథ్యంలో ఆయనను జీవితకాలం కొనసాగేలా నిర్ణయం తీసుకు న్నారు. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో టాటా ట్రస్టీలు, మిస్త్రీ కుటుంబానికి మధ్య భిన్నాభిప్రాయలు ఉన్న సమయంలో ఈ నియామకం చోటు చేసుకోవడం గమనార్హం. అయితే ఈ నిర్ణయంపై టాటా ట్రస్ట్స్ అధికారికంగా వ్యాఖ్యానిం చేందుకు నిరాకరించింది. మరోవైపు, వేణు శ్రీనివాసన్ నియామకం నేపథ్యం లో ఇప్పుడు అందరి దృష్టి మిస్త్రీ కుటుంబానికి చెందిన మెహ్లీ మిస్త్రీ పునర్ని యామకంపై పడింది. ఆయన పదవీకాలం అక్టోబర్ 28న ముగియనుంది. ఆయన కొనసాగింపుపై అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఉత్కంఠ నెలకొంది. టాటా ట్రస్ట్స్‌కు దశాబ్దాల పాటు రతన్ టాటా ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన సమయంలో టాటా ట్రస్ట్స్‌కు, గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్‌కు మధ్య మంచి సమన్వయం ఉండేది. రతన్ టాటా మరణానం తరం గత ఏడాది అక్టోబర్‌లో టాటా ట్రస్ట్స్‌కు నోయెల్ టాటా ఛైర్మన్‌గా నియ మితులయ్యారు. టాటా సన్స్‌లో రతన్ తీసుకున్న ఏ నిర్ణయానికి ట్రస్టీలు గానీ, నామినీ డైరెక్టర్లు గానీ అడ్డుపడిన దాఖలాలు లేవు. అయితే ఆ తర్వాత నోయెల్ చేసే ప్రతి పనిని ట్రస్టీలు తప్పుబడుతున్నారని సమాచారం. మెహ్లీ మిస్త్రీ కొన్ని నిర్ణయాలను వ్యతిరే కించారు. టాటా సన్స్ బోర్డులో కొత్తడైరెక్టర్ల నియామకాల అంశంలో ట్రస్టీల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రస్టీల అంశం చర్చనీయాంశమైంది.

# మావోలను పూర్తిగా నిర్మూలిస్తాం

### ఢిల్లీలో పోలీస్ స్మారక స్థూపం వద్ద బండి సంజయ్ శ్రద్ధాంజలి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 21:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఢిల్లీలోని చాణిక్య పురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పోలీస్ అమరవీరులను స్మరిస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పోలీసు వీరులారా మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహ సాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనేనని పేర్కొన్నారు. బుల్లెట్‌ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు. బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్‌కు, బుల్లెట్‌కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమేనని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతి రేకిస్తోంది. ప్రధానినరేంద్ర మోదీ ఆధ్వర్యంలో హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుందన్నారు. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్ల పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం, రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యమన్నారు.

### ఆసియా యూత్ గేమ్స్‌లో..

# కనిష్కకు రజతం, ఖుషీ, అరవింద్ కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, భారత్ టీనేజర్లు కురాష్‌లో కనిష్క బిధురి రజతం, అరవింద్, ఖుషీ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. దీంతో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఈ యూత్ గేమ్స్‌లో పద్నాలుగేళ్ల కనిష్క బిధురి, అరవింద్, ఖుషీ అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. బాలికల 52 కిలోల విభాగంలో పోటీ పడుతున్న కనిష్క, ఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన కరిమోవా ముబినాబోను చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె అంతకుముందు ఎగ్జిబిషన్ వరల్డ్ బహ్రెయిన్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో థాయిలాండ్‌కు చెందిన ఖుండీ వారట్చాయను యోన్‌బోష్ చేతిలో ఓడించింది. అలాగే యువ భారత ఆటగాడు ఆధిపత్య ఫామ్‌ను ప్రదర్శించాడు. సెమీఫైనల్లో జలాలోద్దీన్ సెటాయేష్‌పై ఖలోల్ 10-0 తేడాతో విజయం సాధించి టైటిల్ పోరులోకి దూసుకెళ్లాడు. బాలుర 83 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్‌లో దవ్లాట్‌జోడాపై 10-0 తేడాతో విజయం సాధించి అరవింద్ కాంస్య పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన గోలిబోవ్ షోహ్జాహోన్ చేతిలో 0-10 తేడాతో ఓడిపోయాడు. కానీ యూత్ గేమ్స్ ఫార్మాట్‌లో కాంస్య పతక ప్లేఆఫ్‌లు లేనందున అతను ఇప్పటికీ పోడియం ఫినిషింగ్‌ను పొందాడు. అంతకు ముందు మహిళల 70 కిలోల విభాగంలో 15 ఏళ్ల ఖుషీ కాంస్య పతకంతో కురాష్‌లో భారత ఖాతా తెరిచింది, ఖండాంతర దశలో సాంప్రదాయ మార్షల్ ఆర్ట్‌లో భారత బృందానికి బలమైన ప్రదర్శన ఇచ్చింది.






### రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రీకోరోమన్ రెజ్లర్లు

# నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ -2025, అండర్ 23లో నలుగురు భారతీయ గ్రీకోరోమన్ రెజ్లర్లు ప్రారంభ రౌండ్‌లోనే నిష్క్రమించారు. సెర్బియాలోని నోవి సాడ్‌లో జరిగి ఈ ఛాంపియన్‌షిప్‌లో గ్రీకోరోమన్ విభాగంలో భారతదేశం యొక్క ప్రచారం నిరాశపరిచింది. పోటీలో ఉన్న నలుగురు భారతీయ రెజ్లర్లు వారి ప్రారంభ రౌండ్ పోటీల్లో ఓటమి చెందారు. గౌరవ్ (63 కిలోలు), అంకిత్ (77 కిలోలు), రోహిత్ బురా (87 కిలోలు), జోగిందర్ రథీ (130 కిలోలు)లతో కూడిన భారత జట్టు క్వాలిఫికేషన్, (రౌండ్‌ఆఫ్16) దశలను దాటలేకపోయింది. వారి ప్రత్యర్థులపై ఏకపక్ష పరాజయాలను చవిచూసింది. గౌరవ్ 63 కిలోల 1/8 రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన కుట్టుబెక్ ఎ అబ్దురజాకోవ్‌తో తలపడ్డాడు. కానీ సాంకేతిక ఆధిపత్యం కారణంగా వెనుకబడ్డాడు. అలాగే 77 కిలోల విభాగంలో అంకిత్ సెర్బియాకు చెందిన జలన్ పెక్ చేతిలో ఓడిపోయాడు. మరో భారత్ రెజ్లర్ రోహిత్ బురా 87 కిలోల అర్హత రౌండ్‌లో అమెరికాకు చెందిన పేటన్ జె జాకబ్సన్‌తో 0-9 తేడాతో పరాజయం పాలయ్యాడు. హెవీవెయిట్ 130 కిలోల విభాగంలో జోగిందర్ రథీ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన డామిర్ఖోన్ రఖ్మాటోవ్ చేతిలో ఓడిపోయాడు. ఈ ముందస్తు నిష్క్రమణలతో, రెపిచేజ్ ద్వారా పోటీలోకి తిరిగి ప్రవేశించాలనే రెజ్లర్ల ఆశలు ఇప్పుడు వారి విజేతలు టోర్నమెంట్‌లో ఎంత దూరం ముందుకు వెళ్తారనే దానిపై ఆధారపడి ఉంటాయి.

# దక్షిణాఫ్రికా ఎదురీత

### 185 రన్స్ ఆధిక్యంలో పాకిస్థాన్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా ఎదురీదుతోంది. రెండో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 4 వికెట్లు నష్టానికి 185 పరుగులు చేయడంతో పాక్ స్కోరుకు ఇంకా 148 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ )32), ర్యాన్ రికెల్టన్ (14), టోనీ డి జోర్జి (55), డైవాల్డ్ బ్రెవిస్ (0) ఔట్ కాగా, ట్రిస్టన్ స్టబ్స్ (68), కైల్ వెర్రిన్ (10) క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో ఆసిఫ్ ఆఫ్రిది 2, షాహిన్ ఆఫ్రిది, సాజిద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అంతకు ముందు కేశవ్ మహారాజ్ (42.4-5-102-7) చెలరేగడంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులకు ఆలౌట్ అయింది. అబ్దుల్లా షఫిక్ (57), షాన్ మసూద్ (87), సౌద్ షకీల్ (66) అర్థ సెంచరీలతో రాణించారు. సల్మాన్ అఘా (45) ఫర్వాలేదనిపించాడు. సైమన్ హార్మర్ 2, రబాడ ఒక వికెట్ తీశారు. ఇకపాక్‌ను ఓ మోస్తరు స్కోరుకు పరిమితం చేశాక తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఆదిలోనే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత కొద్ది సేపటికే మార్క్రమ్ కూడా ఔటయ్యాడు. ఈ దశలో స్టబ్స, జోర్జి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో వీరిద్దరూ 3వ వికెట్‌కు 113 పరుగులు జోడించారు. అయితే ఆట చివరి అర్థ గంటలో దక్షిణాఫ్రికా తడబడబాటుకు లోనైంది. ఆసిఫ్ ఆఫ్రిది చెలరేగడంతో 4 రన్స్ వ్యవధిల సెట్ బ్యాటర్ జోర్జి, అప్పుడే నక్రీజులోకి వచ్చిన విధ్వంసకర ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ వికెట్లు కోల్పోయింది. స్టబ్స్, వెర్రిన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి రెండో రోజు ఆటను ముగించారు.

# భారత్‌కు డూ ఆర్ డై

### మహిళల వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ లాస్ట్ ఛాన్స్




**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 సెమీఫైనల్ కోసం పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఈ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు భారత్ చేరే మార్గాలు మూసుకుపోతున్నాయి. టోర్నమెంట్ తజాగా జరిగిన 20వ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి, సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించిన మూడవ జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. శ్రీలంక, పాకిస్తాన్‌లను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. విజయానికి దగ్గరగా వచ్చిన తర్వాత దక్షిణాఫ్రికాపై ఓటమి చెందింది. తదుపరి ఆస్ట్రేలియాపై 300 కంటే ఎక్కువ లక్ష్యాన్ని కాపాడుకోలేక పోయింది. తాజాగా భారత్ ఇంగ్లాండ్‌పై 4 పరుగుల తేడాతో పరాజయం చెందింది. ఈ ఓటమి భారతదేశం సెమీఫైనల్‌కు చేరుకునే మార్గాన్ని కష్టతరం చేసింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ తమ సెమీఫైనల్ బెర్తులను దక్కించుకున్నాయి. ఇక ఇప్పుడు, ఒకే ఒక స్థానం మిగిలి ఉంది. ఈ స్థానానికి భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. భారత్ తదుపరి మ్యాచ్ ఈ నెల 23న న్యూజిలాండ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో వారి చివరి లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, సులభంగా సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే, భారత్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోతే, తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓటమి చెందాల్సి ఉంటుంది. తరువాత బంగ్లాదేశ్‌ను ఓడించినట్లయితే భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోతే, న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌ను ఓడిస్తే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లు మరియు +0.526 నెట్ రన్ రేట్‌తో భారత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. న్యూజిలాండ్ కూడా నాలుగు పాయింట్లను కలిగి ఉంది. కానీ దాని నెట్ రన్ రేట్ 0.245. దీని వలన న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ భారత్‌కు డూఆర్‌డై పోటీగా మారింది. గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం.

# నంబర్ 1 బ్యాటర్‌గా స్మృతి

### మహిళల వన్డే బౌలింగ్ టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ




**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో స్థిరమైన ప్రదర్శనల తర్వాత, భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఐసీసీ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ, స్మృతి అద్భుతమైన 88 పరుగులు చేసింది. ఈ ఫామ్ ఆమె నంబర్ 1 ర్యాంక్ వన్డే బ్యాట్స్‌మన్‌గా తన ఆధిక్యాన్ని 83 పాయింట్లకు పెంచుకోవడానికి సహాయపడింది. ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ ఒక స్థానం ఎగబాకి 3వ స్థానానికి చేరుకోగా, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 3 స్థానాలు ఎగబాకి 15, ఆస్ట్రేలియాకు చెందిన ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఐదు స్థానాలు ఎగబాకి 17, ఇంగ్లాండ్ అనుభవజ్ఞురాలు హీథర్ నైట్ 15 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నారు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో, ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ వన్డే బౌలర్ల జాబితాలో ఆధిపత్యం కొనసాగుతోంది. ఐదు ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన తర్వాత భారత్‌కు చెందిన దీప్తి శర్మ 3 స్థానాలు ఎగబాకి 3వ స్థానానికి, ఆస్ట్రేలియా స్పిన్నర్ అలానా కింగ్ 2 స్థానాలు ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది. ఆల్ రౌండర్లలో ఆస్ట్రేలియా ప్లేయర్ యాష్ గార్డ్నర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపత్తు ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది.

# దసరా, దీపావళికి రూ.6 లక్షల కోట్ల వ్యాపారం!




### దేశ రిటైల్ చరిత్రలోనే సరికొత్త రికార్డు: కైయిట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దసరా, దీపావళి పండగ సీజన్‌లో ఈ ఏడాది భారత రిటైల్ మార్కెట్ సరికొత్త రికార్డు సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరిగిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవలరంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం. పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీఅమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారంతగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు. పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, ఒకమోస్తరు పట్టణ ప్రాంతాలనుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచిందని సీఏఐటీ వెల్లడించింది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

# మరోసారి పసిడిధరలు పైపైకి!



**ముంబయి, అక్టోబరు 21:** బంగారంధరలు మళ్లీ షాకిస్తున్నాయి. రెండురోజులు శాంతించినధరలు దీపావళి ముగియగానే తన పంథాను మళ్లీప్రారంభించింది. మళ్లీ జెట్ స్పీడ్‌తో ధరలు పెరుగుతున్నాయి. తులం బగారం మంగళవారం రూ.2080 పెరిగింది. వెండిమాత్రం కిలో వెండిపై రూ.2వేలవరకూ తగ్గింది. 24 క్యారెట్ల పదిగ్రాముల పసిడి ధర ఒక్కసారిగా 1,34,500 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాములధరపై రూ.1900 పెరిగి రూ.1,21,700 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారెట్ల పదిగ్రాములధరపై 1560పెరిగి రూ.99,580 వద్దట్రేడ్ అయింది. వెండిదరలు కూడా కిలో వెండి రూ.1,70లక్షల వద్దట్రేడ్‌అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.88 లక్షల వద్దట్రేడ్ అవుతుంటే ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో రూ.1.70లక్షల వద్దట్రేడ్ అవుతోంది. సోమవారం 24 కేరట్లు రూ.1.31,600 పలికితే మంగళవారం 1,34,500కి చేరింది. 22 క్యారెట్లు రూ.1.21 లక్షలుగా ఉంది. కిలోవెండి సోమవారం రూ.1,67,300కిచేరితే మంగళవారం రూ.1,71,200కిపెరిగింది. గతవారంలోనే 1.85 లక్షలవరకూ పెరిగిన వెండికొంతమేర తగ్గుతూ వచ్చింది. అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారం 4335 డాలర్లుగా ఉంది.ఔన్స్ వెండి 31 డాలర్లుగానే ఉంది. ఇదిలా ఉంటే 2027 నాటికి బంగారంధర తులం ఒక్కింటికి రూ.2 లక్షలుదాటే అవకాశం ఉందని అంచనా. ఇదేతీరు

# లాభాల్లోముగిసిన 'విక్రమ్ సంవత్ ట్రేడింగ్'




**ముంబయి,అక్టోబరు 21:** దీపావళి పర్వదినం, కొత్త హిందూ క్యాలెండర్ సంవత్సరం 'విక్రమ్ సంవత్ 2082' ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లకు శుభం, సంపద కలుగుతాయన్న నమ్మకంతో ఏటా నిర్వహించే ఈ గంట ట్రేడింగ్‌లో సూచీలు స్వల్పంగా పుంజుకున్నాయి. దీంతో మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 62.97 పాయింట్లు లాభపడి 84,426.34 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 25.45 పాయింట్లు పెరిగి 25,868.60 వద్ద ముగిసింది. అయితే, బ్యాంక్ నిఫ్టీ మాత్రం దీనికి భిన్నంగా 26 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 58,007.20 వద్ద ముగిసింది. ఈ సెషన్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ షేర్లు ప్రధానంగా లాభపడగా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, మెటల్, ఫార్మా, ఆటో, ఎనర్జీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు బ్యాంకింగ్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ సూచీలు స్వల్పంగా క్షీణించాయి.

మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 100 సూచీ 0.11శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.52 శాతం మేర లాభపడ్డాయి. మార్కెట్‌లో ట్రేడింగ్ పరిమాణం తక్కువగా ఉన్నప్పటికీ, సూచీలు కీలక మద్దతు స్థాయిలపైన నిలదొక్కు కోవడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపుతోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సాంకేతికంగా నిఫ్టీ 25,800 పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,000-26,300 స్థాయిని దాటితే సరికొత్త జీవనకాల గరిష్ఠాలను చూసే అవకాశం ఉందని వారు అంచనా వేశారు. మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 2:45 గంటల వరకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈతో పాటు అన్ని ప్రధాన ఎక్స్ఛేంజీలలో ఈ ప్రత్యేక సెషన్ జరిగింది.

# 3నెలల కనిష్టానికి కీలకరంగాల ఉత్పత్తి!




**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్‌లోని కీలకంగా ఉన్న ఎనిమిది రంగాల్లో వృద్ధి మూడునెలల కనిష్టానికి నమోదయింది. సెప్టెంబరులో 3శాతం వృద్ధిమాత్రమే నమోదుచేసింది.వాణిజ్యశాఖ సవరించిన అంచనా లను మంగళవారం విడుదల చేసింది. గతంలో సవరించిన వృద్ధి అంచ నాలు 6.5శాతంగా ప్రకటించిన మంత్రిత్వశాఖ వాస్తవ గణాంకాలు విడు దలచేసింది. బొగ్గు ఉత్పత్తిలో మైనస్ 1.2శాతం, ముడిచమురు మైనస్ 1.3 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు మైనస్ 3.7శాతం, వరకూ క్షీణించాయి. ఇక సహజవాయు ఉత్పత్తి కూడా వరుసగా 15వనెలలో మైనస్ 3.8శాతం నమోదయింది. సెప్టెంబరులో ఎనిమిది కీలక రంగాలు అంటే ఐసిఐ ప్రకారం చూస్తే వృద్ధి 2.4శాతంగా ఉంది. మొదటి ఆరునెలల్లో అంటే ఏప్రిల్‌నుంచి సెప్టెంబరు వరకూ చూస్తే 2.9శాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది 4.3శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే. ఇతర మౌలికవనరుల రంగాల్లో ఎరువుల పరంగా 1.6శాతం, సిమెంట్ 5.3శాతం,విద్యుత్ 2.1శాతం చొప్పున నమోదయింది. సిమెంట్‌ఉత్పత్తి మాత్రం2024 అక్టోబరునుంచి మందగమనంగానే ఉంది.

# రూ.10 లక్షలు దాటిన డిపాజిట్లపైనా ఐటి నజర్!




**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఆదాయపు పన్ను ఎగవేతలపై దృష్టిసారించే ఐటిశాఖ ఇపుడు సాధారణ పౌరుల డిపాజిట్ ఖాతాలపైనా నిఘా పెంచింది. నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ ఉన్న ఆదాయం గుర్తించి భారీవ్యత్యాసం ఉంటే నోటీసులు జారీచేసి వివరణ కోరుతోంది. నగదు లావాదేవీల పరంగా ఒక ఏడాదిలో మీ అన్ని పొదుపు ఖాతాల్లో రూ.10 లక్షలకంటే ఎక్కువ నగదు జమచేస్తే బ్యాంకులు ఐటిశాఖ దృష్టికి తీసుకెళ తాయి. ఆసొమ్ము ఎక్కడినుంచి వచ్చిందో కూడా రుజువుచేయాల్సి వస్తోంది. అలాగే క్రెడిట్‌కార్డు వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు క్రెడిట్‌కార్డు కంపెనీలు ఐటి దృష్టికి తెస్తాయి. అలాగే లక్ష రూపాయలకంటే ఎక్కువ చెల్లింపు నగదురూపంలో చేస్తే అదికూడా ఐటి నజర్ పడుతుంది. 30 లక్షలకంటే ఎక్కువ విలువైన స్థిరాస్తిని కొనుగోలుచేసినా, విక్రయించినా ఆ సమాచారం రిజిస్ట్రార్ ఆఫీసు ఐటి విభాగానికి పంపిస్తుంది. అలాగే కొంతకాలంగా నిష్క్రియగా ఉన్న బ్యాంకు ఖాతా తిరిగి యాక్టివ్ అయి మరిన్ని లావాదేవీలుచేస్తే ఐటి అధికారులకు అనుమానాలు పెరుగుతాయి. అధిక విలువలున్న విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటిఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం తదితర పరిస్థితులుకూడా ఐటిశాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.




# పనిఒత్తిడి, భారం వల్లే టిసిఎస్‌లో లేఆఫ్‌లు!

### కృత్రిమమేధ, ట్రేడ్ ట్యారిఫ్‌ల ప్రభావం

**హైదరాబాద్, అక్టోబరు 21:** ఐటిసేవల దిగ్గజం టిసిఎస్‌లో సెప్టెంబరు త్రైమాసికంలో 20 వేల మందికి ఉద్వాసన పలికింది. కంపెనీ గణాంకాలే ఇందుకు స్పష్టం అవుతున్నాయి. టిసిఎస్ చరిత్రలో ఇంత భారీ ఎత్తున హెడ్‌కౌంట్ తగ్గించిన చరిత్రలేదు. ఉద్యోగులు కంపెనీలు మారిపోతుండటంవల్లకొంద, స్వచ్ఛందంగా లేఆఫ్‌కు మ్మతించడం మరికొంతవల్ల ఉద్యోగులు 20 వేలమందివరకూ తగ్గినట్లు కంపెనీసైతం అంగీకరించింది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో మొత్తం 19,755 మందిని తగ్గించింది. మద్య, సీనియర్‌స్థాయి ఉద్యోగుల్లోనే ఈ తగ్గింపు ఉంది. కంపెనీ కొత్త ఫోకస్ ఏరియాలకు అనుగుణంగా వీరి పరిజ్ఞానం మెరుగుపడకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలుస్తోంది. కంపెనీపరంగా వాదన ఏమిటంటే ఈ తగ్గింపు వ్యూహాత్మక కృత్రిమమేధ వర్క్‌ఫోర్స్ పరివర్తనం కిందకు వస్తుందని, ప్రతిభను పునఃసమీక్షించడం వంటివాటికిందకు వస్తుందని చెపుతోంది. భావితరం టెక్నాలజీపై అంటే ఎఐ, డేటా, సైబర్ సెక్యూరిటీలపై ఎక్కువ ఫోకస్ ఉందని వివరించింది. అయితే నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (నైట్స్) మాత్రం టిసిఎస్ కావాలనే ఉద్యోగులను తగ్గిస్తోందని, కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లిపోయేటట్లు చేస్తుంటే మరికొందరిని బలవంతంగా వెళ్లిపోయేవిధంగా పనిఒత్తిడి పెంచుతోందని, దీనివల్లనే ఉద్యోగులు వెళ్లిపోతున్నట్లు ఆరోపించింది. ఈ ఏడాదిజులైలోనే తమ వర్క్‌ఫోర్స్‌లో 2శాతం లేఆఫ్‌లు ఉంటాయని టిసిఎస్‌ప్రకటించింది. అంటే 12 వేలమందికి తక్కువ కాకుండా ఉంటుంది. కృత్రిమమేధ ఆధారిత ఎఫెక్ట్‌వల్ల ఈ లేఆఫ్‌లు తప్పవని వివరించింది. సీనియర్‌లెవల్ ఉద్యోగులకు పనితీరు ఆధారంగా చెల్లింపు వ్యవస్థను తీసుకొచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14